# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 96 | హైదరాబాద్ | సోమవారం 29-09-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

ప్రపంచంలో సగానికి పైగా సమస్యలు వృద్ధ నేతల వల్లే.. బరాక్ ఒబామా

# హైదరాబాద్ లో ఇలాంటి మాఫియా ఒకటి ఉందని తెలుసా..?

మాఫియాలు రకరకాలు.. ల్యాండ్ మాఫియా, రియల్ మాఫియా, డ్రగ్స్ మాఫియా, కిడ్నాప్ మాఫియా, చివరకు హ్యూమన్ ట్రాఫికింగ్ మాఫియా.. వీటన్నిటి గురించి విన్నాం.. వార్తల్లో చూస్తున్నాం.. కానీ ఎవరికీ తెలియని ఒక భయంకరమైన మాఫియా హైదరాబాద్ నగరంలో రాజ్యమేలుతోంది.. దీనిగురించి వింటే రోమాలు నిక్కబొడుచుకుంటాయి.. ఒళ్ళు జలదరిస్తుంది.. అదే ఫుట్ పాత్ మాఫియా.. వినడానికి ఇది హాస్యాస్పదంగా ఉన్నా.. యదార్థం.. కొన్ని కోట్ల డబ్బులు చేతులు మారుతున్నాయి.. జీ.హెచ్.ఎం.సి. కి రావలసిన ఆదాయం పక్కదారిపడుతోంది.. ఇందులో జీ.హెచ్.ఎం.సి. సిబ్బంది, పోలీస్ వ్యవస్థతో బాటు లోకల్ రాజకీయ గూండాలు ఇన్వాల్వ్ అయి ఉన్నారు.. ప్రభుత్వం కన్నుగప్పి గుట్టు చప్పుడు కాకుండా తమ మాఫియా సామ్రాజ్యాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నారు.. రౌడీయిజమే వీరి పెట్టుబడి.. చిరు వ్యాపారులు, నిరుపేదలు, సామాన్యులే వీరి టార్గెట్.. చాపకింద నీరులా విస్తరిస్తున్న ఈ ఫుట్ పాత్ మాఫియా గురించి " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " పరిశోధన చేస్తే కొన్ని చేదు నిజాలు బహిర్గతం అయ్యాయి.. ఆ వాస్తవాలను " భారత శక్తి " పాఠకులకోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం..



12లో

## నేటి భారతం

- మీరు ఎవరినైనా మర్యాదపూర్వకంగా కలవాలి అనుకున్నప్పుడు..
  వారికోసం పూల బొకే తీసుకుని వెళ్ళకండి..
  అది రెండు రోజుల్లో వాడిపోతుంది..
  ఒక మంచి పుస్తకం తీసుకువెళ్లి ఇవ్వండి..
- మీరు ప్రేమగా ఇచ్చారు కాబట్టి.. వీలు చూసుకుని వారు ఖచ్చితంగా చదువుతారు.. అలా చదవడం వల్ల వారిలో మంచి మార్పు వస్తుంది..
- నిజానికి చదవడం కంటే మంచి అలవాటు లేదు..
- ఆ అలవాటుతో వచ్చే ఆనందానికి అంతం లేదు..
- ఆనందంతో పాటు విజ్ఞానం కూడా వారి సొంతం అవుతుంది..
- ఈ లోకంలో విజ్ఞానం కంటే బలమైనది, శక్తివంతమైనది ఏదీ లేదు..
- ఇదే మీరు ఎదుటివారికి ఇచ్చే అద్భుతమైన బహుమతి..

నరేంద్ర మోడీ, భారత ప్రధాని

## టీడీపీ కేడర్ తో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

- జీఎస్టీ ఉత్సవ్ నిర్వహణపై పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలకు సూచనలు
- రాష్ట్రానికి ఆదాయం తగ్గినా ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ది చేకూరుతుందని వ్యాఖ్య
- కేంద్రం తీసుకొచ్చిన ఈ మార్పులను ఈ మార్పులను ప్రజలకు వివరించాలని క్యాడర్కు దిశానిర్దేశం



11లో



11లో

## తిరుమల కొండపైకి వెళ్లేందుకు ప్రైవేట్ వాహనాలకు బ్రేక్!

- గరుడ సేవ సందర్భంగా తిరుమలకు పోటెత్తిన భక్తజనం
- 4 వేల వాహనాలతో నిండిపోయిన పార్కింగ్ ప్రదేశాలు
- కొండపైకి ప్రైవేట్ వాహనాల అనుమతిని నిలిపివేసిన అధికారులు
- భక్తులు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని టీటీడీ సూచన
- అలిపిరి వద్ద వేలాదిగా నిలిచిపోయిన వాహనాలు, భారీ ట్రాఫిక్

## తెలంగాణ గ్రూప్2 తుది ఫలితాలు విడుదల

- టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫైనల్ ఫలితాలు శనివారం విడుదల
- మొత్తం 783 ప్రభుత్వ ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక పూర్తి
- 5.5 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా తుది జాబితా ప్రకటన
- దసరా పండుగలోపే నియామక పత్రాలు అందించేందుకు ఏర్పాట్లు
- పరీక్షల తర్వాత 10 నెలల్లోనే ఫలితాలు ఇచ్చామన్న టీజీపీఎస్సీ చైర్మన్
- అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న మెరిట్ జాబితా




11లో

## రూ. 4,621 కోట్లతో భారీ ప్రాజెక్టు.. రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులకు శ్రీకారం

- ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ను కలుపుతూ రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ రహదారి
- నేడు పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి

## కరూర్ తొక్కిసలాట

11లో

40కి చేరిన మృతుల సంఖ్య.. న్యాయస్థానం మెట్లెక్కిన విజయ్ పార్టీ

## శాంతించిన మూసీ..
### ఎంజీబీఎస్‌లో బురద తొలగింపు పనులు వేగవంతం

- మూసీ నదికి తగ్గిన వరద ఉద్ధృతి
- ఎంజీబీఎస్‌లో భారీగా పేరుకుపోయిన బురద
- శుభ్రపరిచే పనుల్లో నిమగ్నమైన ఆర్టీసీ సిబ్బంది
- మధ్యాహ్నం నుంచి బస్సులకు అనుమతి లభించే అవకాశం
- ప్రత్యామ్నాయ ప్రాంతాల నుంచి కొనసాగుతున్న బస్సు సర్వీసులు



11లో

## చంద్రబాబు, వైఎస్ఆర్ భావితరాల కోసం ఆలోచించారు

- పదేళ్లలో న్యూయార్క్‌ను మరిపించే నగరం నిర్మిస్తానని సీఎం రేవంత్ రెడ్డి ధీమా
- రంగారెడ్డి జిల్లాలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయానికి శంకుస్థాపన
- ప్రాజెక్ట్‌పై వస్తున్న విమర్శలను ఖండించిన ముఖ్యమంత్రి
- ఇది తన వ్యక్తిగత ఆస్తుల కోసం కాదని, భవిష్యత్ తరాల కోసమేనని స్పష్టీకరణ



11లో

# సంపాదకీయ

## లేహ్ లో ఏం జరుగుతోంది..

లేహ్‌లో జరిగిన హింసాత్మక నిరసనల నేపథ్యంలో విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆయన స్వగ్రామం ఉలే టోక్పోలో అరెస్టు చేశారు. ఇంజినీర్, ఇన్నోవేటర్, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త అయిన సోనమ్ గత ఏడాది కాలంగా వివిధ సందర్భాల్లో ఆమరణ నిరాహార దీక్ష చేశారు. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ దిల్లీకి పాదయాత్ర కూడా చేశారు.కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ రాజధాని లేహ్‌లో యువత చేపట్టిన నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో నలుగురు చనిపోగా, 50 మందికి పైగా గాయపడ్డారు.లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని, ఆరో షెడ్యూల్ కింద రక్షణ కల్పించాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు.లేహ్ అపెక్స్ బాడీ (ఎల్‌ఏబీ), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ ఈ ఆందోళనకు నాయకత్వం వహిస్తున్నాయి.కార్గిల్‌లో ముస్లింలు, లేహ్‌లో బౌద్ధులు ఎక్కువగా ఉంటారు.రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ గిరిజనుల హక్కులు, వారి గుర్తింపు, ప్రయోజనాలను రక్షిస్తుంది.తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ లేహ్ అపెక్స్ బాడీ సెప్టెంబర్ 10న నిరాహార దీక్ష ప్రారంభించింది.ఈదీక్షలో ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా పాల్గొన్నారు. బుధవారం జరిగిన హింస తర్వాత నిరాహార దీక్షను తాత్కాలికంగా నిలిపేశామని, ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని సోనమ్ వాంగ్‌చుక్ చెప్పారు.”ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. వారికి ఓర్పు నశించింది. ఇంతమంది ఇన్ని రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే, ప్రభుత్వం మాత్రం అక్టోబర్ 6న మాట్లాడదాం అని చెప్పడం వారికి కోపం తెప్పించింది. కానీ, పోలీసులు కాస్త సంయమనం పాటించి ఉండాల్సింది. ప్రాణనష్టం లేకుండా పోలీసులు హెచ్చరించాల్సింది. మొదట్లో పోలీసుల తప్పు లేదు. కానీ, ఆ తర్వాత వారు నిరాయుధులైన ప్రజలపై కాల్పులు జరిపారు” అని సోనమ్ వాంగ్‌చుక్ వివరించారు. హింసకు సోనమ్ వాంగ్‌చుక్ కారణమని పేర్కొంటూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.”సోనమ్ వాంగ్‌చుక్ తన ప్రకటనల ద్వారా ప్రజల్ని రెచ్చగొట్టారు. హింస మొదలవగానే నిరాహార దీక్ష ముగించి అంబులెన్స్‌లో తన గ్రామానికి వెళ్లిపోయారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి సోనమ్ వాంగ్‌చుక్ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. లద్దాఖ్ ప్రజల ఆశయాలకు తగినంత రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది” అని ఆ ప్రకటనలో పేర్కొంది.హోం మంత్రిత్వ శాఖ చేసిన ఈ వ్యాఖ్య గురించి సోనమ్ వాంగ్‌చుక్‌ను అడిగినప్పుడు ‘ఇదేమంత ఆందోళన చెందాల్సిన విషయం కాదు’ అన్నారు.”ప్రభుత్వం నా గొంతును అణచివేయాలని చూస్తోంది. బుధవారం జరిగిన దానికి నన్నే బాధ్యుడిని చేస్తోంది. ప్రభుత్వం నన్ను జైల్లో వేయచ్చు. నా స్కూల్‌కు చెందిన భూమిని తిరిగి తీసుకున్నారు. చాలా ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. రాజద్రోహం ఆరోపణ కూడా మోపారు. నన్ను లద్దాఖ్‌కు దూరంగా ఉంచాలనుకుంటున్నారు. అందుకే పీఎస్ఏ విధించడానికి కూడా ప్రయత్నిస్తున్నారు” అని ఆయన బదులిచ్చారు.ఈ హింస తర్వాత సోనమ్ వాంగ్‌చుక్, పాకిస్తాన్ పర్యటన గురించి సోషల్ మీడియాలో చాలా మంది ప్రశ్నిస్తున్నారు.పాకిస్తాన్ పర్యటన గురించి ఆయన మాట్లాడుతూ, “ఐక్యరాజ్యసమితికి సంబంధించిన పర్యావరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేను ఈ ఏడాది జనవరిలో పాకిస్తాన్ పర్యటనకు వెళ్ళాను. ఆ కార్యక్రమంలో పర్యావరణానికి సంబంధించి మోదీ సాబ్ చేస్తున్న మంచి కార్యక్రమాలను మెచ్చుకున్నాను కూడా. అది చాలా మంచి కార్యక్రమం. అందులో నేను మాత్రమే కాదు, భారత్ నుంచి మరో ఆరుగురు నిపుణులు కూడా పాల్గొన్నారు. ఇది నేను రహస్యంగా చేసిన పర్యటనేమీ కాదు” అని వివరించారు. లద్దాఖ్ ప్రజల డిమాండ్లను చాలా సున్నితత్వంతో వినాలని భారత సైన్యంలో నార్తర్న్ కమాండ్‌కు కమాండింగ్-ఇన్-చీఫ్‌గా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) దీపేంద్ర హుడా అన్నారు.లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన కొత్తలో అక్కడి ప్రజలు ఈ నిర్ణయంపై సానుకూలంగానే ఉన్నారని, క్రమంగా ఈ నిర్ణయం తమకు అనుకూలంకాదనుకోవడం మొదలుపెట్టారని హుడా అభిప్రాయపడ్డారు.”తమ ఉద్యోగాలను బయటివాళ్లు లాక్కుంటున్నారని, తమ సంస్కృతి దెబ్బతింటోందని లద్దాఖ్ ప్రజలు భావించారు. నా అభిప్రాయం ప్రకారం లద్దాఖ్ ప్రజల డిమాండ్లు తప్పు కాదు. కానీ, వాటిని సాధించుకోవడానికి హింస సరైన మార్గం కాదు”“చైనా, పాకిస్తాన్ దేశాలతో సరిహద్దును పంచుకుంటున్న లద్దాఖ్, భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. చైనాతో సరిహద్దుల్లో భారత్ కొన్నేళ్లుగా ఉద్రిక్తతలు ఎదుర్కొంటోంది. ఇక పాకిస్తాన్‌తో ఉద్రిక్తత ఎప్పుడూ ఉంటుంది. భారత్ భద్రతకు లద్దాఖ్ చాలా ముఖ్యమైన ప్రాంతం” అని జనరల్ హుడా వివరించారు.”లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని ఎప్పుడూ చెప్పలేదు. 2019లో లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసినప్పుడు ఇక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కానీ, ఇప్పుడు కోపంగా ఉన్నారు. మోసపోయినట్లుగా భావిస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వకపోతే మేం ఎంత బాధ పడతామో, నష్టపోయినట్లుగా భావిస్తామో ఇప్పుడు మీరు అర్థం చేసుకోవచ్చు. మేం మా డిమాండ్‌ను ప్రజాస్వామ్యయుతంగా, శాంతిపూర్వకంగా, బాధ్యతాయుత పద్ధతిలో చేస్తున్నాం” అని లద్దాఖ్‌లో జరుగుతున్న నిరసనలపై జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.లద్దాఖ్‌ను 2019లో కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చినప్పుడు చాలా సానుకూల వాతావరణం ఉంది. హఠాత్తుగా ఈ పరిస్థితులు ఎందుకు మారాయి?లద్దాఖ్ ప్రజలు అప్పటి పరిస్థితులను తప్పుగా అర్థం చేసుకున్నారా? అని ప్రస్తుత లద్దాఖ్ ఉద్యమం వెనుక ఉన్న ప్రధాన వ్యక్తి సోనమ్ వాంగ్‌చుక్‌ను ప్రశ్నిస్తే.“మేమెప్పుడు చట్టసభలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాన్ని డిమాండ్ చేశాం. కశ్మీర్ తరహాలో లద్ధాఖ్ కూడా శాసనసభతో కేంద్రపాలిత ప్రాంతంగా ఉంటుందని భావించాం. ఇక్కడ ఒక వ్యక్తే పాలిస్తారు. ఆయన చేతుల్లోనే సర్వాధికారాలు ఉంటాయి. ఇక్కడ ఎటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉండవు. అంతా ఏకపక్షం, అవినీతి ఉంటాయి..లద్దాఖ్ ఆందోళనలను ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేకపోతే, వాటి ప్రభావం కశ్మీర్‌పై కూడా పడుతుందని రాహుల్ పండిత అన్నారు.”దేశ అంతర్గత, బాహ్య భద్రతలకు లద్దాఖ్ చాలా కీలకం. ఇక్కడ జరిగే పరిణామాలను కశ్మీర్ యువకులు చాలా శ్రద్ధగా చూస్తుంటారని నేను అనుకుంటున్నా. కశ్మీర్ ప్రజలు రాజకీయంగా చాలా చురుకుగా ఉంటారు. 2019లో కశ్మీర్ ప్రత్యేక హోదా రద్దు అయిన తర్వాత కశ్మీర్‌లో నిరసనలు జరుగలేదు. వారిలో కోపం అలాగే ఉండొచ్చు. అందుకే లద్దాఖ్ నిరసన ప్రదర్శనల ప్రభావం కశ్మీర్‌పై కూడా పడొచ్చు” అని రాహుల్ వివరించారు.జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వడాన్ని సోనమ్ వాంగ్‌చుక్ కూడా సమర్థిస్తున్నారు. ప్రభుత్వం వాగ్దానం చేసింది కాబట్టి దాన్ని నెరవేర్చాలని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం మొదట్లో లద్దాక్‌కు రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్ ఇవ్వాలని కోరుకుందని, కానీ ఆ తర్వాత పారిశ్రామిక లాబీ ఒత్తిడి రావడంతో ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకుందని సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. ఇప్పుడు ఇక్కడ కార్పొరేట్ సంస్థలకు భూమి లభిస్తోందని వాంగ్‌చుక్ ఆరోపించారులేహ్‌లో హృదయాన్ని కలిచివేసే ఘటనలు జరిగాయని, ఇవన్నీ స్వచ్ఛందంగా జరిగినవి కావని, వీటన్నింటి వెనుక ఒక కుట్ర ఉందని లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్ కవిందర్ గుప్తా అన్నారు.”

# కాకిణిలో కొత్త జోష్

నెల్లూరు, సెప్టెంబర్ 28 భారత శక్తి (ప్రతినిధి):,
తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలన్నీ ఒక ఎత్తు అయితే.. నెల్లూరు జిల్లా రాజకీయాలు మరొక ఎత్తుగా ఉంటాయి. ఇక్కడ ఎప్పుడూ ఏదో ఒక అంశం హాట్ టాపిక్ గా మారుతూనే ఉంటుంది. ఒక్కో రోజు ఒక్కో వివాదం తెరపైకి వచ్చి రాజకీయ చర్చకు దారితీస్తూ ఉంటుంది. అలాంటి జిల్లాలో ప్రస్తుతం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వ్యవహారం సరికొత్తగా మారింది. జైలుకెళ్ళి వచ్చాక ఆయనలో కొత్త జోష్ కనిపిస్తోంది. వైసీపీ ఏర్పడ్డాక జగన్మోహన్ రెడ్డితో కలిసి కొనసాగుతున్న వారిలో కాకాణి గోవర్ధన్ రెడ్డి కూడా ఒకరు. ఆనం కుటుంబానికి సన్నిహితంగా ఉండే కాకాణి, జిల్లా పరిషత్ చైర్మన్ గా నెల్లూరులో మంచి పేరే తెచ్చుకున్నారు. ఒక దశలో ఆనం కుటుంబానికి కాకాణికి మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయి. ఆ సమయంలోనే ఆయన వైసీపీ గూటికి చేరారు. వైసిపి నెల్లూరు జిల్లా కన్వీనర్ గా ఎక్కువ కాలం పని చేస్తూ పార్టీని భుజ స్కందాలపై వేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డికి ఉన్న ముఖ్య అనుచరుల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి కూడా ఒకరు. 2014, 19లో సర్వేపల్లి నుంచి వరుస విజయాలు. 2014లో, 2019లో రెండుసార్లు సర్వేపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు కాకాణి. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక మంత్రివర్గ విస్తరణలో కాకాణి గోవర్ధన్ రెడ్డికి మంత్రిగా అవకాశం ఇచ్చారు నాటి సీఎం జగన్. మంత్రిగా కాకాణి బాధ్యతలు తీసుకున్న తర్వాత అంతకుముందు కంటే ఎక్కువ బాబు. లోకేష్, పవన్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రత్యేకించి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై లెక్క లేనన్ని కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కాకాణి అవినీతి వెలుగులోకి. 2024 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం కుప్ప కూలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ అవినీతిపై దృష్టి సారించారు. అందులో భాగంగా వరదాపురం వైట్ క్వార్ట్జ్ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డి పాత్రపై ఆరా తీశారు. కేసులు నమోదు చేశారు. ఈ కేసులో నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండ్ కి వెళ్లారు కాకాణి. గతంలో ఉన్న 8 కేసుల్లో విచారణ చేపట్టి వాటిల్లోనూ రిమాండ్లు విధిస్తూ వచ్చారు. ఏకంగా 86 రోజులపాటు నెల్లూరు సెంట్రల్ జైల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి రిమాండ్ ఖైదిగా ఉన్నారు. ఇటీవల ఆయనకు అన్ని కేసుల్లోనూ



వరుసగా ఊరట లభించి బెయిల్ ఇచ్చింది హైకోర్టు. మీడియాతో మాట్లాడొద్దు, నెల్లూరుకు రావద్దన్న షరతులు. వివిధ కేసుల్లో పిటి వారెంట్లు ఇచ్చిన సమయంలో విచారణ నిమిత్తం ఆయన జైలు నుంచి బయటికి వచ్చిన ప్రతి సందర్భంలోనూ చిరునవ్వు నవ్వుతూ తనకోసం వచ్చిన నాయకులకు, చేతులు ఊపుతూ వెళ్లేవారు కాకాణి. ఈ క్రమంలో హైకోర్టు బెయిల్ ఇచ్చాక కొన్ని షరతులు విధించింది. కేసుల గురించి మీడియా ఎదుట మాట్లాడకూడదని, నెల్లూరు జిల్లాలో అడుగు పెట్టకూడదని, ప్రతి ఆదివారం విచారణాధికారి ఎదుట హాజరుకావాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో జైలు నుంచి విడుదలైన వెంటనే కాకాణి తాడేపల్లికి వెళ్లిపోయారు. అయితే అంతకుముందు జైలు వద్ద మీడియాతో గట్టిగానే మాట్లాడారు. పలు కేసులు గురించి కూడా ప్రస్తావించారు. ఇక అక్కడి నుంచి అమరావతికి వెళ్లాక హైకోర్టు ఇచ్చిన షరతులపై తిరిగి కోర్టులో పిల్ వేయగా నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టకూడదనే నిబంధన పై స్టే విధించింది కోర్టు.. మాజీ ఎమ్మెల్యే సతీమణికి పరమార్శ. తిరిగి నెల్లూరుకు వచ్చిన కాకాణి మొదట కావలి నియోజకవర్గం వెళ్లారు. అక్కడి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి పై వివిధ కేసులు నమోదైన నేపథ్యంలో ఆయన సతీమణి ఆదిలక్ష్మిని పరామర్శించారు. స్థానిక నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని, ప్రతి అధికారినీ గుర్తించుకుంటామని, ఖచ్చితంగా తమ ప్రభుత్వం 2029 లో వస్తుందని అన్నారు. తాము పవర్ లోకి వచ్చాక అందరి కథలూ తెలుస్తామంటూ హెచ్చరికలు జారీ చేశారు. తర్వాత నెల్లూరు లోని తన నివాసానికి వచ్చిన కాకాణిని జిల్లాకి చెందిన వైసిపి నేతలు వరుసగా కలిశారు. మాజీ మంత్రి అనిల్ తో పాటు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వంటి ముఖ్య నేతలు కాకాణితో భేటీ అయ్యారు. భవిష్యత్తు కార్యాచరణ, జిల్లాలో వైసీపీని ముందుకు తీసుకెళ్లడం తదితర అంశాలపై కాకాణితో చర్చించారు. ఆ తర్వాత తిరిగి మళ్లీ మీడియాతో మాట్లాడిన కాకాణిలో నూతన ఉత్సాహం కనిపించింది. పక్క రోజు తన కుమార్తె పూజిత రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మాజీ సీఎం జగన్ తో తాడేపల్లిలో భేటీ అయ్యారు. తాజాగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు పోలీసుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసారని, ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ నెల్లూరు వేదయపాలెం పోలీస్ స్టేషన్లో జిల్లాకు చెందిన వైసీపీ ముఖ్య నేతలు తో కలిసి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసీపీ లో రాష్ట్ర నాయకత్వంలో కీలక నేతగా మారాలని ప్రయత్నం చేస్తున్నారనేది జిల్లా వ్యాప్తంగా జోరుగా జరుగుతోన్న చర్చ. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వల్లభనేని వంశీతోపాటు అనేకమంది వైసీపీ నేతలు జైలుకి వెళ్లి వచ్చారు. జైలుకెళ్ళి వచ్చాక ఆ నేతలు దాదాపు సైలెంట్ అయ్యారు. కాకాణి మాత్రం నూతనోత్సాహం ప్రదర్శిస్తూ కార్యకర్తల్లో కొత్త జోష్ నింపాలని చూస్తున్నారు. ఈ క్రమంలో తన జిల్లా అధ్యక్ష బాధ్యతను తిరిగి స్వీకరిస్తూ పార్టీ బలోపేతానికి కార్యచరణ రచిస్తున్నారు. అలానే తన కుమార్తె పూజిత రెడ్డికి ఇప్పటికే మహిళా భాగంకి సంబంధించి రాష్ట్ర పదవి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో దక్కింది. ఈ నేపద్యంలో తన భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ పై కూడా కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారట. మొత్తానికి జైలుకెళ్ళి వచ్చాక కాకాణిలో కొత్త జోష్ వచ్చిందని నెల్లూరు వైసీపీ వర్గాలు జోరుగా చర్చించుకుంటున్నాయి. మరి ఈ జోష్ ఇలానే కొనసాగుతుందా కాకాణి భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ ఏంటి..? తెలుసుకోవాలంటే కొద్దిరోజులు వేచి చూడాల్సిందే

# కోనసీమ వైసీపీలో కుంపట్లు

కాకినాడ, సెప్టెంబర్ 28 భారత శక్తి (ప్రతినిధి):
వైఎస్సార్‌సీపీ ప్రకటించిన రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీల పదవుల జాబితాలో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొంత మందికి పదవులను కేటాయించింది అధిష్టానం.. ఈ పదవుల పంపకంపై అసంతృప్తి జ్వాలలు రేకెత్తుతున్నాయన్న చర్చ జరుగుతోంది.. చాలా నియోజకవర్గాల్లో పార్టీలో ఎప్పటి నుంచో జెండా మోస్తున్నవారిని పక్కన పెట్టి కేవలం నియోజకవర్గ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్న వారికి అనుకూలంగా ఉన్నవారికే కట్టబెట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. అమలాపురం నియోజకవర్గ పరిధిలో అయితే పదవులన్నీ కేవలం మాజీమంత్రి, ప్రస్తుత అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త పినిపే విశ్వరూప్‌కు అనుకూలమైన వారికే దక్కాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని పక్కనపెట్టిన అధిష్టానం కనీసం పార్టీలో సీనియర్ల అభిప్రాయం కూడా తెలుసుకోకుండా ఏకపక్షంగా పదవులు కట్టబెడుతోందంటూ మండిపడుతున్నారు. దీనిపై ఎవ్వరూ బహిరంగంగా స్పందించకున్నా లోలోన రగిలిపోతున్నారు. సుదీర్ఘ కాలంగా పార్టీలో ఉంటూ పార్టీ కోసం పాటుపడిన వారు చాలా మంది ఉన్నారని, కానీ వారికి ఇప్పటికీ చేదు అనుభవమే ఎదురవుతోందని వాపోతున్నారట.. ఇలా అయితే పార్టీ ఎలా బలపడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.ఇటీవలే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలలో పలు హోదాల్లో 19 మందికి పదవులు ఇచ్చింది.. అయితే వీటిలో ఒకే కుటుంబంలోను, కొంత మంది నాయకులకు అనుకూలమైన వారికి పదవులు కట్టబెట్టారని ఆపార్టీలోని సీనియర్ నాయకులు గుర్రుగా ఉన్నారట.. జిల్లాలో అగ్రభాగం జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజకవర్గానికి ఆరు పదవులు కేటాయించింది.. అయితే ఇందులో లోపాలను ఆపార్టీ నాయకులే ఎత్తిచూపుతున్న పరిస్థితి ఉత్పన్నమవుతుంది..ఉదాహరణకు స్టేట్ సోషల్ మీడియా వింగ్ సెక్రటరీ, స్టేట్ బూత్ కమిటీ వింగ్ సెక్రటరీ పదవులు ఒకే కుటుంబంలోని వారికే పదవులు కేటాయించారని, పార్టీలో పనిచేసేవారు ఎవరూ లేకనే ఒకే కుటుంబంలో రెండు పదవులు కట్టబెట్టారా అంటూ కొంతమంది వైసీపీ నాయకులు మండిపడుతున్నారు. ఇదే నియోజకవర్గంలో ఇచ్చిన పదవుల్లో ఓ




మహిళా నాయకురాలిపై కూడా విమర్శలు ఎక్కుపెడుతున్నారు. భర్త ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ కూటమి నాయకులతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతుంటారని, ఆయన భార్య ఇంతకు ముందు పార్టీ కోసం ఏం కష్టపడిపోయిందంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇలా పదవులపై ఆ పార్టీలోనే అసంతృప్తి సెగలు వెళ్లగక్కుతున్నారు.. వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసేవారికి మొండిచేయిచూపడం ఇప్పడేమీ కొత్తకాదని పలువురు ఆపార్టీ నాయకులు చర్చించుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది.. పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన వారికి పార్టీలో నేటికీ గుర్తింపు లభించడంలేదని సుదీర్ఘకాలంగా పార్టీలో పాటుపడుతున్నవారిని ఇంకెప్పుడు గుర్తిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.. జిల్లా అధ్యక్షుడుగా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఉన్నా మాజీ మంత్రి విశ్వరూప్ కు వెన్నంటి ఉంటేనే వారికి గుర్తింపు లభిస్తుందని, లేకపోతే మిగిలిన వారి పని దిగదుడుపేనని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని సమాచారం. పార్టీలో అధికారంలో ఉన్నప్పుడు లేనప్పుడు అన్నతేడా లేకుండా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇచ్చిన పదవులన్నీకేవలం విశ్వరూప్ కుటుంబానికి ఆమోదయోగ్యమైన వారికే ఇస్తున్నారని, అయితే పార్టీ కార్యక్రమాల విషయంలో ఏస్థాయిలో వారు పార్టీకి ఉపయోగపడుతున్నారో అన్నది ఇప్పటికైనా అధిష్టానం గుర్తెరగాలని హితవు పలుకుతున్నారట.. ఇప్పటికే పార్టీ తగిన నష్టాన్ని మూటకట్టుకోవాల్సి చప్పిందని, రాబోయే రోజుల్లో ఇదే కొనసాగితే మరింత నష్టపోయే పరిస్థితి తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారట..

# పవన్‌కు శత్రువులే... మిత్రులు

కాకినాడ, సెప్టెంబర్ 28 భారత శక్తి (ప్రతినిధి):,
జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు మిత్రుల్లోనే శత్రువులు ఉన్నారు. ఆయన రాజకీయంగా ఎదగలేని వారు ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు తన సొంత నియోజకర్గం పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ మత్స్యకారుల ఆందోళన వెనక అదృశ్యశక్తి ఉన్నారన్న ప్రచారం జరుగుతుంది. పిఠాపురం నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా వెంటనే ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ స్పందిస్తారు. అయితే ఆయన ఉప ముఖ్యమంత్రి కావడంతో నియోజకవర్గంలో తక్కువగానే పర్యటిస్తుంటారు. తనకు బదులు ఫైవ్ మెన్ కమిటీని నియమించిన జనసేనాని టీడీపీ, జనసేన పార్టీలో గ్రూపు విభేదాలకు చెక్ పెట్టేందుకు ప్రయత్నించారు. అయితే తాజాగా ఉప్పాడ తీరంలో మత్స్యకారులు రోడ్డెక్కడం వెనక టీడీపీ నేతల ప్రమేయం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు సమస్య ఏంటంటే.. తీరప్రాంతంలో రసాయన పరిశ్రమల వల్ల ఉప్పాడ తీరంలో మత్స్యసంపదను కోల్పోతున్నామని మత్స్యకారులు రసాయన పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్య జలాలతో మత్స్య సంపద కనుమరుగవుతుందనిఅంటున్నారు. తమకు నష్ట పరిహారం చెల్లించాలని, పవన్ కల్యాణ్ వచ్చేంత వరకూ తాము ఆందోళన విరమించే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. అయితే వచ్చే నెల2పదో తేదీన తాను వచ్చి కలుస్తానని పవన్ కల్యాణ్ హామీ ఇవ్వడంతో వారు తాత్కాలికంగా ఆందోళనను విరమించినప్పటికీ ఈ ఆందోళనలు మత్స్యకారులు చేయడానికి వెనక ఒక టీడీపీ నేత ప్రమేయం ఉందని జనసేన నేతలు అనుమానిస్తున్నారు. ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ కు చేరవేసినట్లు తెలిసింది. పవన్ కల్యాణ్ పర్యావరణ, కాలుష్య



నియంత్రణ వంటి విభాగాలకు మత్రి కావడంతో ఆయనను లక్ష్యంగా చేసుకుని ఈ ఆందోళనలకు మత్స్యకారులను ఆ టీడీపీ నేత రెచ్చగొట్టారంటున్నారు. దీనిపై పవన్ కల్యాణ్ సీరియస్ గానే ఉన్నట్లు కనిపిస్తుంది... తనపై ఉన్న ఆగ్రహంతో పాటు జనసేన ను బలహీనం చేయాలన్న ఆలోచనతో మాజీ ఎమ్మెల్యే ఎస్ఎస్ఎన్ వర్మ వర్గీయులు ఈ ఆందోళనల వెనక ఉన్నారని జనసేన నేతలు భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ ను డీ ఫేమ్ చేయడానికి పిఠాపురం నియోజకవర్గంలో వర్మ అనుచరులు ఈ రకమైన స్ట్రాటజీని ప్లే చేస్తున్నారంటున్నారు. ఈ విషయం తెలిసిన పవన్ కల్యాణ్ తాను నేరుగా వచ్చి సమావేశం అవ్వడమే కాకుండా కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీస్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్ తో కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ కమిటీలో స్థానిక మత్స్యకార ప్రతినిధులకు కూడా చోటు కల్పిస్తామని తాత్కాలికంగా ఆందోళనను విరమించే ప్రయత్నంచేసినా భవిష్యత్ లో ఇలా ఎన్ని రకాలుగా పవన్ కల్యాణ్ పై బురద చల్లే ప్రయత్నం జరుగుతాయని, మిత్రులుగానే ఉంటూ ఈ పనికి పాల్పడుతున్న వారిపై ఒక కన్నేసి ఉంచాలని జనసేన పార్టీ నేతలకు చెప్పారని తెలిసింది.

# తక్కువ ధరలకే కూరగాయలు

విజయవాడ, సెప్టెంబర్ 28 భారత శక్తి (ప్రతినిధి):,



ఏపీ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ప్రజలతో పాటు రైతులకు ప్రయోజనం కలిగించేలా ఒక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్ల సంఖ్యను పెంచాలని నిర్ణయించింది. ఈ రైతు బజార్ల ద్వారా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు ప్రజలకు తక్కువ ధరలు కూరగాయలు దొరికేలా చూడాలని భావిస్తోంది. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే రైతు బజార్లను ప్రారంభించారు. ఇవి విజయవంతంగా నడిచాయి కూడా. మధ్యలో ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో వాటి నిర్వహణ కష్టంగా మారింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మళ్లీ రైతు బజార్లపై దృష్టి పెట్టింది.సాధారణంగా నగరాలు, పెద్ద పట్టణాల్లోనే అప్పట్లో రైతు బజార్లను ఏర్పాటు చేశారు. ప్రతి నగరంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ విజయవంతం అయింది. అందుకే ఇప్పుడు ప్రధాన పట్టణాలతో పాటు ప్రతి నియోజకవర్గానికి ఒక రైతు బజారు మంజూరు చేయాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. రైతులు కష్టపడి పండించిన కూరగాయలు, ఆకుకూరలకు మంచి గిట్టుబాటు ధరలు రావాలంటే రైతుబజార్లే ఉత్తమమని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే నగరాలు, పట్టణాల్లో రైతు బజార్లు కొనసాగుతున్నాయి. ఇకపై ప్రతి నియోజకవర్గంలో ఒక రైతు బజార్ విధిగా ఉండాలన్న ఆలోచన చేస్తోంది ప్రభుత్వం. ఇందుకు సంబంధించి సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష కూడా చేశారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 127 రైతు బజార్లు ఉన్నాయి. కొత్తగా మరో 80 రైతు బజార్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది కూటమి ప్రభుత్వం . రైతు బజార్లు అనేవి రైతులకు, కొనుగోలుదారులకు ఉభయ తారకంగా ఉంటాయి. వినియోగదారులకు తక్కువ ధరలు కూరగాయలు దొరుకుతాయి. అందుకే వీటి సంఖ్యను పెంచాలని భావిస్తోంది ప్రభుత్వం. ఇప్పటివరకు రైతు బజార్లలో కూరగాయలు మాత్రమే విక్రయించేవారు. ఇకపై వాణిజ్య పంటలను కూడా అమ్మడానికి ప్రణాళికలు చేస్తున్నారు. దీనివల్ల రైతులకు మరింత ప్రయోజనం కలగనుంది. 1999లో ఉమ్మడి రాష్ట్రంలోనే సీఎం చంద్రబాబు రైతు బజార్లను ప్రారంభించారు. ఇప్పటికీ రైతు బజార్లు అంటే చంద్రబాబు పేరు చెబుతారు. అయితే తాజాగా కొత్త రైతు బజార్ల ఏర్పాటుపై దృష్టి పెట్టింది ప్రభుత్వం. ఆధునిక హంగులతో ఈ బజారులను ఏర్పాటు చేయనుంది.

## నిండు కుండలా మూసీ నది

హైదరాబాద్ సెప్టెంబర్ 28 భారత శక్తి (ప్రతినిధి):,
భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా, హిమాయత్ సాగర్ గండిపేట్ టు, చెరువుల గేట్లను, తెరిచి, వరద నీటిని, మూసి నదిలోకి, వదిలేయడంతో, ప్రస్తుతం మూసీ నది నిండుకుండలా, ప్రవహిస్తోంది, పురానాపూల్, నయాపూల్, గౌలిగూడ సిబిఎస్, శివాజీ బ్రిడ్జి, అఫ్జల్గంజ్, దళిత ప్రాంతాల గుండా, ప్రవహిస్తున్న మూసి నది, వరద నీటిలో, పురానాపూల్ హిందూ స్మశాన వాటిక, పురానాపూల్ బైపాస్ రోడ్డు, చారిత్రాత్మకమైన శివాలయం, ఎంజీబీఎస్ బస్ స్టేషన్ , ప్రాంతాల్లో నీరు చేయడంతో, ఒక్కసారిగా అన్ని నీట మునిగాయి, దీంతో, రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు, పురానాపూల్ బ్రిడ్జి, నయా ఫుల్ బ్రిడ్జి, బై నుండి, ప్రజలు, మూసిలో ప్రవహిస్తున్న, వరద నీటిని చూసి, ఒక్కసారి ఆశ్చర్యానికి లోనవుతున్నారు,

# దశమి నాటికి అమరావతి సర్కార్ భవనం... ఓపెనింగ్
# 6 ఎకరాలు... 160 కోట్లు..!

విజయవాడ, సెప్టెంబర్ 28 భారత శక్తి (ప్రతినిధి):,
ఎట్టకేలకు అమరావతిలో తొలి బిల్డింగ్ రెడీ అయింది. ఎంతవరకు కార్యకలాపాలు సాగిస్తున్న బిల్డింగ్స్ అన్నీ కూడా తాత్కాలిక రాజధానిలో భాగమే. దీనిపైన కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు విమర్శలు ఎదుర్కొంటూ వచ్చింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక గత అనుభవాల దృష్ట్యా రాజధాని పనులను వేగవంతం చేసింది. అందులో భాగంగా అమరావతిలో మొట్టమొదటి శాశ్వత కార్యాలయం రెడీ అయింది. అమరావతి పనులను సమీక్షించే సీఆర్డీఏ కార్యాలయ భవనంగా సీడ్ యాక్సిస్ రోడ్ లో రాయపూడి వద్ద సీఆర్డీఏ బిల్డింగ్ ని గ్రాండ్ గా కట్టారు బిల్డింగ్ని ఉ+7 మోడల్లో కట్టారు. బిల్డింగ్ ని బయటి నుంచి చూసే వాళ్లకు అమరావతి ని గుర్తు చేసేలా "ం" అనే అక్షరం కనిపించేలా డిజైన్ చేశారు.దీనిలో మొదటి అంతస్తులో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటుంది. ఇక్కడి నుంచే అమరావతి రాజధాని పనుల సమీక్ష, పొల్యూషన్ కంట్రోల్, వర్షపు నీటిని పంప్ చేయడం వంటి పనులను సూపర్వైజ్ చేస్తుంటారు. రెండు మూడు నాలుగు అంతస్తులను సీఆర్డీఏ సిబ్బంది, అధికారులు వాడుకుంటారు. 5,6 అంతస్తులను అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ తన కార్యాలయంగా వాడుకోబోతుంది. అమరావతిలో ఎలాంటి సంస్థలు రావాలి, రాజధాని అభివృద్ధి వంటి అంశాలను ఈ సంస్థ మానిటరింగ్ చేస్తుంది. ఇక ఏడో అంతస్తులో మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ మినిస్టర్ కార్యాలయం



ఉంటుంది. ప్రస్తుతం ఆ శాఖకు మంత్రి నారాయణ. పూర్తిస్థాయిలో రాజధాని నిర్మాణం, అభివృద్ధి పనులు ఆయన ఆధ్వర్యంలో జరుగుతున్నాయి కాబట్టి ఆయన కార్యాలయం కూడా బిల్డింగ్ లోనే ఉండాలని ముఖ్యమంత్రి సూచించడంతో తన ఆఫీసు కూడా ఇక్కడే ఏర్పాటు చేసుకున్నారు. ఈ బిల్డింగ్ టెర్రస్ పై ఉద్యోగుల కోసం జిమ్, కేఫ్ వంటి ఏర్పాట్లు చేసారు. అమరావతి రాజధానిలో మొట్టమొదటి బిల్డింగ్ గా నిలిచిపోయే సీఆర్డీఏ భవంతిని వరల్డ్ క్లాస్ టెక్నాలజీ తో నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్ లో పూర్తిగా మోడరన్ గా ఉండే రిసెప్షన్, బిల్డింగ్ పైకి వెళ్లడానికి ఐదు లిఫ్టులు, ఫైర్ ఎగ్జిట్, వృత్తాకారంలో ఉండే స్టెప్స్, సెంట్రలైజ్డ్ ఏసి, ఎటు చూసినా అద్భుతంగా వెలుగుతూ ఉండే లైట్స్ లాంటి ఏర్పాట్లు దీనిలో ఉన్నాయి.నిజానికి ఈ బిల్డింగ్ నిర్మాణం కోసం 2014-19 కాలంలోనే అప్పటి కూటమి ప్రభుత్వం ప్లాన్ రెడీ చేసింది. కానీ మధ్యలో ప్రభుత్వం మారడం, అమరావతి పనులు వెనక పడడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇప్పుడు కూటమి మళ్ళీ అధికారం లోకి రావడంతో బిల్డింగ్ నిర్మాణాన్నీ వేగంగా పూర్తి చేశారు. దీనికోసం 6 ఎకరాలు కేటాయించగా దానిలో 3.62 ఎకరాల్లో బిల్డింగ్ ఉండబోతోంది. మిగిలిన 2.51 ఎకరాల్లో పార్కింగ్, గ్రీనరీ ఏర్పాట్లు చేశారు. బిల్డింగ్ నిర్మాణం కోసం టెండర్లు పిలిచినప్పుడు 160 కోట్లతో కేపీసీ సంస్థ ఈ ప్రాజెక్టును చేజిక్కించుకుంది. నిజానికి ఈ బిల్డింగ్ ప్రారంభోత్సవం ఎప్పుడో జరిగిపోయి ఉండాల్సింది. అయితే వర్షాల కారణంగా బ్యూటిఫికేషన్ పనులు లేట్ అయ్యాయి. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి అక్టోబర్ 2న గాని లేదా అదే నెలలో మరో తేదీని గాని తేదీన గానీ బిల్డింగ్ ని ప్రారంభించబోతుంది కూటమి ప్రభుత్వం.

# తెలుగు రాష్ట్రాల్లో వానలే..వానలు

హైదరాబాద్, సెప్టెంబర్ 28 భారత శక్తి (ప్రతినిధి):,
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది.. ప్రస్తుతం వాయు గుండం.. వాయువ్య, పశ్చిమమధ్య బంగాళా ఖాతంలో దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాల్లో కొనసాగుతోంది.. గడిచిన 6 గంటల్లో, గంటకు 10కిమీ వేగంతో కదిలిన వాయుగుండం.. ప్రస్తుతానికి పూరికి 60 కి.మీ. గోపాల్పూర్(ఒడిశా)కి 70కి.మీ., కళింగపట్నం (ఏపీ)కి 180 కి.మీ దూరంలో కేంద్రీకృతం అయింది.. మరికాసేపట్లో



వాయుగుండం.. గోపాల్పూర్కు దగ్గరగా దక్షిణ ఒడిశా -ఉత్తరాంధ్ర తీరాలలో దాటనుంది. దీనికి తోడు తెలంగాణ ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు సగటు సముద్ర మట్టం నుండి 7.6 కి మీ మధ్యలో ద్రోణి కొనసాగుతోంది.. వాయుగుండం, ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ.. నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు అలర్ట్ జారీ చేసిందివాయుగుండం, ద్రోణి ప్రభావంతో శనివారం, ఆదివారం తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ రోజు తెలంగాణలోని హనుమకొండ, జనగాం, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మెదక్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నిజామాబాద్, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసిందిఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, కొమరం భీమ్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్గిరి, ములుగు, నల్లగొండ, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాలలో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది.. ఈరోజు, రేపు తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో గంటకు 40 నుండి 60 కిలోమీటర్ల మేర ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

వాయుగుండం ప్రభావతో ఆంధ్రప్రదేశ్ లో కూడా భారీ వర్సాలు కురుస్తాయని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. ఇవాళ కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. తీరం వెంబడి 40-60 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని..విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

# నిరుద్యోగ యువతకు భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ద్వారా ఉపాధి కల్పించాలి

**ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి..నానబాల**

ఖమ్మం ప్రతినిది, (భారత శక్తి ) సెప్టెంబర్ 28:
గిరి ప్రసాద్ భవన్ సిపిఐ ఆఫీస్ లో భగత్ సింగ్ 118 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా భగత్ సింగ్ ఫోటో కు పూలమాలవేసి నివాళులర్పిస్తూ ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ పంజాబ్



రాష్ట్రంలో బంగా గ్రామంలో 1907 సెప్టెంబర్ 28 న షాహిద్ భగత్ సింగ్ జన్మించాడని,1931 మార్చి 23న బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీయడం జరిగింది కేవలం 23 సంవత్సరాలకే దేశం కోసం ప్రాణాలర్పించిన యువకిశోరం షాహేద్ భగత్ సింగ్ కాబట్టి నిరుద్యోగ యువత కోసం
భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ద్వారా ఒక చట్టాన్ని రూపొందించి తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, చదువులు పూర్తి చేసుకొని వేలమంది నిరుద్యోగులు సంవత్సరానికి సుమారు 50 వేల మంది బయటకి వస్తున్నప్పటికీ సరైన ఉపాధి లేక ఈ రాష్ట్రంలో నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఇదే సమయంలో యువత చెడు వ్యసనాలు గంజాయి, డ్రగ్స్, కోకెన్ మత్తు పదార్థాలకు బానిసలు అవుతూ వారి జీవితాలను పక్కదారి పట్టే విధంగా సమాజంలో మత్తు పదార్థాలు విపరీతంగా చేతులు మారుతున్నాయి
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఈ ప్రాంతంలో ఖనిజ నిక్షేపాలు పుష్కలంగా ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరితో ఈ ప్రాంతంలో బొగ్గు బావులను కూడా మూసివేసే పరిస్థితిల నెలకొందని ఇదే సమయంలో దగ్గరలో బయ్యారం ఉక్కు కర్మాగారం, గుండాల కాంచనపల్లిలో బొగ్గు బావులకు నెలవున్నప్పటికీ చుట్టుపక్కల పరిసర ప్రాంతంలో మాత్రం చిన్నపాటి పరిశ్రమలు పెట్టుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయింది ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి సంవత్సరానికి వేల మంది హైదరాబాద్ ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నప్పటికీ సరైన ఉపాధి లేక ఒక పూట పస్తులు ఉంటూ వారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు, ఏ ప్రభుత్వం వచ్చిన ఏదో చేస్తామని చెప్పేవాళ్ళు తప్పితే చేసి చూపించిన వాళ్ళు లేరని, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అయినా ఈ ప్రాంతంలో ఉన్న కనిజనిక్షేపాలను వెలికి తీసే విధంగా, ఈ ఈ ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు రావడానికి అవకాశం ఉంటుందని, పరిశ్రమలను నెలకొల్పేలా ప్రభుత్వం ఆ వైపుగా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్ కుమార్,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి ఖమ్మం రూరల్ మండలం సమితి సభ్యు లు మామిడాల కిరణ్ ఖమ్మం నగర నాయకులు ఆముదాల వెంకన్న, రఫీ, వీరబాబు, అజయ్, సూరి, ఖాసిం, శివ,గణేష్,తదితరులు పాల్గొన్నారు

# శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం


- సుమారు వందమంది దాతలు రక్తదానం
- విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం

ఖమ్మం బ్యూరో, (భారత శక్తి) సెప్టెంబర్ 28:
మండల పరిధిలోని చోపకట్లపాలెం గ్రామంలో శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో తల సేమియా బాధితుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని యూత్ సభ్యులు నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని బోనకల్ ఎస్సై పోదుల వెంకన్న ఆదివారం ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో సుమారు వందమంది దాతలు రక్తదానం చేశారు. సంకల్ప సిస్టర్ హాస్పిటల్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బోయినపల్లి ముఖేష్, తుపాకుల నరేష్, బోయినపల్లి పవన్, కర్లపాటి బాలు, దొడ్డ విజయ్, బాలు జస్వంత్, తెల్లబోయిన గోపి, కొర్లపాటి పవన్, తన్నీరు రోహిత్, బాలాజీ, పర్సగాని గోపి తదితరులు పాల్గొన్నారు.



## టారిఫ్ ఎఫెక్ట్...
# వేగంగా ఇండియా అడుగులు

హైదరాబాద్, సెప్టెంబర్ 28 భారత శక్తి (ప్రతినిధి):,
భారత్పై టారిఫ్లతో ఒకవైపు.. ఇంకోవైపు హెచ్?1బీ వీసాల చార్జీల పెంపుతో విరుచుకు పడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు ఇప్పటికే టాటా కంపెనీ బిగ్ షాక్ ఇచ్చింది. 40 వేల బిలియన డాలర్ల డీల్ రద్దు చేసుకుంది. తాజాగా రియలన్స్ సంస్థ కూడా ట్రంప్కు షార్ ఇవ్వబోతోంది. రిలయన్స్ కన్జూమర్ ప్రొడక్ట్స్




లిమిటెడ్ (ఆర్సీపీఎల్) భారతదేశంలో ఆహార ఉత్పత్తి రంగంలో భారీ పెట్టుబడులతో ముందడుగు వేస్తోంది. దేశవ్యాప్తంగా రూ.40 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇవీ భారత్ను మాన్యుఫాక్చరింగ్ రంగంలో కీలకంగా మారనున్నాయి. యువతకు ఉపాధి పెంచడంతోపాటు ఎగుమతులకూ అవకాశం ఉంటుంది.ఆర్సీపీఎల్ కర్నూల్లో ఏర్పాటు చేయనున్న ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ రాష్ట్రంలో ఆహార పరిశ్రమను బలోపేతం చేయనుంది. స్థానిక రైతులకు, చిన్న వ్యాపారులకు కొత్త మార్కెట్ అవకాశాలను అందించనుంది. ఈ యూనిట్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల సమీకరణ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వంటి అనేక రంగాల్లో ఉపాధి కల్పన జరుగుతుంది.

అంతేకాకుండా, రిలయన్స్ యొక్క ఈ పెట్టుబడి స్థానిక ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచే అవకాశం ఉంది.రిలయన్స్తోపాటు, ఎల్ఎంజీ, హిందుస్థాన్ కోకకోలా బెవరేజెస్, కంధారి గ్రూప్లు కూడా ఆంధ్రప్రదేశ్తో సహా తొమ్మిది రాష్ట్రాల్లో రూ.27,760 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ సంయుక్త పెట్టుబడులు రాష్ట్రంలో ఆహార, పానీయరంగాల్లో మరింత వృద్ధిని సాధించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆహార పరిశ్రమలో ఒక కీలక కేంద్రంగా మారే సామర్థ్యం కనిపిస్తోంది.రిలయన్స్, ఇతర సంస్థల పెట్టుబడులు దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్లో ఆర్థిక వృద్ధికి బలమైన పునాది వేయనున్నాయి. కర్నూల్లో రిలయన్స్ యూనిట్ ఏర్పాటు వల్ల స్థానికంగా వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి. అదనంగా, ఈ ప్రాజెక్టులు రైతుల ఆదాయాన్ని పెంచడం, స్థానిక ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో గుర్తింపును తెచ్చిపెట్టడం వంటి ప్రయోజనాలను అందించనున్నాయి.మొత్తంగా ట్రంప్ ఆడుతున్న టారిఫ్ నాటకంలో భారత్ నిలబడేలా మోడీ ప్లాన్ చేస్తున్నాడు. దానికి అంబానీ కూడా పెట్టుబడులతో ముందుకొస్తున్నాడు. అమెరికా ఫుడ్ మ్యానూఫ్యాక్చరింగ్ కు చెక్ పెట్టేలా ఇండియాలోనే ఆ యూనిట్లను నెలకొల్పి మన వస్తువులను మనమే అమ్ముకొని అమెరికా వస్తువులకు చెక్ పెట్టి భారత ఆర్థికాభివృద్ధిని పడకుండా చూడడం.. నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

# చోప్పకట్లపాలెంలో శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

ఖమ్మం బ్యూరో, (భారత శక్తి)సెప్టెంబర్ 28:
మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో విజయదశమి ని పురస్కరించుకొని ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న ప్రారంభించారు.



సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం కమిటీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..... విజయదశమి పురస్కరించుకొని అన్నదానం చేయటం గొప్ప విషయం అన్నారు. గ్రామాల్లో ప్రజలు సామరస్య వాతావరణం లో పండుగలు జరుపుకోవాలన్నారు. దసరా పెద్ద పండుగని మహిళలు కోలాటాలు, బతుకమ్మలు తో ఆనందంగా జరుపుకుంటారన్నారు
. బతుకమ్మ నిమజ్జన సమయంలో కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దుర్గామాత నిమజ్జనం రోజు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుని శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులుబోయినపల్లి ముఖేష్, తుపాకుల నరేష్, బోయినపల్లి పవన్, కర్లపాటి బాలు, దొడ్డ విజయ్, బాలు జస్వంత్, తెల్లబోయిన గోపి, కొర్లపాటి పవన్, తన్నీరు రోహిత్, బాలాజీ, పర్సగాని గోపి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తిదాయకాలు....చౌడూరి స్ఫూర్తి కిరణాలు

**-రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత రఘు సతీష్ కుమార్**

హైదరాబాద్, (భారత శక్తి) సెప్టెంబర్ 28:
బహుముఖ ప్రజ్ఞాశాలి చౌడూరి నరసింహారావు రచించిన స్ఫూర్తి కిరణాలు మానవ వ్యక్తిత్వాన్ని వికసింపజేసే సోపానాలని ముఖ్యంగా నేటి యువతకు స్ఫూర్తిదాయకాలని రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రఘు సతీష్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఆయన తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో చౌడూరి కళాపీఠం హైదరాబాద్, భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం నాడు నిర్వహించబడిన సభలో ప్రముఖ కవి, వ్యక్తిత్వ వికాస నిపుణుడు చౌడూరి నరసింహారావు రచించిన స్ఫూర్తి కిరణాలు పుస్తకావిష్కరణ సభలో ఆత్మీయ అతిథిగా పాల్గొని ఆ పుస్తకంపై సుదీర్ఘ సమీక్షా ప్రసంగం చేశారు. చౌడూరి రచించిన స్ఫూర్తి కిరణాల్లో సమాజంలోని అనేక అంశాలను ఆయన స్పృశించాడని, వ్యక్తిత్వ వికాసం, పర్యావరణ పరిరక్షణ, సనాతన ధర్మ సంరక్షణ, ప్రశ్నించే విధానం మొదలగు అనేక విషయాలు రచయిత తమదైన శైలిలో సూక్తిముక్తాల రూపంలో వెల్లడించారని, వీరి రచనపై ప్రముఖులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారని పేర్కొన్నారు. విద్యావేత్తగా, బహు గ్రంథకర్తగా, సామాజిక విశ్లేషకులుగా, విమర్శకులుగా గానే కాక కవిరత్న, కళా వికాసరత్న, సాహిత్య కళా విభూషణ్ వంటి బిరుదులను అందుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి అని ప్రశంసించారు. అమృత వర్షిణి, ఆణిముత్యాలు, నవకవి రత్నాలు, ఇప్పుడు స్ఫూర్తి కిరణాలు పుస్తకాలను రచించి సమాజానికి తన వంతు సేవ చేస్తున్నాడని చౌడూరి ని కొనియాడారు. ఈయన రచనలు యువతరానికి ఎంతో స్ఫూర్తినిస్తాయని, ఇలాంటి రచనలు నరసింహారావు నుండి ముందు ముందు ఎన్నో



రావాలని రఘు సతీష్ తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.
పిమ్మట స్ఫూర్తి కిరణాలు రచయిత చౌడూరి నరసింహారావు ను అతిథులు జ్ఞాపిక, శాలువాలతో సత్కరించారు సత్కారమందుకున్న చౌడూరి నరసింహారావు మాట్లాడుతూ అడిగిన వెంటనే నా పుస్తకానికి ముద్రణ సహాయాన్ని అందించిన ఉదారహృదయులు ఎస్.వి.ఎన్. విద్యాసంస్థల అధినేత పసుపులేటి నరేంద్ర కృష్ణకు, ఆత్మీయ అతిథిగా విచ్చేసి చక్కటి సమీక్షను చేసిన రఘు సతీష్ కుమార్ కు, పుస్తకాన్ని ఆవిష్కరించిన అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే సభలో స్ఫూర్తి కిరణాలతో పాటు భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ప్రచురణ మేరా భారత్ మహాన్, కవితా సంకలనం ప్రముఖ పద్య కవి గాండ్ల నరసింహులు రచించిన వెలుగుల వేకువ పద్య సంపుటి బాలబంధు గద్వాల సోమన్న రచించిన మేఘమాల, ఊతకర్ర బాల గేయాలు మొత్తం ఐదు పుస్తకాలను ఒకే వేదిక మీద అతిథులు ఘనంగా ఆవిష్కరించారు. తదుపరి ఆయా పుస్తక రచయితలను అతిథులు జ్ఞాపిక శాలువలతో ఘనంగా సత్కరించారు.
తొలుత ప్రముఖ కవి, రచయిత, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నంది పురస్కార గ్రహీత, సుప్రసిద్ధ నటుడు సాధనాల వెంకటస్వామి నాయుడు అధ్యక్షతన కవి సమ్మేళనం జరిగింది. ఈ కవి సమ్మేళనంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 45 మంది కవులు విచ్చేసి వివిధ సామాజిక అంశాల మీద తమ కవితలను వినిపించారు. వారి కవితలకు చక్కని వ్యాఖ్యానంతో సాధనాల వారు చక్కగా నడిపించారు. ఈ సభకు భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ అధ్యక్షుడు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షత వహించగా తెలుగు విశ్వవిద్యాలయం గెస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన రాజు ముఖ్యఅతిథిగా, ప్రముఖ కవి రచయిత నటుడు సాధనాల వెంకటస్వామి నాయుడు విశిష్ట అతిథిగా, ప్రముఖ కవి పత్రికా రచయిత చౌడూరి నరసింహారావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రఘు సతీష్ కుమార్, ప్రముఖ కవి ప్రవచన కర్త, కాలమిస్ట్ పాణ్యం దత్త శర్మ, బాల బంధు గద్వాల సోమన్న లు ఆత్మీయ అతిథులుగా పాల్గొని తమ ప్రసంగాలను చేశారు. తొలుత గాండ్ల నరసింహులు రచన వెలుగుల వేకువ పద్య సంపుటి పై పాణ్యం దత్త శర్మ, భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ప్రచురణ మేరా భారత్ మహాన్ కవితా సంకలనం మీద చౌడూరి నరసింహారావు చౌడూరి రచన స్ఫూర్తి కిరణాల మీద రఘు సతీష్ కుమార్ లు తమసమీక్షలు చేశారు. ఇంకా బాలబంధు గద్వాల సోమన్న రచనలు మేఘమాల ఊత కర్రల పై డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన రాజులు సమీక్షను చేశారు. ఒకే సభలో ఐదు పుస్తకాల ఆవిష్కరణ జరగడం కవులను ఆశ్చర్యానికి ఆనందానికి గురిచేసింది. కవి సమ్మేళనం లో పాల్గొన్న కవులందరికి శాలువా, ప్రశంసా పత్రంతో సత్కరించారు. భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 30 మంది కవులకు శాలువా, సర్టిఫికెట్, స్వర్ణ కంకణముతో పాటు కీర్తిరత్న బిరుదులను అతిథుల చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ ను అందరూ అభినందించారు. అతిథులకు, కవులకు అందరికీ భోజనం ఏర్పాట్లను కూడా నిర్వాహకులు చేశారు. నూజెట్టి రవీంద్ర కుమార్ వందన సమర్పణ చేసినారు.

# అజ్ఞానాన్ని తొలగించుకోవడం, అన్యాయంపై పోరాడటమే దైవత్వం

- మీలోని దేవుడ్ని మేల్కొలపండి
- సాటి మనిషికోసం పాటుపడేవాడే దేవుడు
- మతోన్మాదం మానవత్వాన్ని మింగేస్తుంది
- మనుషుల్ని ద్వేషించే వాళ్ళు దెయ్యాలు
- బోనకల్ స్టడీ సర్కిల్ లో పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు



ఖమ్మం బ్యూరో, (భారత శక్తి) సెప్టెంబర్ 28: అజ్ఞానాన్ని పారద్రోలి అన్యాయంపై పోరాడటమే దైవత్వం అని ప్రతి మనిషి మనసులో దేవుడున్నాడని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో ఎవరు దేవుడు అనే అంశంపై మాట్లాడారు. సహాయం చేసిన మనుషులు గురించి చెబుతూ సమయానికి దేవుడిలా వచ్చాడనడం వింటుంటాం అన్నారు. ఆపదలో ఉన్నవారికి సహాయపడే గుణం కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ దేవుడే అన్నారు. ఏ మనిషి అయినా ఎప్పటికైనా ఇతరుల సహాయం లేకుండా జీవించలేరనీ కనుక శ్రమతో వస్తు సంపదను సృష్టించడం, ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయడం వల్ల ప్రతి మనిషి దేవుడిగా ఎదగొచ్చున్నారు. ఎదుటి మనిషిని ద్వేషించడం, దోచుకోవడం మనిషిలోని దెయ్యం చేసే పని అన్నారు. మనిషిలోని రాక్షసత్వాన్ని, మృగత్వాన్ని, అజ్ఞానాన్ని పారద్రోలాలంటే విజ్ఞానం పెంచడం ద్వారా మాత్రమే సాధ్యం అన్నారు. ఎవరు దేవుడు అని వెతికి మనిషి లోనే దివ్యత్వం ఉందని తేల్చి చెప్పిన స్వామి వివేకానంద మాటలను గుర్తించాలని కోరారు. విగ్రహాలలో దేవుడు లేడన్నారు. విశ్వానికి సృష్టికర్త లేడని ఉంటే ఒక్కరే ఉండాలి కదా? ఇన్ని మతాలు, ఎందరో దేవుళ్ళు ఎలా ఉంటారో తేల్చాలి అన్నారు. దీనిని బట్టే మనుషులే దేవుళ్ళను, మతాలను సృష్టించారని అర్థం అవుతుందని తెలిపారు. అజ్ఞానం నుండి ఆవిర్భవించిన అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు వివిధ రకాలుగా మతం ప్రయత్నం చేసిందన్నారు. ఈ సందర్భంగా పూజారి వర్గం చెప్పిన, చెబుతున్న అసత్యాలు, దోపిడికి సాధనంగా పనికి వచ్చే అంశాలను మనసులో నుంచి తొలగించాలన్నారు. మతాచారాలలో పనికి వచ్చే అంశాలను కొనసాగించడం లేదా ప్రత్యామ్నాయ సంస్కృతిని నిర్మించాలన్నారు. పూజారులకు రోగం వస్తే ఆసుపత్రులకే వెళ్తారని డాక్టర్లే వైద్యులవుతారని అన్నారు. మానవత్వంను మించిన మతం లేదని మతోన్మాదం మానవత్వాన్ని చంపేస్తుందన్నారు. మనిషిని మనిషి సంపూర్ణంగా విశ్వసించే పరిస్థితులు వచ్చినప్పుడు మతం అది సృష్టించిన దేవుళ్ళు అంతర్ధానం అయి మనిషే దేవునిగా అంటే ఉన్నతుడిగా ఎదుగుతాడన్నారు. అలాంటి పరిస్థితులకోసం మనసున్న మనుషులంతా సమైక్యంగా పోరాడాలని కోరారు. సిపిఎం మధిర డివిజన్ నాయకులు బంధం శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ స్టడీ సర్కిల్ లో సిపిఎం జిల్లా నాయకులు చింతల చెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షులు జొన్నలగడ్డ సునీత, డాక్టర్ కృష్ణవేణి, పి.వి.అప్పారావు, అప్పాచారి, మురళీ, చలమల హరికిషన్ రావు, గుగులోతు నరేష్, బోయినపల్లి కొండ, చేపూరి వెంకటేశ్వర్లు, గండు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ సీట్ సాధించిన గార్లపాటి మనిషా కు స్టెతస్కోప్ వితరణ



ఖమ్మం బ్యూరో, (భారత శక్తి) సెప్టెంబర్ 28: చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన గార్లపాటి సైదులు -ఏసు కర్ణ దంపతుల కూతురు గార్లపాటి మనీషా పాతర్లపాడు గ్రామానికి వన్నె తెచ్చారు. నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి స్టేట్ లెవెల్ లో 3915 ర్యాంకు సాధించి ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థినికి మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం మరియు స్టెతస్కోప్ వితరణ ఇవ్వడం జరిగింది. ఇది గ్రామానికి నిజంగా గర్వకారణం మీ కృషి పట్టుదల ఫలించిందని మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ హర్షం వ్యక్తం చేశారు. వీళ్ళ నాన్న తనకున్న రెండు గేదెలు మేపుకొని పాలు అమ్ముకుంటాడు తల్లి రోజు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కడు పేదరికం అనుభవిస్తున్న ఈ విద్య కుసుమం ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదివి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనే నిరూపించింది. భవిష్యత్తులో ఒక మంచి వైద్యురాలుగా ప్రజలకు సేవ చేయాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు. నీ ప్రయాణం విజయాలతో నిండిపోవాలని మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వేరో మధిర నియోజకవర్గం అధ్యక్షులు శ్యామ్, మధిర నియోజకవర్గం బిఎస్పి పార్టీ నాయకులు దారెల్లి రమేష్, దారెల్లి సురేష్, మాతంగి వెంకయ్య, మాతంగి రాము, మాగి యశ్వంత్, గట్టిగుండె విక్కీ, గ్రామస్తులు మరియు వాళ్ల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 28 :
సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదివారం తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తో పాటు శ్రీనివాస్, రాములు గౌడ్, ముద్ద నాగు, అమరేందర్ రెడ్డి ఉన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే నాగరాజు

ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి)సెప్టెంబర్28:
తెలంగాణ గర్వకారణమైన వీరమూర్తి సర్దార్ సర్వాయి పాపన్న



గౌడ్పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, స్వాభిమానం, సమానత్వం కోసం పోరాడిన గొప్ప యోధుడు...సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజుఅసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని గోపాల్ పూర్ కల్లు మండవా జంక్షన్ వద్ద సొంత నిధులతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు కోసం ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గర్వకారణమైన వీరమూర్తి. పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, స్వాభిమానం, సమానత్వం కోసం పోరాడిన గొప్ప యోధుడు. ఆయన అడుగుజాడల్లో నడిచి మన సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత. గోపాల్ పూర్ కళ్ళుమండవ జంక్షన్ వద్ద ఏర్పాటు చేస్తున్న ఈ విగ్రహం తరతరాలకు ప్రేరణగా నిలుస్తుంది. యువతరం ఆయన ఆలోచనలతో ముందుకు సాగితేనే నిజమైన గౌరవం చూపినట్టవుతుంది.ప్రజల ఆకాంక్షల మేరకు ఈ విగ్రహ నిర్మాణం చేపడుతున్నాము. విగ్రహం చుట్టుపక్కల అందమైన పార్క్,సౌకర్యాలతో కలిపి అభివృద్ధి చేస్తాం. పాపన్న గౌడ్ స్ఫూర్తితో సమాజంలో సమానత్వం, ఐక్యత, సాహసస్ఫూర్తి పెంపొందేలా కృషి చేస్తాం అని ఎమ్మెల్యే అన్నారు.ప్రజలకు సేవ చేయడం, సామాజిక న్యాయం కోసం నిలబడడం అనే పాపన్న మార్గంలోనే మనం నడవాలి. ఈ విగ్రహం మనకు ఎప్పటికీ స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తుంది. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి అడుగులోను ప్రజలతో పాటు ఉంటాను అని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ సిరంగి సునీల్, జక్కుల రజిత స్థానిక డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, గడ్డం శివరాం ప్రసాద్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి, స్థానిక గౌడ సంఘం అధ్యక్షుడు చింత రమేష్, మహిళా అధ్యక్షురాలు శనిగరపు అనిత, గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు, పిల్లులు చూపించే ప్రేమ మరెక్కడ లభించదు

ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి)సెప్టెంబర్28:
హనుమకొండ జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ పర్యవేక్షణలో రాబీస్ వ్యాధి గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని అవగాహన సదస్సును పెంపుడు కుక్కలకు, పిల్లులకు ఉచిత రాబీస్ వ్యాధి నివారణ టీకాలను హనుమకొండ జిల్లాలోని బాలసముద్రంలో పెట్ పార్కు నందు ఆదివారం జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి రాధా కిషన్ అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , అతిథులుగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ , ఎన్.పి.డి.సీ.ఎల్ సీ.ఎండీ. వరుణ్ రెడ్డి హాజరయ్యారు.
నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కుక్కలు, పిల్లులు చూపించే ప్రేమ మరెక్కడా లభించదని, అవి మా పిల్లల్ని అతి జాగ్రత్తగా చూసుకునేవని, అపరిచితులను గేటు దాటి లోనికి రానిచ్చేవి కాదని, దాదాపు నేను 30 కుక్కలను పెంచానని, ప్రపంచ రాబీస్ దినోత్సవం సందర్భంగా రాబిస్ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం, ఉచిత రాబిస్ టీకాలను వేయడం చాలా మంచి కార్యక్రమం అని తెలిపారు.
మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ హనుమకొండ, వరంగల్ లో అనేక రకాల జాతుల పెంపుడు కుక్కలు ఉన్నాయి. పెంపుడు కుక్కలకు లైసెన్స్ తీసుకోవాలి. రికగ్నైస్డ్ బ్రీడర్స్ వాటిని అమ్మేటప్పుడు రిజిస్టర్ చేయాలి,పెంచుకునే జంతువులను వీధిలో విడిచిపెట్టకుండా చూడాలి. వీధి కుక్కలకు అన్నం పెట్టే వారిని ప్రోత్సహించాలి వాటికి ఆ వీధిలో ఏదేని ఒక ప్రదేశాన్ని ఆ కాలనీవాసులు కల్పిస్తే వారు అక్కడ ఫీడింగ్ చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది అని తెలిపారు.
రాబీస్ అనేది కుక్క కాటుతో సంభవించే వైరస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ వైరస్ వ్యాధి వలన జ్వరం, తలనొప్పి, బలహీనత, నీటిని చూసి భయపడడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కావున నివారణ ఒక్కటే సరైన మార్గం, ఈ వ్యాధి సోకితే రక్షించడం అసాధ్యం కావున కుక్క కాటు వేసిన వెంటనే ఆలస్యం చేయకుండా టీకాలు వేయించుకోవాలని మరియు పెంపుడు



కుక్కలకు టీకాలు క్రమం తప్పకుండా, షెడ్యూల్ ప్రకారంగా వేయించుకోవాలని జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వై. రాధాకిషన్ తెలిపారు.
డాక్టర్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం వల్ల ఇప్పుడు కుక్కలు తగ్గాయి ఒకవేళ చేయకపోతే ఐదు నుండి పది రెట్లు ఎక్కువ కుక్కలు ఉండేవి అని తెలిపారు. డాక్టర్ నాగమణి మాట్లాడుతూ వైరస్ వల్ల సంభవించే ఈ వ్యాధి కి నియంత్రణ లేదు నివారణ ఒక్కటే మార్గం కావున టీకాలు వేయించాలి. ఈ వ్యాధి రాకుండా చూసుకోవాలి అని తెలిపారు. డాక్టర్ ఊర్మిళ, డాక్టర్ గోపాల్ రావు, డాక్టర్ వినయ్, డాక్టర్ వంశీ, డాక్టర్ కరుణాకర్ రెడ్డి, డాక్టర్ రాజేష్, డాక్టర్ వివేక్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ నికిత, డాక్టర్ భగవాన్ లు హాజరై 182 కుక్కలు, పిల్లలకు ఉచిత రాబిస్ టీకాలు వేశారు.
డాగ్ బ్రీడర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్, మారుతి, శ్రీను, గౌతం, అయ్యప్ప, దిలీప్, శివ, సాయి, తదితరులు హాజరై రాబిస్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పశు వైద్య, పశుసంవర్ధక శాఖ సిబ్బందికి శాలువా కప్పి, మెమెంటో బహుకరించారు.

# శాస్త్రి ఆదర్శ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 28: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జేపీన్ కూడలి లో శాస్త్రి ఆదర్శ సంఘం వ్యవస్థాపకులు కైలాస్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యావత్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని నవ దుర్గామాతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రి ఆదర్శ సంఘం వ్యవస్థాపకులు కైలాస్ శ్రీనివాస్ రావు మాజీ మున్సిపల్ చైర్మన్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెన్సిల్వార్ శ్రీకాంత్, సంఘ అధ్యక్షులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## పూలను పూజించే సంస్కృతి సాంప్రదాయాలు తెలంగాణకే స్వంతం

– టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 28:
తెలంగాణలో పూలను కూడా పూజించే సంస్కృతి ఉందని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డిలోని శివాజీ నగర్ లో జరిగిన బతుకమ్మ సంబరాల్లో ఆమె పాల్గొన్నారు. మహిళలతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతూ, ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని తెలిపారు.

## పురపాలక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి )సెప్టెంబర్ 28 :



తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను శనివారం సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో సంగారెడ్డి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా పూలతో బతుకమ్మలను పేర్చి నృత్యాలు చేస్తూ ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తూ సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందించే వేదికగా నిలుస్తాయని మహిళా ఉద్యోగులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,మహిళా ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలతో సంబరాలను జరుపుకున్నారు.

# ధర్మ విజయానికి సంకేతాలు దేవీ శరన్నవరాత్రులు

హైదరాబాద్, ( భారత శక్తి) సెప్టెంబర్ 28 :
-యా దేవీ సర్వ భూతేషుబీ
శక్తి రూపేణ సంస్థితాః?
నమస్తస్యై నమస్తస్యైబీ
నమస్తస్యై నమో నమః?

చెడును నశింపజేసి మంచిని నెలకొల్పడానికి, దానవత్వాన్ని తుంచి మానవత్వాన్ని స్థాపించడానికి, అధర్మం మీద ధర్మం సాధించే విజయానికి క్షేత్రమైన ఈ నవరాత్రులు జగత్తుకు స్ఫూర్తిని చైతన్యాన్ని కలిగిస్తున్నాయి. సమస్త ప్రాణికోటిలో శక్తి రూపంగా గోచరించే దేవికి నమస్కారం. అని మార్కండేయ పురాణం చెబుతుంది. శక్తి లేని పదార్థం ఏ పని చేయలేదని భాష్యం పేర్కొంటుంది. ఈ నామ రూపక ప్రపంచంలో ఆదిపరాశక్తి ఉందని యజుర్వేదం చెబుతోంది. మత్తః ప్రకృతి పురుషాత్మకం జగత్ నేను బ్రహ్మస్వరూపిణిని నా వల్లనే ప్రకృతి పురుషాత్మక జగత్తు అంతా ఉద్భవించిందని దేవి తెలుపుతుంది. అమ్మ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి, ఆదిపరాశక్తి, ఆదిమధ్యాంతరహిత, శుద్ధ పరబ్రహ్మ స్వరూపిణి. ఆ తల్లి సృష్టి వేళలో సృజన రూప. పాలన వేళలో జగద్రక్షకి. సంహార వేల రుద్రరూపిణి. ఆ తల్లి ఇచ్ఛాశక్తి, జ్ఞాన శక్తి, క్రియాశక్తి. దేవ కార్యనిర్వహణార్థం త్రిమూర్తుల దివ్య శక్తులను ఏకోన్ముఖం చేసి సర్వ దేవతా శక్తులను కేంద్రీకృతం చేస్తూ చేసిన యజ్ఞంలో చిదగ్నికుండ సంభూత గా ఆవిర్భవించిన దివ్యకాంతిపుంజం. పరమేశ్వరుని శుద్ధమంగళ స్వరూపం ఆదిపరాశక్తి. ఈ జగత్తును ఏలే జగన్మాత. అత్యంత పవిత్రమైన శుభదినాలైన ఈ దేవీ నవరాత్రులలో ఆదిపరాశక్తిని ఆరాధించే విధానాన్ని విష్ణుపురాణం, దేవీ త్రిశతి, స్కాంద పురాణం, దేవీ భాగవతం లాంటి గ్రంథాలు వివరిస్తున్నాయి. దేవీ నవరాత్రులలో అమ్మను మనం వివిధ రూపాల్లో ఎలా పూజించాలో, అమ్మ అనుగ్రహాన్ని ఎలా పొందాలో తెలుసుకుందాం!

– అనంత శక్తి స్వరూపిణి ఆదిపరాశక్తి

ఆశ్వయుజం వచ్చిందంటే మనం ఆదిపరాశక్తిని కొలిచే అదృష్టాన్ని పొందినట్లే. అమ్మను కొలిచే ఈ తొమ్మిది రోజులను నవరాత్రులుగాను, ఇది శరదృతువులో వస్తుంది కనుక శరన్నవరాత్రులుగాను, దేవిని ఆరాధిస్తాము కనుక దేవీ నవరాత్రులుగాను మనం భావించి భక్తితో అర్చించాలి. అత్యంత పవిత్ర శుభదినాలైన దేవి నవరాత్రులలో ఆదిపరాశక్తిని ఆరాధించే విధానాన్ని దేవీ భాగవతం, స్కాంద పురాణం, విష్ణు పురాణం, దేవి త్రిశతి మున్నగు గ్రంథాలు చక్కగా వివరించాయి. దేవీ నవరాత్రులలో అమ్మను మనం వివిధ అలంకారాలలో పూజించాలి. ఆశ్వీజ పాడ్యమినాడు కలశ స్థాపన చేసి, దేవుని ఆవాహనం చేసి, నవమి వరకు పూజలు చేస్తారు. ఈ తొమ్మిది రోజులు అన్ని శక్తి పీఠాల్లో, దేవాలయాల్లో, ఇళ్లల్లో, ఈ మధ్యకాలంలోనైతే మండపాలలో అమ్మ ఆదిపరాశక్తిని అర్చించడం జరుగుతుంది. అదే మన సంప్రదాయం.

సర్వమంగళ మాంగళ్యేబీ
శివే సర్వార్థ సాధికే?
శరణ్యే త్రయంబకే గౌరీబీ
నారాయణి నమోస్తుతే?

చెడును నశింపజేసి మంచిని నెలకొల్పడానికి, దానవత్వాన్ని తుంచి, మానవత్వాన్ని స్థాపించడానికి, అధర్మాన్ని శిక్షించి, ధర్మాన్ని రక్షించి ధర్మ విజయం సాధించడానికి, క్షేత్రమైన ఈ నవరాత్రులు జగత్తుకు స్ఫూర్తిని చైతన్యాన్ని కలిగిస్తున్నాయి.

యా దేవి సర్వభూతేషుబీ
శక్తి రూపేణ సంస్థితా?
నమస్తస్యై నమస్తస్యైబీ
నమస్తస్యై నమోస్తుతే?

(సమస్త ప్రాణి కోటీలో శక్తి రూపంగా గోచరించే దేవికి నమస్కారం.) అని మార్కండేయ పురాణం చెబుతుంది. శక్తి లేని పదార్థం ఏ పని చేయలేదని భాష్యం పేర్కొంటుంది. ఈ నామ రూపక ప్రపంచం లో



ఆదిపరాశక్తి ఉందని యజుర్వేదం చెబుతోంది. అహం బ్రహ్మస్వరూపిణి మత్తః ప్రకృతి పురుషాత్మకం జగత్ నేను బ్రహ్మస్వరూపిణిని నావల్లనే ప్రకృతి పురుషాత్మక జగత్తు అంతా ఉద్భవించిందని దేవి తెలుపుతుంది. అమ్మ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి ఆదిపరాశక్తి ఆదిమధ్యాంతరహిత. శుద్ధ పరబ్రహ్మ స్వరూపిణి. ఆ తల్లి సృష్టి వేళలో సృజన రూపిణి. పాలన వేళలో జగద్రక్షిణి. సంహార వేళ రుద్ర రూపిణి. ఆ తల్లి ఇచ్ఛాశక్తి. జ్ఞాన శక్తి. క్రియాశక్తి. దేవకార్య నిర్వహణార్థం త్రిమూర్తుల దివ్య శక్తులను ఉన్ముఖం చేసి సర్వదేవతాశక్తులను కేంద్రీకృతం చేస్తూ చేసిన యజ్ఞంలో "చితగ్నిగుండసంభూత"గా ఆవిర్భవించిన దివ్య కాంతిపుంజం. పరమేశ్వరుని శుద్ధ మంగళ స్వరూపం. ఆ జగన్మాత. జగజ్జనని.

– దుర్గతి నాశిని సద్గతి దాయిని

ఆ దుర్గమ్మ జగన్మాత. అనంత బాహువులలో సర్వదేవతల ఆయుధాల తేజం చేరింది. న హి కారణం వినాకార్యం శివోత్పత్తి కారణం లేకుండా కార్యం కలగదు. కాబట్టి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కొరకు అవతరించిన ఆ శక్తి స్వరూపిణి ఆ మాతృ శక్తి మనకు నిత్య స్ఫూర్తిదాయకం. స్వార్థ పరత్వం అసూయ ఈర్ష్య ద్వేషాలను కోపావేశాలను అణిచి మానవకోటిని సక్రమ మార్గంలో నడిపించే ఆ తల్లి మనకు సన్మార్గ దర్శిని. చెడు నుండి రక్షించే ఆపద్బాంధవి. సకల విజయాలకు సంపదలకు మూలస్థానం ఆ జగన్మాతయే.

ఆదిశక్తిని ఆదర్శంగా తీసుకుందాం! సనాతన ధర్మాన్ని పరిరక్షిద్దాం! స్త్రీ శక్తికి ప్రతీక అయిన ఆ తల్లి శుంభ నిశుంభులను అణిచి మహిషాసురుని అంతమొందించి లోకాలను ఎలా పరిరక్షించిందో, అలాగే ఈ సమాజంలో మనకు ఎదురయ్యే రాక్షస ప్రవృత్తుల నుండి మనల్ని మనం రక్షించుకుందాం! దుర్వ్యసనాలను నాశనం చేద్దాం! మనలోని మన చుట్టూ ఉన్న దుర్గుణాలను నశింపజేద్దాం! స్త్రీ అంటేనే శక్తి స్వరూపిణి. స్త్రీ మూర్తిలో అమ్మ ఉంది. ఆ అమ్మే జ్ఞానం. ఆ అమ్మే శక్తి. ఆ అమ్మే అన్నపూర్ణ. ఆ అమ్మే దుర్గాదేవి. ఆ అమ్మే మహిషాసురమర్ధిని. ఆకలి వేస్తే అన్నం పెడుతుంది. అన్యాయం చేస్తే ప్రాణం తీస్తుంది. అని ప్రతి ఒక్కరు గుర్తించేలా చేస్తుంది. అమృతత్వాన్ని, అమ్మ అవతారాలను, అమ్మరూపాలను తెలియజేసే ఈ ఆశ్వయుజ పాడ్యమి మొదలు నవమి వరకు అమ్మ ఆరాధన వల్ల కలిగే సకారాత్మక శక్తిని ఆ శక్తి ప్రకృతిలో మమేకమై పరాశక్తిగా ఆరాధించే శుభతత్వాన్ని స్వీకరిద్దాం! ఆ దుర్గామాతను ఆదర్శంగా తీసుకొని ఆస్ఫూర్తితో దారిద్ర్యాన్ని దుఃఖాన్ని తరిమికొడుదాం! దుర్భిక్షాన్ని దుర్వ్యసనాలను నాశనం చేద్దాం! అన్యాయం అత్యాచార అధర్మ అసురీ ప్రవృత్తులను నశింపజేసి ఆ తల్లి స్ఫూర్తితో మనం అన్యాయాన్ని ఎదిరిద్దాం! అత్యాచారాలను అరికడదాం! అధర్మాన్ని దునుమాడుదాం! అసురీ భావాలను అంతం చేద్దాం! మన ఆడుబిడ్డల్ని దుర్గలుగా తీర్చిదిద్దాం! ఆ పరాశక్తిని భక్తితో కొలుద్దాం! అమ్మను అమ్మ శక్తిని ఆదర్శంగా స్వీకరిద్దాం! సనాతన హైందవ ధర్మాన్ని పరిరక్షిద్దాం! అందుకు మనం అందరం కంకణ బద్ధుల మవుదాం!



చౌదూరి నరసింహారావు
ప్రవచన కర్త, ఆధ్యాత్మిక విశ్లేషకులు

## విజయవంతంగా ముగిసిన సంగోష్ఠి

సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 28: ప్రిన్సిపాల్స్ కొలోక్వియం–2025 పేరిట హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ పాఠశాల ప్రిన్సిపాల్స్ శిఖరాగ్ర సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది. పాఠశాల విద్య యొక్క భవిష్యత్తును తిరిగి ఊహించుకోవడానికి ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నాయకులు, ఆలోచనాపరులను గీతం ఒకచోటకు చేర్చింది. ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ (పీఎస్ పీఏ) సహకారంతో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల సంగోష్ఠిలో పాల్గొనేందుకు గాను దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ, ఐబీ, జాతీయ పాఠశాలలకు చెందిన 150 మంది ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.రెండవ రోజు డాక్టర్ బి.ఎస్.ఎన్. మూర్తి తన స్వాగతపన్యాసంలో తొలి రోజు కార్యకలాపాల సారాంశాన్ని వివరించారు. రోజంతా విధాన ఆవిష్కరణ, సాంస్కృతికంగా సంబంధిత విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ–విద్యా సహకారం, సమ్మిళిత పాఠశాల విద్య, వ్యవస్థాపకత, శ్రేయస్సు, స్థిరత్వం వంటి విభిన్న అంశాలపై లోతైన అవగాహన ఏర్పరిచేలా చర్చలు



జరిగాయి.మగధ చక్రవర్తి చంద్రగుప్త మౌర్య ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ఉపాధ్యాయుల పరివర్తన శక్తిని ప్రముఖ విద్యావేత్త అశోక్ పాండే కొనియాడారు. ప్రతి విద్యార్థిలోని దైవిక సామర్థ్యాన్ని గుర్తించాలని కోరారు. విద్యావేత్తలకు నిరంతరం నైపుణ్యం పెంచుకోవడం యొక్క ప్రాముఖ్యతను తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీకాంత్ సిన్హా నొక్కి చెప్పారు. పరిశ్రమ ధోరణులు, సహజ బలాలతో విద్యార్థుల ఆసక్తులను సమలేఖనం చేయడం అనే మూడు కోణాల విధానాన్ని వివరించారు. విద్యార్థులు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్నారని నిర్ధారించుకోవడానికి కమ్యూనికేషన్, విమర్శనాత్మక ఆలోచన, డిజిటల్ అక్షరాస్యతపై దృష్టి పెట్టాలని సిన్హా పిలుపునిచ్చారు. విద్యా నిపుణులు ఐదు ముఖ్యమైన లక్షణాలైన విశ్వాసం, నిబద్ధత, కరుణ, మర్యాద, సృజనాత్మకతలతో పాటు ఎల్లప్పుడు చెరగని చిరునవ్వు చెరగని మోముతో ఉండాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సీనియర్ శిక్షకుడు అరవింద్ రాఘవేంద్రన్ సూచించారు. సరైన సమయంలో సరైన ఆలోచనను కలిగి ఉండే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఎల్లప్పుడూ ఎవరిపై వారు, దేవునిపై, ప్రకృతిపై విశ్వాసం కలిగి ఉండాలని, అలాంటి నమ్మకం ఎల్లప్పుడూ వారికి అనుకూలంగా పనిచేస్తుందని చెప్పారు.భారత్ ఎడ్యుకేషనల్ ట్రస్టు వ్యవస్థాపకుడు–ముఖ్య కార్యనిర్వహణాధికారి రాఘవ కృష్ణ, ఫార్మా నిపుణుడు ఎస్.ఆర్. పార్థసారథి, యునిసెఫ్ విద్యా నిపుణుడు శేషగిరిరావు, టి–హబ్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సీనియర్ శిక్షకుడు అరవింద్ రాఘవేంద్రన్, ఇంగ్లాండులోని సెయింట్ మైఖేల్ అబ్బే స్కూల్ వ్యవస్థాపక ప్రధానోపాధ్యాయుడు రాబ్ ఫోర్డ్, డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర డైరెక్టర్ ఫరీదా తంపాల్ డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్తదితరులు ఆయా అంశాలపై తమ అనుభవం, అవగాహనలను పంచుకున్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా కూడా ప్రసంగించారు. పాఠశాల నుంచి శ్రామికశక్తి వరకు: సంస్థలు, విద్యావేత్తల నుంచి ఏమి ఆశిస్తారు అనే అంశంపై ప్యానెల్ చర్చను ఏర్పాటు చేశారు. ఇందులో మోనింట్రా హెల్త్ కేర్ సహ వ్యవస్థాపకురాలు అపర్ణ, అభయ స్కూల్ ప్రిన్సిపాల్ అమిత్ ఖాన్, శిక్షార్థ్ ట్రస్టు పరిశోధనా–అభివృద్ధి విభాగాధిపతి పవన్ దేశ్ ముఖ్, తెలుగు సినీ పరిశ్రమ డైరెక్టర్ నంద కిషోర్ పాల్గొని, తమ అభిప్రాయాలను వెల్లడించగా, ఈ చర్చను టీసీఎస్ హైదరాబాద్ ప్రాంతీయ అధినేత (ఆర్ఎంజీ) అన్షికా సింగ్ సమన్వయం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసినందుకు గుర్తుగా, ఇందులో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులందరికీ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.

# అంగన్వాడి, ఆశా ల సమస్యల పరిష్కారానికి కృషి

## బతుకమ్మ అంటేనే మహిళల పండుగ

ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28 (భారత శక్తి) : రాష్ట్రంలోని అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్ల సమస్యలను విడతలవారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని, బతుకమ్మ పండుగ మహిళలకు ఎంతో గొప్పదని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.

శనివారం జిల్లా కేంద్రం లోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు అదనపు కలెక్టర్ సి.హెచ్.మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి మంత్రి ఏకరూప దుస్తులను (యూనిఫామ్) పంపిణీ చేశారు.









అంతకు ముందు గిరిజన భవన్ లో ములుగు, మల్లంపల్లి మండలాలకు చెందిన అర్హులైనలబ్ధిదా రులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలలను మూసివేసే అవకాశం ఉందని ప్రచారంలో నిజం లేదని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అదనంగా పాఠశాలలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారని వివరించారు. నూతన పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా కారుణ్య నియామకాలు చేపట్టడానికి సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని, అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తూ పిల్లలకు మంచి పౌష్టికాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి సిబ్బంది తమ స్వంత పిల్లలు లాగానే చూసుకోవాలని, ఏకరూప దుస్తులు అందని సిబ్బందికి త్వరలో అందజేయడం జరుగుతుందని అన్నారు.

ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాల సభ్యులు విజయవంతంగా పలు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారని అన్నారు. సోలార్ ప్లాంట్లు, ఆటోలు, వాహనాలు, బస్సుల కొనుగోలు కోసం బడ్డీలేని రుణాలను అందజేస్తు న్నామని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. ప్రతి మహిళా సంఘంలో చేరి ప్రభుత్వం అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘం అంటే భరోసా అని, తోటి సభ్యులు కష్టసుఖాల్లో తోడుంటారని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు పది మందికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదిగాయని అన్నారు.

ములుగు నియోజకవర్గంలో రేషన్ ఇప్పటికే అర్హులను గుర్తించి పదివేల కు పైగా రేషన్ కార్డులను పంపిణీ చేశామని, నూతన కార్డులను పంపిణీ చేయడమే కాకుండా వారికి సన్న బియ్యం అందిస్తున్నామని, రాష్ట్రంలోని పేదలందరికీ 200 యూనిట్ల ఉచిత కరెంటు అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రభుత్వానికి అండగా నిలవాలని సీతక్క కోరారు.

## పటాన్చెరులో శ్రీ వెంకటేశ్వర థియేటర్ పునఃప్రారంభం

సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 28: సంగారెడ్డి జిల్లా పటాన్చేరులో 1977లో నిర్మించబడిన శ్రీ వెంకటేశ్వర థియేటర్ ఆధునికరణ పూర్తి చేసుకుని, ఆధునిక సౌకర్యాలతో నేడు కొత్త రూపంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఆధునిక సౌకర్యాలతో థియేటర్ ప్రేక్షకులకు అద్భుతమైన సినీ అనుభవాన్ని అందించ డానికి సిద్ధంగా ఉంది. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మాజీ జడ్పిటిసి జైపాల్ శు భారంభం చేయగా, ప్రత్యేక అతిథిగా మాదిరి పృథ్విరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు



ప్రాంతంలో ప్రజలకు వినోదం, సాంస్కృతిక అభివృద్ధి కలగజేయడంలో థియేటర్ పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతాప్ గౌడ్ , ప్రవీణ్ , రాజ్ గోపాల్ , కెపీఎం, మల్లేష్ , లక్ష్మణ్ , సన్నీ, శ్రీనివాస్ అంబరీష్, తదితరులు పాల్గొన్నారు.

## మాతృభూమి సేవ కోసమే ఆర్ఎస్ఎస్ గీకూరి శ్రీనివాస్

కరీంనగర్, సెప్టెంబర్ 28(భారత శక్తి):భారతదేశాన్ని ఆర్ఎస్ఎస్ మాతృభూమిగా భావిస్తుందని , ఈ భూమి సేవకోసమే వందేళ్లుగా నిరంతరం పనిచేస్తుందని జిల్లా ప్రచార ప్రముక్ గీకూరి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం తిమ్మాపూర్ ఖండ విజయదశమి ఉత్సవము మహాత్మ నగర్ లో గల శ్రీ తపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జరిగింది. ఈ ఉత్సవానికి హాజరైన ఆయన మాట్లాడుతూ సంఘం ప్రారంభించి ఈ విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతుందన్నారు. డాక్టర్ హెగ్డేవార్ 16 మంది బాలలతో నాగపూర్ కేంద్రంగా ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ నేడు దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. దేశంలోని అన్ని జిల్లాలు , మండలాలు, గ్రామాలలో ఆర్ఎస్ఎస్



శాఖలు కొనసాగుతున్నాయని , కోట్లాదిమంది స్వయం సేవకులు నిరంతరం సమాజ , దేశసేవ కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ వంద సంవత్సరములలో భాగంగా పంచ పరివర్తన్ దేశానికి ఎంతో అవసరమని ఆర్ఎస్ఎస్ భావిస్తుందన్నారు. అందులో భాగంగా సామాజిక సమరసత, ప్రకృతి పర్యావరణ, కుటుంబ ప్రబోధన్, పౌర విధులు, స్వదేశీ లను వివరించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ శతాబ్ది ఉత్సవంలో భాగంగా స్వయం సేవకులు తమ తమ ప్రాంతాలలో పంచ పరివర్ధన్ కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతున్నారని తెలిపారు. అనంతరం ఆధ్యాత్మిక గురూజీ , శ్రీ గోకులం గోశాల వ్యవస్థాపకులు రాకాడి మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా ఆయుధ పూజ,అందరికీ "షమ్మీ బంగారం" అందించారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవహ్ ఆవుల కుమార్, ఖండ శరీరక్ ప్రముఖ్, కొయ్యడ రవిచంద్ర, ఖండ వ్యవస్థ ప్రముఖ్ కొంటు సంపత్, ఖండ సేవా ప్రముఖ్ గాజుల అజయ్, రావుల సత్యనారాయణ,మురళి,తిమ్మాపూర్ ఉపమండలం ప్రముఖ్ కన్నం సాయి కృష్ణ , స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న సంస్కృతుల నాగరికతల మధ్య అవగాహన సారథి పర్యాటక రంగం

(సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా )

మానవుడు ఉరుకుల పరుగుల జీవితంలో సతమౌతున్న హైటెక్ యుగంలో తీరిక లేక పోటీ పోలికల చక్రభంథములో (ఒత్తిడి విషవలయంలో )చిక్కుకున్న ఆధునిక మానవునికి మానసిక ఉల్లాసం కలిగించి విశ్రాంతిగా జీవితం హుషారుగా ఆనందంగా గడుపడానికి ఉత్పాదక సామర్థ్యాన్ని పెంపొందించు కోవడానికి పర్యాటక రంగం దోహధపడుతుది.

పర్యాటక రంగం ప్రపంచ వ్యాప్తంగా శీఘ్రంగా విస్తరిస్తుంది.

ప్రపంచీకరణ 'కార్పొరేటీకరణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృధి చెందడం వల్ల టూరిజం బహుముఖంగా విస్తరిస్తుంది. సమకాలీన సమాజంలో చోటు చేసుకుంటున్న పలు మార్పులు పరిస్థితులు ఒత్తిడి నుండి ఉపశమనం పొందటానికి,' విముక్తి కోసం అన%శీ%దం కోసం కుటుంబ సభ్యులతో స్నేహితులతో ప్రకృతి సందర్శన నూతన ప్రదేశాలను చారిత్రిక కట్టడాలను సందర్శించడం అత్యంత ఆదరణ పొందింది.

వేసవి సెలవుల్లో విద్యార్థులు చారిత్రిక కట్టడాలు ప్రకృతి అందాలు చూడడానికి నూతన ప్రదేశాలకు విజ్ఞాన విహార యాత్రలకు వెళుతుంటారు.

**పర్యాటక రంగం బి ప్రాధాన్యత**

ప్రపంచాన్ని ఒకచోట చేర్చే సామర్థ్యం పర్యాటక రంగానికి వుంది. అంతర్జాతీయ రంగములో ఈ రంగం ప్రమేయం అనేక అంశాలలో సానుకూల వృధిని పెంపొందిస్తుంది. దేశ ఆర్థికాభివృద్ధి' ఉపాధి కల్పనలో టూరిజం ప్రధాన పాత్ర పోషిస్తుంది.ప్రపంచ దేశాల మధ్య శాంతి 'సామరస్యం' భౌగోళిక సమగ్రత ' సౌభ్రాతత్వాన్ని 'మెరుగైన దౌత్య సంబంధాలను బలోపేతం చేయడానికి పర్యాటక రంగం బహుముఖ పాత్ర పోషిస్తుంది. సంస్కృతి చరిత్ర విషయములో పర్యాటకరంగాన్ని పోతాహించడం కంటె సంరక్షణ చర్యల మీద ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి.

**పర్యాటక రంగం బిఆర్థికాభివృధి**

అభివృధి చెందిన' అభివృద్ధి చెందుతున్న దేశాలలో పర్యాటక రంగం శీఘ్రంగా విస్తరిస్తుంది. మంచి రాబడులతో పర్యటక రంగం రోజు రోజుకు అభివృధి చెందుతూ "పరిశ్రమగా "వర్ధిల్లుతుంది.మన దేశములో పర్యాటక రంగం గణనీయమైన ప్రగతిని సాధించింది . స్వదేశీ' విదేశీ పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడములో పర్యాటక రంగం బహుముఖ పాత్ర పోషిస్తుంది. దేశములో శీఘ్రంగా విస్తరిస్తున్న సేవా రంగములో పర్యాటక రంగం ప్రథమ స్థానం దక్కించుకోవడం గమనార్హం. పర్యాటకరంగం వివిధ దేశాల సంస్కృతులు 'నాగరికతలు ఆచారాలు 'సంప్రదాయాలు 'శీతోష్ణం స్థితుల మధ్య అవగాహన కు సయోధ్యకు పర్యాటక సౌభ్రాతృత్వ సారథిగా పనిచేస్తూంది. ఆర్థిక వ్యవస్థలో ఆదాయాన్ని సమకూరుస్తూ దేశ ఆర్థికాభివృద్ధి సాధనలో టూరిజం కీలక పాత్రను పోషిస్తుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పర్యాటకరంగం సుస్థిరాభివృద్ధి సాధనలో చోదక శక్తిగా పనిచేస్తుంది. (కీలక పాత్ర పోషిస్తుంది.)

కరోనా వల్ల ఆర్థిక వ్యవస్థ కొంత తిరోగమించినప్పటికి టూరిజం ప్రపంచదేశాల " జిడిపికి" ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. ఎంతో మందికి ప్రత్యక్షంగా 'పరోక్షంగా ఉపాధి కల్పిస్తుంది .పట్టణ 'గ్రామీణ ప్రాంతాల మధ్య అసమానతలు తొలగించడానికి గ్రామీణ ప్రాంతాలలో టూరిజం దోహదపడుతుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు ఉపాధి కల్పనకు గ్రామీణ పర్యాటక రంగం తొడుపడుతుంది. ప్రభుత్వం పర్యాటక రంగానికి "ఎగుమతుల పరిశ్రమ ప్రతిపత్తి " స్థాయిని కలిపించింది. మౌలిక వసతులు పెద్ద స్థాయిలో సమకూర్చడం వల్ల 2020 లో వార్షిక దేశస్థూల జాతీయ ఉత్పత్తి లో పర్యాటక రంగం వాటా 7 శాతం పైగా పెరిగింది.8.5 లక్షల కొట్ల వాట కలిగి ఉందని అంచనాలు తెలుపుతున్నాయి. భౌగోళిక పర్యాటక రంగం మనిషికి ప్రకృతికి మధ్య విభిన్న సంస్కృతులు విభిన్న సృజనాత్మకతకు మధ్య సమన్వయాన్ని సాదిస్తు మానవ జాతి ఔన్నత్యాన్ని చరిత్రను మానవుని శాస్త్ర సాంకేతిక నైపుణ్యాన్ని ' అవగాహన చేసుకోవడానికి పర్యాటక రంగం దోహదపడుతుంది. విభిన్న ప్రదేశాలు పర్యావరణం ప్రకృతి ప్రజల సంస్కృతి భాష ఆహారపు అలవాట్లు వస్త్రధారణ వంటి విషయాలలో ఉన్న వైవిధ్యాన్ని అవగాహన చేసుకోవడానికి ఆయా దేశాల సాంస్కృతిక ' నాగరికత 'చారిత్రిక విషయాలను అందరికీ తెలియచేస్తుంది .ఈ నేపధ్యంలో లిప్రతి యేటా సెప్టెంబర్ 27 న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని అన్ని దేశాలలో నిర్వహిస్తారు.లిపర్యాటక రంగం వల్ల రాజకీయ 'సాంఘిక 'ఆర్థిక సాంస్కృతిక 'అంశాలపై పడే ప్రభావాల మీద సదస్సులు చర్చలు సమావేశాలు నిర్వహిస్తారు. ఈ రంగం ఆర్థిక వ్యవస్థ మీద చూపే ప్రభావం గురించి చర్చిస్తారు .

2025 సం" థీమ్ పర్యాటకం మరియు స్థిరమైన పరివర్తన (Tourisam for inclusive Growth) పర్యాటక ఆవిష్కరణలు దృష్టి అనే లిథీమ్‌లి తో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

**పర్యాటక రంగంబి కోవిడ్ ప్రభావం**

కోవిడ్ బి19 ప్రపంచ వ్యాప్తంగా ప్రతి వ్యవస్థ మీద ప్రభావం చూపింది. నిరుద్యోగం పేదరికం రాజ్యమేలటం వల్ల అనేక కుటుంబాలు విచ్చిన్నమైనాయి.

**అసంఘటిత రంగం కుదేలైంది.**

అసంగటిత రంగం కుదేలై నిరుద్యోగం పెరిగింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గొడ్డలి పెట్టుగా పరిణమించింది . కోవిడ్ మహమ్మారి కారణంగా దేశాల మధ్య రాకపోకలు వర్తక 'వాణిజ్య వ్యాపార 'కార్యకలాపాలు నిలిచిపోయినాయి. పర్యాటక రంగం ఎక్కువగా దెబ్బతిన్నది.

పర్యాటక రంగాన్ని పూర్వ స్థితికి తేవడానికి థీమ్ ను %ఖచీ% ప్రతిపాదించింది.ప్రపంచ దేశాలు పర్యాటక రంగాన్ని పునరుద్దరించి ప్రగతి పథంలో ముందుకు కొనసాగించడానికి అవకాశాలు కలిపించాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది.

**పెరిగిన విదేశీ పర్యాటకులు**

ఇటీవల భారతదేశ ప్రభుత్వం "ఇన్ క్రిటిబుల్ ఇండియా "ప్రచారంలో మన దేశం పట్ల ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి పెరిగింది.విదేశీ పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగింది.6 వేల సంవత్సరాల మనదేశ నాగరికత విభిన్న సంస్కృతులు 'ఆచారాలు సంప్రదాయాలు' కళారూపాలు' వైవిధ్యభరితమైన 'జీవనవిధానాలు' సహజ సంపద
నదులు' జలపాతాలు ' సెలయేర్లు
సహజ వనరులు మనదేశ ప్రజల ఆచార 'వ్యవహారాలు 'విశ్వాసాలు
అలవాట్లు' పండుగలు 'కళలు సాహిత్యం 'సంగీతం 'నృత్యారీతులు ' ప్రాచీన శిల్ప సంపద ' విగ్రహాలు 'వీధులు నోరూరించే వంటకాలు' ప్రకృతి సౌందర్యాలు 'సాంస్కృతిక ఆస్తులు మన నాగరికత విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది.

"శారీరక దారుఢ్యం బలపరచడానికి మానసిక వికాసానికి 'సాంస్కృతిక రంగ వికాసానికి సాహితీ రంగ అభివృద్ధికి ఆధ్యాత్మిక ' ధార్మిక భావనలు పెంపొందించదానికి పర్యాటక రంగం ఒక చక్కని వేదిక అని కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగం పాలసీలో" పెరుకొన్నది.

ఆధునిక కాలములో పర్యాటక రంగం అభివృధి చెందడం వల్ల దేశాల మధ్య టూరిస్టులు సంఖ్య గణనీయంగా పెరిగింది.

మనదేశంలో 'యోగ 'ఆయుర్వేదిక్ హొమియోపతి 'యూనాని మొన్నగు ప్రత్యామ్నాయ వైద్య విధానాలు అందుబాటులో ఉన్నాయి . ప్రపంచ వ్యాప్తంగా టూరిస్టులు వైద్య చికిత్స కోసంమన దేశానికి రావడం వల్ల వైద్య టూరిజం గణనీయంగా పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల నుండి పర్యాటకులు ఇక్కడికి వస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు మెరుగుపడడంవల్ల గ్రామీణ ప్రాంతాలలో పర్యాటక ప్రదేశాల సందర్శనకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరిగింది.

గ్రామీణ పర్యాటక రంగానికి జాతీయంగ' అంతర్జాతీయంగ గుర్తింపు వల్ల స్వదేశీ పర్యాటకులు సంవత్సరానికి 10 శాతం చొప్పున విదేశీ పర్యాటకులు 8 శాతం చొప్పున పెరుగుతున్నారు.

**పర్యాటక రంగంలో వెనకబాటు**

అధిక జనాభా కలిగిన దేశాలలో మనదేశం రెండో స్థానం. ప్రపంచ ఆర్థిక శక్తిలో మన దేశంది ఐదో స్థానం . పర్యాటకరంగంలో మాత్రం మొదటి 10 స్థానాలలో ఎక్కడ చోటు సంపాదించు కోలేదు. ప్రతి యేటా వచ్చిపోయే సందర్శకుల సంఖ్య ప్రాతిపదికన చూస్తే 2018న నాటికి మనదేశం 34 వ స్థానములో వుంది. 2017 లో ఏడాది 40 వ స్థానములో ఉండేది. పర్యాటక రంగం భారత్ లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

పర్యాటక రంగంలో మొదటి 10 స్థానాల్లో వున్న దేశాలు ఆదేశాలను సందర్శించిన పర్యాటకుల సంఖ్య వివరాలు ఇలా వున్నాయి.

పర్యాటకం లో టాప్ 10 దేశాలు
ఫ్రాన్స్ మొదటి స్థానం పర్యాటకుల సంఖ్య (8.9 కోట్లు)
స్పెయిన్ రెండవ స్థానం ( 8.3 కోట్లు పర్యాటకులు)
అమెరికా మూడవ స్థానం (8.0 కోట్లు)
చైనా నాల్గవ స్థానం(6.3 కోట్లు)
ఇటలీ 5. వ స్థానం (6.2 కోట్లు)
టర్కీ 6 వ స్థానం (4.6 కోట్లు)
మెక్సికో 7 వ స్థానం (4.1 కోట్లు)
జర్మనీ 8 వ స్థానం (3.9 కోట్లు)
థాయిలాండ్ 9 వ స్థానం (3.8 కోట్లు)
యునైటెడ్ కింగ్డమ్ 10 వ స్థానం (3.6కోట్లు)
పర్యాటకుల సంఖ్య నమోదు అయింది
( World టూరిజం ఆర్గనైజేషన్ బి2018 నివేదిక)

ఉపాధికి ఊతం ఇస్తున్న పర్యాటక రంగం

పర్యాటక రంగం ఆర్థికవ్యవస్థ పరిపుష్టికి తోడుపడుతుంది. చాలామంది ఉపాధికి ఊతమిస్తుంది. . భారత్ లోగత ఏడాది లెక్కల ప్రకారం పర్యాటక రంగం 4.26 కోట్ల మందికి ఉపాధి కల్పించింది. దేశ స్థూల జాతీయ ఉత్పత్తి లో9.2 శాతం మొత్తం పర్యాటక రంగం ద్వారానే సమకూరింది గత ఏడాది పర్యాటకరంగం ద్వారా రూ " 16 లక్షల కోట్ల ఆదాయం లభించింది. 2029 నాటికి ఈరంగం ఆదాయం రూ " 35 లక్షల కోట్లకు చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. స్వదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్వదేశీ విమానాల ప్రయాణాన్ని కొనసాగించడానికి " ఉదే దేశ్ కా ఆమ్ నాగరిక్( ఉఢాన్)
పథకాన్ని ప్రారంభిచింది.మనదేశ పర్యాటక రంగం ప్రస్తుతం 6.9 వార్షిక వృద్ధి రేటు నమోదు చేసుకున్నది.గత ఏడాది దాదాపు కోటి మంది విదేశీ పర్యాటకులు మనదేశాన్ని సందర్శించారు.

పర్యాటక రంగం అభివృద్ధికిప్రభుత్వ సమగ్ర చర్యలు చేపట్టాలి

1 ప్రభుత్వం పర్యాటక రంగం అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి

2) పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ప్రత్యేక రాయితీలు ప్రోత్సాహకాలు ప్రవేశపెట్టాలి

3) ప్రభుత్వ ప్రైవేట్ రంగాల భాగస్వామ్యంతో పెట్టుబడులను ఆహ్వానిస్తూ పలు రాయితీలు ప్రోత్సాహకాలు ప్రవేశపెట్టాలి.

4)గ్రామీణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచాలి. ప్రాచీన దేవాలయాలు 'ప్రాచీన శిల్ప కళా సంపద గల చారిత్రిక కట్టడాలను పునరుద్దరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలి.దేవాదాయ శాఖ గ్రామదేవతల ఆలయాలను రక్షించాలి. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనములో వున్న మాన్యాలు బుములను అన్యాక్రాంతం కాకుండా చట్ట పరమైన రక్షణ చర్యలు చేపట్టాలి.

5) గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజల సంస్కృతిని చేతివృతులను రక్షించాలి .వారి జీవనవిధానం హస్త కళలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

6)గ్రామీణ ప్రాంతాల ప్రజలను వ్యవసాయ టూరిజం 'కల్చరల్ టూరిజం' పర్యావరణ టూరిజం వన్యప్రాణి టూరిజం 'సాహస టూరిజం' జియోటూరిజం హెరిటేజ్ టూరిజం .వైద్య టూరిజం
మతపరమైన టూరిజం లో భాగస్వాములను చెయ్యాలి. జియోపార్కులను .జలపాతాలు సరస్సులు అభివృధి పరచాలి.

7)వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు దేవాలయాలను కలుపుతూ టూరులు ఏర్పాటు చెయ్యాలి.

8)టూరిస్టులకు వసతి భోజన సౌకర్యాలు అందుబాటులోకి తేవాలి.

9)పర్యావరణాని కి హాని కలగకుండా
సామాజిక వాతావరణం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

10)పర్యాటక రంగంతో ప్రత్యక్షంగా పరోక్షంగా అనుబంధం కలిగిన వారందరిలోను సాంఘిక సామాజిక చైతన్యం కలిగించాలి. 11)పర్యాటక రంగం అనేది ఉపాధి కల్పనకు సాంఘీక ,'సామరస్యానికి 'దారిద్ర్య నిర్మూలనకు దోహదపడే అంశం పర్యాటకం దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరుస్తుంది. పర్యావరణాన్ని మెరుగుపరుస్తుంది. 12) రోడ్లు రవాణా హొటల్స్ 'క్యాటరింగ్ 'హస్తకళల రంగాలలో నాణ్యతను వ్యాపార స్థాయిని పెంచుతుంది.13)దేశ ఆర్థికాభివృద్ధిలో ఉపాధి కల్పన లో మారుమూల ప్రాంతాల అభివృద్ధికి పర్యాటక రంగం చోదక శక్తిగా పనిచేస్తుంది.

14)సమాజములో పర్యావరణ పరిరక్షణ కొరకు పౌరసమాజం ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు సామాజిక సాంస్కృతిక సంస్థలు ఉమ్మడిగా ఉద్యమించాలి.

15)స్వచబారత్..పచ్చదనం,' పరిశుభ్రత పాటించడం ద్వార పర్యాటక రంగం లో ప్రగతి సాధ్యమౌతుంది.

16)దేశములో పర్యాటక ప్రదేశాలలో మౌలిక వసతులకల్పనకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి.

17)కళాశాల విశ్వవిద్యాలయాల స్థాయిలో లిపర్యాటక శాస్త్రాన్ని పాఠ్యాంశంగాలి చేర్చి యువతకు ఉపాధి అవకాశాలు కలిగించాలి .

ఆధునిక టెక్నాలజీ



డిజిటల్ టెక్నాలజీ ని ఉపయోగించి
స్వదేశీ విదేశీ .పర్యాటకులను విశేషంగా ఆకర్షించదానికి సమగ్రమైన పర్యాటక రంగ అభివృద్ధికి సమగ్రమైన అభివృధి వ్యూహాన్ని రూపొందించి సమగ్ర వృది కోసం పర్యాటకం అన్న థీమ్ అమలుకు తగినకార్యాచరణ ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు రావాలి.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
నాష్వెల్లి ' టెన్నెసి ( యు ఎస్ ఎ)
9440245771

# గరుడవాహన రోజున తిరుపతి పట్టణంలో ట్రాఫిక్ మళ్ళింపు

తిరుపతిజిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28(భారత శక్తి ): గరుడ వాహన సేవ సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండటం వల్ల తిరుపతి నగరంలో ట్రాఫిక్ డైవర్షన్లు అమల్లోకి వస్తాయి.

. RTC రవాణా సౌకర్యం %–% తిరుపతి నుండి తిరుమల వరకు %ూాా=ుజ% మరియు TTD ప్రత్యేక బస్సులు నిరంతరం నడపబడతాయి. భక్తులు వీటినే వినియోగించాలి.

. అలిపిరి – కపిలతీర్థం మార్గం – భక్తుల రాకపోకల కోసం ప్రత్యేకంగా ఉంచబడింది. ప్రైవేట్ వాహనాలకు పరిమితులు ఉంటాయి.

. RTC బస్ స్టాండ్ – అలిపిరి రోడ్ – వాహన రాకపోకలకు కేటాయించిన మార్గాలు మాత్రమే ఉపయోగించాలి. భక్తులు RTC బస్సులు/TTD వాహనాలను వినియోగించాలి.

. ప్రైవేట్ వాహనాలు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలోనే నిలిపి ఉంచాలి. రోడ్ల పక్కన, అనధికారిక ప్రదేశాలలో వాహనాలు నిలపరాదు.

. వీధి వ్యాపారులు – ప్రధాన రహదారులపై వ్యాపారానికి అనుమతి లేదు. ట్రాఫిక్ ప్రవాహం సజావుగా ఉండేందుకు సహకరించాలి.

. అత్యవసర వాహనాలు – అంబులెన్స్, ఫైర్ సర్వీస్, పోలీస్ వాహనాలకు మాత్రమే ప్రాధాన్యత మార్గాలు ఖాళీగా ఉంచబడతాయి.

. ప్రత్యేక బోర్డులు, మైక్ ప్రకటనలు – ట్రాఫిక్ మార్పులు, డైవర్షన్లకు సంబంధించిన సమాచారాన్ని తప్పనిసరిగా పాటించాలి.

భక్తులందరూ పోలీస్ శాఖ, TTD సిబ్బంది, వాలంటీర్లకు సహకరించి భద్రతగా, ప్రశాంతంగా గరుడ వాహన సేవ దర్శించుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేస్తున్నారు.

– గరుడవాహన రోజున తిరుపతి పట్టణంలో పార్కింగ్ ఏర్పాట్లు (పార్కింగ్ ప్రదేశాల కొరకు QR కోడ్ ను ఉపయోగించుకోవాలి)

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవముల సందర్భంగా, గరుడ సేవకు తిరుపతి వస్తున్న భక్తులు వారి వాహనాలను కింది సూచించిన పార్కింగ్ ప్రదేశాలలో నిలపవలసిందిగా తిరుపతి పోలీసు శాఖ విజ్ఞప్తి.

ద్విచక్ర వాహనాలు: శనివారం (27.09.2025) రాత్రి 9 గంటల నుండి ఆదివారం (29.09.2025) ఉదయం 6 గంటల వరకు అలిపిరి ఘాట్ రోడ్లలో అనుమతి లేదు.

. కడప, శ్రీకాళహస్తి వైపు నుండి వచ్చే వాహనాలకు ఇస్కాన్ గ్రౌండ్, నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్, భారతీయ విద్యాభవన్ గ్రౌండ్ లలో టూ వీలర్ మరియు ఫోర్ వీలర్ పార్కింగ్ సదుపాయం కలదు.

. చిత్తూరు, పీలేరు మరియు ఇతర జిల్లాల నుండి వచ్చే టూరిస్టు వాహనాలు, టెంపో ట్రావెల్స్ వాహనాలకు దేవలోక్ ప్రాంగణంలో పార్కింగ్ సౌకర్యం ఉంది.

. మదనపల్లి, చిత్తూరు నుండి వచ్చే వాహనాలకు భారతీయ విద్యాభవన్, నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్, ఇస్కాన్ టెంపుల్ గ్రౌండ్ లలో ఫోర్ వీలర్ పార్కింగ్ సదుపాయం కలదు.

. గరుడ సేవకు టూ వీలర్లలో వచ్చే యాత్రికులకు అలిపిరి బాలాజీ లింక్ బస్టాండ్ వద్ద టూ వీలర్ పార్కింగ్ సదుపాయం కలదు.

. కరకంబాడి వైపు నుండి వచ్చే వాహనాలకు ఎస్.వి. ఇంజినీరింగ్ కాలేజ్ వద్ద కట్–ఆఫ్ పార్కింగ్ ఏర్పాటు చేయబడింది.6. మదనపల్లి, చిత్తూరు వైపు నుండి వచ్చే వాహనాలకు వకులమాత ఆలయం, చెర్లోపల్లి వద్ద పార్కింగ్ సదుపాయం కలదు.. పుత్తూరు వైపు నుండి వచ్చే వాహనాలకు మ్యాంగో మార్కెట్ నందు పార్కింగ్ సదుపాయం కలదు.. ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి ఏమనగా ు చిత్తూరు, మదనపల్లి వైపు నుండి తిరుపతి లోపలికి వచ్చే RTC బస్సులు ఇకపై కాలూరు క్రాస్ మీదుగా, ఆర్.సి.పురం మీదుగా, తనపల్లి - గరుడ ఫ్లై ఓవర్ గుండా బస్ స్టాండుక్కు మళ్లించబడతాయి.. తిరుమలకు RTC బస్సుల ద్వారా ప్రయాణించే యాత్రికులు, నంది సర్కిల్ మరియు గరుడ సర్కిల్ మార్గం గుండా యథాప్రకారం తిరుమల వెళ్తారు. పై పార్కింగ్ ప్రాంతాలలో తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే త్రాగు నీరు, భోజనం, టాయిలెట్స్ సదుపాయాలు మరియు తిరుపతి నుండి తిరుమలకు చేసుకోవడానికి 24/7 RTC బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడమైనది.

# పోరుమామిళ్ల 50 పడకల ప్రభుత్వాసుపత్రి పై దృష్టి సారిస్తారా...?

- ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ ఎక్కడ ...?
- గర్భవతులకు తప్పని కార్పొరేటు ఆసుపత్రుల తిప్పలు
- పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన సీపీఐ బృందం



పోరుమామిళ్ల,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 28: పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రిలో గైనకాలజిస్ట్, ఈఎన్టీ డాక్టర్, మత్తు డాక్టర్, ఎక్సేరా తీసే డాక్టర్, దంత వైద్యులు లేకపోవడంతో రోగులకు సరైన వైద్యం అందలేదని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శిపిడుగు మస్తాన్, మండలకార్యదర్శిరవికు మార్, మండల సహాయ కార్యదర్శి కేశవలు మండి పడ్డారు. శుక్రవారం పోరుమామిళ్ల పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ తన బృందం తో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలో 50పడకలు పరిశీలించగా బెడ్లన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. చంటిపిల్లల్ని ఉంచే ఇంకు బేటర్లలో ఒక్క చంటి బిడ్డను ఒకగంటైనా ఉంచిన దాఖలాలు లేవని చెప్పవచ్చన్నారు. ఆసుపత్రిలో13 మందివైద్యులు ఉండి రోగులకు చికిత్సలు అందించాల్సి ఉంది. కానీ ఇక్కడ 5 మంది వైద్యులను నియమించారు.కేవలం ముగ్గురు డాక్టర్లు విధుల్లో ఉండి సేవలు అందిస్తున్నారు.ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభలి జనాలు భయాందోళనకు గురవు తున్నారన్నారు. ఇక్కడ ఉండాల్సిన వైద్యులు లేకపోవడంతో ఉన్న వైద్యులు సరైన వైద్యం అందించ లేకపోతు న్నారన్నారు. ఏమాత్రం చిన్న రక్తగాయాలు జరిగినా, ప్రమాదం జరిగిన, ప్రసవ నొప్పులతో వచ్చినా ఇక్కడి వైద్యులు కడప, ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రులకు 108 అంబులెన్స్ కు రెపర్ చేసి ఎక్కించడమే గాని, చికిత్సలు అందించేందుకు వెనకాడుతున్నారన్నారు. వైద్య సిబ్బంది రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయన్నారు. గతంలో ఇక్కడ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగి మంచి పేరు ఆసుపత్రికి ఉండేదన్నారు.ఆయాసం వచ్చినా వెంటనే కడపకు పొమ్మనే చెబుతా రు గాని వైద్య చికిత్సలు చేయరన్నారు.మేము అన్నిసేవలు చేస్తున్నామని అందరికి చెబుతున్నారు తప్ప సేవలు కనిపించడం లేదన్నారు.ఆసుపత్రి ఆవరణ సరిగా నిర్వహణ లేదన్నారు. కాలు విరిగిన,చెయ్యి బెనికి నా ఎక్సేరే తీసేవారు లేకపోవడంతో ప్రైవేటు సెంటర్లలోకి వెళ్లి తీయించు కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దంత వైద్యులు ఎక్కడ కనిపించడం లేదు. ఈవిషయం పై డాక్టర్ నాగలక్ష్మి,డాక్టర్ రవిలను అడిగితే వారు గైనకాలజిస్ట్ ప్రసూతి సెలవుల్లో వెళ్లడంతో ఇక్కడ గైనకాల జిస్ట్ డాక్టర్ లేరన్నారు. దీని కారణంగా ఇక్కడ ఆపరేషన్లు చేయక పోవ డంతో బెడ్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఏమి అడిగినా వైద్యులు లేరని చెబుతారు గాని,సమస్యలపై మాత్రం దాటవేస్తున్నారన్నారు. రాత్రిపూట ఇక్కడే విధుల్లో ఉండి సేవలు అందిస్తున్నామని చెబుతారు అయితే జిల్లా ఆసుపత్రులకు పంపుతారని అడిగితే మాకు మించిన కేసులు వస్తే పంపుతామంటున్నారన్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వైద్యులను నియమించి ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీరయ్యసఫా, చాంద్బాషా, షాహిదా,విశ్వాసమ్మ, గురమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**– మంత్రి దామోదర్ రాజనర్సింహా**

**సంగారెడ్డి లో ఏటీసీ సెంటర్ను ప్రారంభించిన మంత్రి**



సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 28 : రాష్ట్రంలో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో హైదరాబాద్ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమం సంగారెడ్డి %×ు×% ప్రాంగణంలో ఏర్పాటు చేసిన %ూుజ% కేంద్రం ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేకంగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని యువకుల్లో నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అన్ని జిల్లాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభిస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం సంగారెడ్డి లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... మన పిల్లలు పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడం అత్యవసరమని ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక నైపుణ్యం ఉంటుందని దాన్ని గుర్తించి దిశా నిర్దేశ్యం చేస్తే భవిష్యత్తులో ఆ పిల్లలు ధైర్యంగా స్వయంకృషితో ఎదగగలరు అని మంత్రి అన్నారు. అందుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థులు, యువకుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నది అన్నారు. సంగారెడ్డి ఐటిఐ సుమారు పది ఎకరాల విస్తీర్ణంలో 1963లో ప్రారంభించబడిందన్నారు. 63 సంవత్సరాల చరిత్ర కలిగిన ఐటిఐగా సంగారెడ్డి ఐటిఐ గుర్తింపు పొందిందని అన్నారు. ఈ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందిన ఎంతోమంది బిహెచ్ఇఎల్, ఓడిఎఫ్, బీడీఎల్ లాంటి జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు పొందారన్నారు. ప్రస్తుతం ఐటిఐ తో ఉపాధి అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని ఐటిఐ తో పాటు ,ఇతర నైపుణ్యాలలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ పై శిక్షణ అందిస్తే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి అన్న ఉద్దేశంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. అందులో భాగంగా జిల్లాలో మూడు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి, పటాన్చెరు, హత్నూర ఐటిఐ లలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో ఏటిసి కేంద్రం ఏర్పాటుకు సుమారు 40 కోట్ల రూపాయలను అధునాతన పరికరాలకు కొనుగోలు కోసం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సహాయకారంతో ప్రభుత్వం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా సాంకేతిక రంగంలో శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలన్నట్లు తెలిపారు రాబోయే రోజుల్లో ఈ కేంద్రాలు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను నేర్పి పోటీ ప్రపంచంలో విజయవంతంగా ఉపాధి పొందేందుకు సహాయపడతాయి అన్నారు. కేవలం అబ్బాయిలకే కాకుండా అమ్మాయిలకు కూడా స్ఫూర్తి స్ఫూర్తి పొందాలని అన్నారు . జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ు విద్యార్థులు ఈ సెంటర్ ద్వారా కొత్త టెక్నాలజీలను నేర్చుకొని భవిష్యత్తులో స్వయంకృషితో ధైర్యంగా ముందుకు వెళ్తారన్న విశ్వాసాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య వ్యక్తం చేశారు. ట్రైనింగ్ కేంద్రంలో ఫ్యూచర్ జాబ్స్‌కు కావాల్సిన కొత్త టెక్నాలజీలు , స్కిల్స్ పై శిక్షణ అందిస్తున్నారు. గతంలో అడ్మిషన్ల లో సీట్లు నింపడం కష్టమయ్యేది , ఈసారి 172 సీట్లు ఓపెన్ చేసినందున 380 మంది కొత్త అడ్మిషన్స్ పూర్తి అయ్యాయి.ఇప్పుడు ఏటీసీ లో శిక్షణ పొందుతున్న ప్రతి విద్యార్థికి భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు . విద్యార్థులు కళాశాలకు 100% హాజరు కావడానికి కృషి చేయాలని, విద్యార్థులు తమ సందేహాలను ఉపాధ్యాయుల నుండి స్పష్టంగా తెలుసుకుని, సహజంగా ఆచరించాలని సూచించారు. మన జిల్లాలో 4 వేలకు కి పైగా ఇండస్ట్రీస్ ఉన్నందున, ఈ ట్రైనింగ్ ద్వారా విద్యార్థులు ఆ ఇండస్ట్రీస్‌లో ప్లేస్‌మెంట్స్ పొందే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు . – – – టీజీఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను అమలుచేస్తుందని తెలిపారు . ప్రభుత్వం వచ్చిన తర్వాత 35 వేల ఉద్యోగాలు కల్పించడం గర్వకారణమని ఆమె తెలిపారు .రాష్ట్రంలో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం గర్వించదగ్గ విషయం అని చెప్పారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, జహీరాబాద్ నిమ్స్‌లో స్థానికులకు ప్రత్యేక అవకాశం కల్పించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని టీజీఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , ఆత్మ కమిటీ చైర్మన్ రాంరెడ్డి , అదనపు లేబర్ కమిషనర్ గంగాధర్ , ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు .

# భారీ వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్





సంగారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి )సెప్టెంబర్ 28: సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామ శివారులో భారీ వరద ఉద్రిక్తతకు రహదారి కొట్టుకుపోయింది. సదాశివపేట, టేకులపల్లి, అనంతసాగర్ మోమిన్ పేట్ వైపు రాకపోకలు నిలిచాయి.

విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సైదాపూర్ శివారులోని రహదారి స్థానిక నాయకులతో కలసి ప్రస్తుత పరిస్థిని పరిశీలించారు.యుద్ధ ప్రాతిపదికన కొట్టుకుపోయిన రోడ్డు మరమ్మతులు చేయాలని కొండాపూర్ ఎమ్మార్వో అశోక్ కు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశించారు. సైదాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు అప్రవ ుత్తంగా ఉండాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు. వాతావరణ శాఖ తీవ్ర వర్షాలు ఉంటాయని హెచ్చరించిన ప్రభుత్వం అప్రవ త్తంగా లేదు.ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించాలని తెలిపారు. నిర్లక్ష్యం చేయకుండా, సైదాపూర్ గ్రామ శివారులో కొట్టుకుపోయిన రోడ్డును ప్రజలను ఇబ్బందులు లేకుండా వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలి. 40 ఎకరాల్లో పంట నష్టంపైఎమ్మెల్యేను కలసిన రైతులు సైదాపూర్ గ్రామ శివారులోని రోడ్డు కొట్టుకుపోవడంతో చుట్టుపక్కల ఉన్న 40 ఎకరాలు వరి ,పత్తి పంటలు నష్టపోయాయని ఎమ్మెల్యే దృష్టికీ తీసుకొచ్చారు.పంట నష్టపోయిన రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారికి ధైర్యాన్ని చెప్పారు.

# ఏటీసీలతో ఆదునాతన సాంకేతిక విద్య

వేములవాడ, సెప్టెంబర్ 28 (భారత శక్తి) : అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ) ద్వారా నిరుద్యోగ యువతకు అధునాతన సాంకేతిక విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.



రాజన్న సిరిసిల్ల తంగళ్ళపల్లి మండలం మండెపల్లి లోని ఏటీసీని ప్రభుత్వ విప్ ఆది, సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నూతన పరికరాల ద్వారా అధునాతన సాంకేతిక విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏటీసీలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని వృత్తి విద్యలో నైపుణ్యత సాధించి ఉపాధి పొందాలని సూచించారు. అనంతరం ఏటీసీ సెంటర్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది ని ప్రిన్సిపల్ సంపతి కవిత, ఎటిసి స్టాఫ్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సత్కరించి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ కె.రవి, ఏటిఓ ఎ.శ్రీనివాస్ సూపర్డెంట్ మోహన్ సింగ్, అరవింద్,అనిల్, సంధ్య, ప్రశాంత్,వంగల నాగరాజ్ లు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



సంగారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి )సెప్టెంబర్ 28: బతుకమ్మ పండుగను పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ , వ్యవసాయ శాఖ ,ఉద్యానవన శాఖ , పట్టణాభివృద్ధి సంస్థ ,మత్య శాఖ ల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ ,మాధురి , డి ఏ ఓ శివప్రసాద్ , ఈ డి, ఎస్సీ కార్పోరేషన్ రామాచారి , అదనపు డి ఆర్ డి ఓ సూర్యారావు , తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఈ ఉత్సవాల్లో వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మూసీ నదిని పర్యాటక' ఆర్థిక 'ఉపాధి కేంద్రంగా అభివృద్ధి చేయాలి

(సెప్టెంబర్ 28 ప్రపంచ నదీ దినోత్సవం సందర్భంగా) హైదరాబాద్ నగరం మధ్యలోంచి వెళ్ళే మూసీనది సుందరీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కన్సల్టెంట్ల నుండి బిడ్లను సైతం ఆహ్వానిస్తుంది. మూసీ సుందరీకరణ నగర అభివృద్ధికి దోహదప డుతుందని సామాజిక ' ఆర్థిక వేత్తలు విశ్వసిస్తున్నారు. ఇందుకోసం మూసీ నది కారిడార్ వెంట రోడ్ కమ్ మెట్రో రైల్ నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయించింది.దీని వల్ల ఈ ప్రాంత ప్రజలకు ప్రజా రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి.

మూసీ నదీ పునర్జీవనం

మూసీ నది పరీ వాహక ప్రాంత అభివృద్ధికి తాజాగాతెలంగాణ నూతన ప్రభుత్వం అడుగులు వేయడం వల్ల మూసీ నది పునరుజ్జీవన ప్రక్రియ ఊపందుకుంది.

మూసీ పరిసరాలను లండన్ థీమ్స్ రివర్ ఫ్రంట్ తరహా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు సంకల్పించడం అభినంద నీయం.మూసీనది అభివృద్ధి సహజవనరుల 'మానవ వనరుల వికాసానికి దోహదపడే చర్యగా అభివర్ణించ వచ్చు.

**స్వతంత్ర ప్రతిపత్తితో ప్రత్యేక సంస్థ ఏర్పాటు**

మూసీ నది పునర్జీవన ప్రక్రియలో ప్రభుత్వ ' పెట్టుబడులను ఆకర్షిం చేందుకు ప్రభుత్వం మూసీ అభివృద్ధి పాలనానిర్వహణకు స్వతంత్ర ప్రతిపత్తితో ప్రత్యేక పాలనా విభాగాన్ని ఏర్పాటు చేయాలి.

లిఆదునిక డిజిటల్ సాంకేతికత బిసుందరీకరణలి

ప్రజా భాగస్వామ్యంతో మూసీ సుందరీకరణ జరగాలి. ఆదునిక డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మూసీ నది సహజత్వాన్ని రక్షించాలి. మూసీ వెంబడి ప్రకృతి పర్యావరణ రక్షణ ఉద్యాన వనాలు 'ఆహ్లాదాన్ని ఇచ్చే పార్కులు పిల్లలకు ప్రత్యేకంగా జల క్రీడలు' ఆట ప్రదేశాలు' పౌరులకు రిక్రియేషన్ కేంద్రాలు 'వాకింగ్ జాగింగ్' సైక్లింగ్' ట్రాక్స్ ' బోటింగ్ సౌకర్యం మెట్రోలో 25 కిలోమీటర్ల వరకు భూమార్గం నిర్మాణం 'ఆహ్లాదాన్ని వినోదాన్ని అందించే కేంద్రాలను 9 వేలకోట్ల రూ"ల అంచనాతో పనులు చేపట్టనుంది. మూసీ పరిసర ప్రాంతాల్లో వ్యాపార 'వాణిజ్య కేంద్రాలుఏర్పడుతాయి. ప్రత్యక్ష' పరోక్ష 'ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయి.యువత పనుల్లో నిమగ్నం కావడం వల్ల హింసాత్మక కార్యక్రమాలు తగ్గుతాయి. శాంతి యుత వాతవరణం నెలకొంటుంది. షాపింగ్ మాల్స్' హెూటల్స్ రెస్టారెంట్స్ 'వ్యాపార' వాణిజ్య కేంద్రాలు ఏర్పడతాయి. ఉద్యమిత్వ నైపుణ్యాలు మెరుగు పడతాయి. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పారిశ్రామిక అభివృద్ధికి పాటుపడం వల్ల నిరు

ద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయి.

**పర్యాటకంబి ప్రయాణం**

మూసి వెంట రహదారిని అభివృద్ధి పరచడం.మెట్రోతో పాటు నదీ గర్భంలో ఎల్లవేళలా నీరు ఉండేలా చేసి బోట్ ప్రయాణాన్ని నగరవాసులకు అందుబాటు లోకి తీసుకురావాలనే ప్రణాళికల రూపకల్పన జరగడం శుభ సూచకం. కృష్ణ' గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించి అక్కడి నుంచి మూసీ లోకి నీటిని వదిలి శుభ్రం చేస్తారు.

పర్యాటక.బోటింగ్ తో పాటు రావణాను ప్రోత్సాహిస్తారు.ఒక ఒడ్డు నుంచి మరో ఒడ్డుకు బోటులో రాకపోకలు సాగించవచ్చు.

మూసీ చారిత్రిక సాంస్కృతిక ప్రదేశాలు

మూసీ వెంబడి మూసీకి ఆనుకొని ఉన్న చారిత్రిక ప్రదేశాలను చార్మినార్' తారామతి' బారదారి మొన్నగు చారిత్రిక సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలను కలుపుతూ పర్యటక వలయాన్ని రూపొందిస్తే పర్యాటకులను ఆకర్షించే అవకాశం వుంటుంది.

**మూసీ ప్రక్షాళన**

అక్రమ నిర్మాణాలతో కుంచించుకు పోయి మూసీ మురుగు కాలువగా మారింది.

మూసిలో పడేసే వ్యర్థాలతో అధిక శాతం విషపూరిత రసాయనాలు వుండడం వల్ల వీటిని శుద్ధి చేయడం పెద్ద సవాల్ గా పరిణమించింది. కాల కుట విషంలా మారిన మూసీ నదిని సమూలంగా ప్రక్షాళన చేయాలి. విషపూరిత పారిశ్రామిక వ్యర్థాలు కలపకుండా కఠిన చట్టాలు అమలు చేయాలి. అధునాతన "సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్" ఏర్పాటు చేయాలి. అభివృద్ధి చెందిన దేశాలు వాడుతున్న పరిజ్ఞానాన్ని పరిశీలించాలి.

**మూసీ కాలుష్యం**

మూసీ నది కాలుష్యంతో జల జీవాలు అంతరించి పోయాయి. పశు సంపద క్రమేపీ కనుమరు గవుతుంది .మూసి నది నీళ్లు తాగిన పశువులకు సూడి నిలువక వట్టి పోతున్నాయి.

పశువులను సాకలేక పాడి రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు.

లిదోమలకు ఆలవాలం దెబ్బతింటున్న ప్రజారోగ్యంలి

మూసీ దోమలకు నిలయంగా మారి కాలుష్యం పెరిగి ప్రజా రోగ్యం దెబ్బతింటుంది. బిల్డింగ్ నిర్మాణాల వ్యర్థ పదార్థాలను మూసీలో వదలడం వల్ల నీరు ప్రవహించకుండ అడ్డుకుంటుంది.

**రాజకీయాలకు అతీతంగా మూసీ నది అభివృద్ధి**

రాజకీయాలకు అతీతంగా మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఆక్రమణలు తొలిగించి సహజ ప్రవాహ మార్గాన్ని పునరు ద్ధరించాలి. మూసీ అభివృద్ధిలో బాగంగా మూసీ నదికి ఆనుకొని ఉన్న చారిత్రిక ప్రదేశాలను దేవాలయాలు దెబ్బతినకుండా చూడాలి. మూసీ నదిలోకి మురుగు నీరు రాకుండా ప్రత్యేక కాలువ నిర్మాణం జరగాలి. శుద్ధ జలం పారే విధంగా నిర్మాణాలు చేపట్టాలి. మూసీ ఎగువ ప్రాంతాల నుండి మంచి నీరు మూసిలోకి వచ్చేట్లు అనుసంధాన ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలి. మూసీ అభివృద్ధిలో వృక్ష జాతులు 'జీవ వైవిధ్యానికి నష్టం కలుగ కుండ ప్రాజెక్టులు రూపొందించాలి.ఆరోగ్యానికి హాని కలిగించే విష రసాయ నాలు తగ్గించాలి. ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు యుద్ధ ప్రాతిపదికన నడుం బిగిస్తైనే రాబోయే తరాలకు మేలు చేసిన వారమౌతాం.

మూసీ నదీ పరివాహక ప్రాంతంలో నివాసం వుండే నివాసితులు ' అసోసియేషన్స్ ను మూసీ ప్రక్షాళనలో



భాగస్వాములను చేయాలి.

ప్రభుత్వం సమగ్ర పట్టణ ప్రణాళికల రూపకల్పనతో మూసీనదినిహైదరాబాద్ ప్రజలకు మంచి నీటిని అందించే నదిగా తీర్చిదిద్దాలి.

# "బతుకమ్మ"

మహిళల ఐక్యత
సాధికారతకు ప్రతిభింభం

బతుకమ్మ మహిళ శక్తికి
సామాజిక ఐక్యతకు
మహిళా సాధికారితకు
ప్రతిబింబం తెలంగాణ
సంస్కృతికి నిలువెత్తు
రూపం

తెలంగాణలో పురుడు
పోసుకున్న బతుకమ్మ
పండుగవేడుకలు దేశం
ఎల్లలు దాటి నేడు
విశ్వ వ్యాప్తమై
వెలుగొందుతుంది

బతుకమ్మ వేడుకల్లో
మాతృదేవతను
గౌరవిస్తారుజి

ఈ పండుగలో మహిళలు
పార్వతీ దేవిని ఆరాధిస్తారు
తంగేడు గునుగు చామంతి
తామర బంతి పూలతో
బతుకమ్మను పేరుస్తారు
ప్రకృతిని ఆరాధిస్తారు

ఊరేగింపుతో బతుకమ్మను
తీసుకెళ్ళి చెరువులో
నిమజ్జనం చేస్తారు
మహిళలు బృందాలుగా
ఏర్పడి పాటలు పాడుతూ
నృత్యాలు చేస్తూ ఆనందంగా
పండుగను జరుపుకుంటారు

బతుకమ్మ మహిళా లోకం
ఐక్యతకు సంతోషానికి



బతుకమ్మ పండుగ
స్త్రీత్వాన్ని సూచిస్తుంది

బతుకమ్మ పంటల పండుగ
వ్యవసాయ పంటల
దిగుబడికి కృతజ్ఞతగా
బతుకమ్మ పండుగ
జరుపుతారుజి
బతుకమ్మ వేడుకల్ని
సబ్బండ వర్గాలు సందడితో
సంతోషంగాఆనందంగా
ఉల్లాసంగా ఉత్సాహంగా
జరుపుకుంటారు
బతుకమ్మ పండుగ
వేడుకలతో కులాల
ఐక్యత సామాజిక
సమత మమత
మానవీయత
వెల్లివిరుస్తుంది

సామాజిక సమరసత
సాంస్కృతిక ఐక్యతకు
ప్రతిబింబంగా నిలుస్తుంది
పండుగలు పర్వదినాలు
ఘనంగా జరపాలి
సంస్కృతి రక్షణే
సమాజ కర్తవ్యం కావాలి

(సెప్టెంబర్ 28 టెన్నేసి తెలుగు
సమితి నిర్వహించిన బతుకమ్మ
పండుగ వేడులకు హాజరైన
సందర్భంగా రాసిన కవిత)

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ
ఎకనామిక్ ఫోరం
నాష్వెల్ టెన్నేసి
యు ఎస్ ఏ

# ఇన్‌ల్యాండ్ స్పీడ్ పోస్ట్ (డాక్యుమెంట్) టారిఫ్‌లో మార్పు, కొత్త ఫీచర్లను ప్రకటించిన పోస్టల్ శాఖ

విజయవాడ, సెప్టెంబర్ 28 (భారత శక్తి ప్రతినిధి): దేశవ్యాప్తంగా లేఖలు,పార్శిళ్లను వేగవంతంగా, విశ్వసనీయమైన పద్ధతిలో డెలివరీ చేసేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ 1986 ఆగస్టు 1న స్పీడ్ పోస్ట్‌ను ప్రవేశపెట్టింది.ఇండియా పోస్ట్ ఆధునీకరణ ప్రయత్నాలలో భాగంగా ప్రారంభించబడిన ఈ సేవ,సమయానికి అనుగుణంగా, సమర్ధవంతంగా మరియు సురక్షితంగా మెయిల్ డెలివరీని అందించేందుకు రూపొందించబడింది. సంవత్సరాలుగా, స్పీడ్ పోస్ట్ దేశంలోని అత్యంత ప్రజాదరణ పొందిన, విశ్వసనీయమైన మెయిల్ సేవల్లో ఒకటిగా ఎదిగి, ప్రైవేట్ కొరియర్ కంపెనీలకు గట్టి పోటీనిస్తోంది.ప్రారంభం నుండి, మారుతున్న వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా స్పీడ్ పోస్ట్ నిరంతరం అభివృద్ధి చెందుతూ వస్తోంది. దేశంలో అత్యంత విశ్వసనీయ డెలివరీ సేవగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేయడా నికి, భద్రతను, విశ్వసనీయతను మరియు వినియోగదారు సౌలభ్యాన్ని పెంచే లక్ష్యంతో కింది కొత్త ఫీచర్‌లతో ఇప్పుడు దీనిని అప్‌గ్రేడ్ చేయబడింది.
ఓటీపీ–ఆధారిత సురక్షిత డెలివరీ
ఆన్‌లైన్ చెల్లింపు (పేమెంట్) సదుపాయం
ఎస్ఎంఎస్– ఆధారిత డెలివరీ నోటిఫికేషన్‌లు అందుబాటులో ఆన్‌లైన్ బుకింగ్ సేవలు రియల్–టైమ్ డెలివరీ అప్‌డేట్‌లు వినియోగదారుల కోసం రిజిస్ట్రేషన్ సదుపాయం ఇన్‌ల్యాండ్ స్పీడ్ పోస్ట్ టారిఫ్‌ను చివరిసారిగా అక్టోబర్ 2012లో సవరించారు.కొనసాగుతున్న అభివృద్ధిని కొనసాగించడానికి, పెరుగుతున్న నిర్వహణ ఖర్చులను భరించడానికి మరియు కొత్త ఆవిష్కరణలలో పెట్టుబడి పెట్టడానికి, స్పీడ్ పోస్ట్ (డాక్యుమెంట్స్) టారిఫ్‌ను ఇప్పుడు హేతుబద్ధంగా సవరించారు. సవరించిన టారిఫ్ అక్టోబర్ 1, 2025 నుండి అమలులోకి వస్తుంది.దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను 25.09.2025 నాటి గెజిట్ నోటిఫికేషన్ నెం. 4256 ద్వారా జారీ చేశారు.నవీకరించబడిన టారిఫ్ నిర్మాణం ఈ విధంగా ఉంది: Weight/Distance Local upto 200 Kms.
201 to 500 Kms.501 to 1000 Kms.1001 to 2000 Kms.Above 2000 Kms.Up to 50 grams 19,47,47,47,47,51 grams to 250 grams 24,59,63,68,72,77,251 grams to 500 grams 28,70,75,82,86,93, జిఎస్టీ అదనం రిజిస్ట్రేషన్ అనేది డాక్యుమెంట్లు మరియు పార్శిళ్లు రెండింటికీ వాల్యూ-యాడెడ్ సర్వీస్గా కూడా స్పీడ్ పోస్ట్ కింద అందుబాటులో ఉంది.దీని ద్వారా వినియోగదారులు ప్రత్యేకించి చిరునామాదారుకి మాత్రమే అందే సురక్షిత డెలివరీని పొందవచ్చు.ఇది విశ్వాసాన్ని, వేగాన్ని కలిపి అందించే విధంగా రూపొందించబడింది రిజిస్ట్రేషన్ అనే ఈ అదనపు విలువ కలిగిన సేవకు ఒక్కో స్పీడ్ పోస్ట్ ఐటమ్‌పై(డాక్యుమెంట్/పార్శిల్) నామమాత్రంగా 5/- ం వర్తించే జిఎస్టీ ను రుసుముగా వసూలు చేయబడుతుంది.ఈ రిజిస్ట్రేషన్ సేవ ద్వారా ఆర్టికల్ ను కేవలం చిరునామాదారుకి లేదా అతనిచే అధికారికంగా అనుమతించబడిన వ్యక్తికి మాత్రమే డెలివరీ చేయబడుతుంది. అదేవిధంగా,వన్-టైమ్ పాస్‌వర్డ్ ( ఓ టి పి )డెలివరీ అనే వాల్యూ-యాడెడ్ సర్వీస్‌కు కూడా ఒక్కో స్పీడ్ పోస్ట్ ఐటమ్‌పై (డాక్యుమెంట్/పార్శిల్) 5/- ం వర్తించే జిఎస్టీ చార్జిగా వర్తిస్తుంది. ఈ ఫీచర్ కింద, డెలివరీ సిబ్బందితో పంచుకున్న ఓటీపీని విజయవంతంగా ధృవీకరించిన తర్వాత మాత్రమే ఆర్టికల్ ను చిరునామాదారుకి అందజేయబడుతుంది విద్యార్థు లకు స్పీడ్ పోస్ట్ సేవలు మరింత అందుబాటులో ఉండేలా



చేయడానికి స్పీడ్ పోస్ట్ టారిఫ్‌పై 10శాతం తగ్గింపును ప్రవేశపెట్టారు.దీంతో పాటు కొత్తగా బల్క్ సేవలను వినియోగించే కస్టమర్లకు 5 శాతం ప్రత్యేక తగ్గింపును కూడా ప్రవేశపెట్టారు.ఈ నూతన కార్యాచరణాలన్నీ మరింత సురక్షిత, పారదర్శకత మరియు సాంకేతికతతో కూడిన సేవా ప్రదాతగా ఎదగాలనే ఇండియా పోస్ట్ యొక్క నిరంతర ప్రయాణంలో భాగం.స్థిరమైన ఆవిష్కరణలను, విశ్వాసాన్ని పెంచే ఫీచర్లను ప్రవేశపెట్టడం ద్వారా, స్పీడ్ పోస్ట్ వినియోగదారుల మారుతున్న అవసరాలకు అనుగుణంగా మారుతూ, దేశంలో అత్యంత విశ్వసనీయమైన మరియు సరసమైన డెలివరీ భాగస్వామిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోందని విజయవాడ, చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్, మిస్. బి.పి. శ్రీదేవి తెలిపారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 28: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా ఉద్యమ కారులని, స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని,ఆయనను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. శనివారం సంగారెడ్డి జడ్పీ సమావేశమందిరంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ -స్వతంత్ర సమర యోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తన ఆస్తులు దానం చేసిన త్యాగశీలి అని చెప్పారు. ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలను అధికారికంగా జరపడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జడ్పీ సీఈఓ జానకి రెడ్డి , ప్రజా ప్రతినిధులు , జిల్లా పరిషత్ సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు.

# ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్ల జాబితా విడుదల

## కరీంనగర్ జడ్పీ చైర్మన్ స్థానం బలహీనవర్గాలకు కేటాయించారు

కరీంనగర్, సెప్టెంబర్ 28(భారత శక్తి):
రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9ప్రకారంగా స్థానిక సంస్థల ఎన్నికలు 42శాతం రిజర్వేషన్ల ఆధారంగా నిర్వహిస్తామని గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ప్రభుత్వ ఆదేశానుసారంగా కరీంనగర్ జిల్లా అధికారులు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు చేస్తూ జాబితాను విడుదల చేశారు. కరీంనగర్ జిల్లా 15 మండలాలు ఉండగా జడ్పీటీసీ స్థానాలకు గాను రామడుగు, సైదాపుర్, కరీంనగర్ రూరల్ ఎస్సీ, చొప్పదండి, శంకర పట్నం, ఇల్లంతకుంట, తిమ్మాపూర్, జమ్మికుంట, వీణవంక స్థానాలను బీసీ కేటాయించారు. అలాగే కొత్తపల్లి, గంగాధర, మానకొండూరు, చిగురుమామిడి, హుజూరాబాద్, గన్నేరువరం మండలాలను జనరల్ స్థానాలకు కేటాయించారు. అలాగే ఎంపీపీ స్థానాలకు మండలాల వారిగా రిజర్వేషన్లు జనరల్ కు కొత్తపల్లి, గంగాధర, మనకోడూరు, వీణవంక, హుజూరాబాద్, గన్నేరువరం స్థానాలు, బీసీ లకు రామడుగు, చిగురుమామిడి, చొప్పదండి, శంకరపట్నం, ఇల్లంతకుంట, జమ్మికుంట లకు కేటాయించారు. ఎస్సీ లకు కరీంనగర్ రూరల్, తిమ్మాపూర్, సైద్దాపూర్ మండలాలకు రిజర్వేషన్లు కేటాయిస్తూ జాబితాను ఆర్డీఓ మహేశ్వర్ విడుదల చేశారు.అనంతరం కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్థానం బీసీ కి కేటాయిస్తూ జాబితాను విడుదల చేశారు.

# భ్రూణ హత్యలు వద్దు ఆడపిల్లల ఆదరణే

భారతీయ కుటుంభాల్లో బాలికల కంటె బాలురకు ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి రాజ్యమేలుతుంది. కుటుంభంలోనే బాలుర బాలికల మధ్య వివక్ష చోటుచేసుకుంది. బాలుర బాలికల మధ్య సామాజిక ఆర్థిక అసమానతలు ఉన్నాయి. కుటుంభ సామాజిక' ఆర్థిక స్థతిగతులు కుమారుణ్ణి ఆస్తిగా కుమార్తెను బాధ్యతగా భావించే సాంప్రదాయం కొనసాగుతుంది. కుమార్తెను ఆర్థిక భారంగా బావించే సామాజిక పరిస్థితి బాలికల పాలిట శాపంగా మారిందని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. పుట్టబోయే బిడ్డ "ఆడశిశువు" అని తెలియగానే గుట్టు చప్పుడు కాకుండా గర్భస్రావానికి పాల్పడుతున్నారు.

**చట్టము ఉన్న ఫలితం సున్న**

1870 లో బ్రిటిష్ ప్రభుత్వం " ఆడశిశువు హత్యా నిరోధక చట్టం" తెచ్చినప్పటికి అమలుకు నోచుకోలేదు. 2020 లో ఐ'రా'స జనాభా నిధి సంస్థ విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం తల్లి కడుపులో పెరిగేది ఆడపిల్ల అని తెలిసిన మరు క్షణమే 4.58 కోట్ల మంది బాలికలు హత్యకు గురైనారని తెలిసింది.వాషింగ్టన్ కేంద్రంగా పని చేస్తున్న" ప్యూ రీసెర్చ్ సెంటర్" అధ్యయనం ప్రకారం 2009-2019 ఒక దశాబ్ద కాలంలో 90 లక్షల మంది పిల్లలుమరణించారని తెలిపింది. ఆడపిల్ల అంటే ఆడపిల్లనే అనే సంస్కృతి సమాజంలో నెలకొనడం బాలికల పాలిట శాపం గా పరిణమించింది. తల్లి గర్భంలో పెరుగుతున్నది ఆడ శిశువు అని తెలియగానే "భ్రూణ హత్యలకు" పాల్పడటం సర్వసాధారణమైంది.

**ఆడపిల్లలు నిర్లక్ష్యం**


కుటుంబం నుండే ఆడపిల్ల పెంపకంలో నిర్లక్ష్యానికి వివక్షతకు గురికావడం విచారకరం. కుటుంభం నుండి మొదలైన వివక్షత నిర్లక్ష్యం చిన్న చూపు బాలికల అభివృద్ధికి వారి సాంస్కృతిక 'సాంఘీక ' ఆర్థిక' సామాజిక వికాసానికి గొడ్డలిపెట్టుగా పరిణమించింది . సమస్యల విషవలయంలో చిక్కుకు పోయిన ఆడపిల్లలఅభివృద్ధి,
సంక్షేమంఆశించినమేరకుజరుగలేదు. ఆడపిల్లలను కించపరచడం సామాజిక రుగ్మతైంది. పేదరికం' నిరుద్యోగం 'నిరక్షరాస్యత ఆడబిడ్డను పోషించే స్థోమత లేక బడుగు బలహీన వర్గాలు గిరిజన 'కొండజాతి ప్రజలు అడ శిశువులను విక్రయిస్తున్నారు. కష్టపడి పెంచి చదువులు చదివించి నప్పటికి పెళ్ళి టైంలో వరుడికి కట్నం కానుకలు ఇవ్వాల్సి వస్తుంది.వరకట్న దురాచార రద్దు కోసం చేసిన చట్టాలు అమలు కావడం లేదు. పుట్ట పోయే బిడ్డ ఆడబిడ్డ అని తెలిస్తే గర్భ స్రావం చేసే వైద్య వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. పెళ్ళి టైంలో భారీ కట్నం కానుకలుఇవ్వలేమని .భార్యా భర్తల మధ్య గొడువలు అల్ప ఆదాయాలు ఆడ పిల్లను కనటానికి కుటుంబ సభ్యుల సపోర్ట్ లేకపోవడం. ప్రభుత్వం నుండి తగిన ప్రోత్సాహం లభించక పోవడం మొన్నగు కారణాలు ఆడ శిశువుల హత్యలను ఆపలేక పోతున్నాయి.
బాలికలపై మహిళల పై పాఠశాలల్లో పనిచేసే ప్రదేశాల్లో లైంగిక వేదింపులు
అత్యాచార ఘటనలు జరుగుతున్నాయి. మహిళల అక్రమ రవాణా మహిళపై దాడులుపెరుగుతున్నాయి. బాలికలకు భద్రత లేదు. ఇలాంటి స్థితి గమనించిన తల్లితండ్రులు ఆడపిల్లలను గర్భంలోనే తొలగించుకోవడానికిమొగ్గు చూపుతున్నారు.
మొబైల్ స్కానింగ్ సెంటర్స్ ద్వారా లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఆడశిశువు అని తేలగానే భారీ సంఖ్యలో అబార్షన్లు చేయించు కుంటున్నారు. కొడుకు కావాలని కోరుకునే తల్లి తండ్రులను లక్ష్యంగా చేసుకొని స్కానింగ్ సెంటర్స్ నిర్వాహకులు భారీగా డబ్బులుగుంజుతున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మన దేశములో ప్రతి 110 మంది బాలురకు కేవలం 100 మంది బాలికలే ఉన్నారని సర్వేల్లో తేలింది.
చట్టాలు విఫలం బాలికలకు విద్య వైద్యం ఆహారం చట్టబద్ధమైన హక్కు ఆరోగ్య సంరక్షణ,' సామాజిక 'భద్రత బాల్యవివాహాలు నుండి బాలికలకు విముక్తి కల్పించాలని ప్రవేశపెట్టిన అనేక చట్టాలు' పథకాలు ఆశించిన ఫలితాలు సాధించలేదు . సమస్యలే ఆడపిల్లల ఆస్తులుగా అవమానాలు నిర్లక్ష్యం అనారోగ్యం వేతన వివక్ష వారికి ఆభరణాలుగా పరిణమించాయి.

**రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం**

కేంద్ర ప్రభుత్వం 2015లో చేపట్టిన " "భేటీ బచావో బేటి పడావో' అనే పథకం ఆడపిల్లల అభివృద్ధికి వారి సాంఘిక ఆర్థిక వికాసం కోసం ప్రవేశ పెట్టిన పథకం రాష్ట్ర ప్రభుత్వాల అమలులో నిర్లక్ష్యం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదు. కేంద్ర మహిళా 'శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2015 ఏప్రిల్ నుండి జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడానికి నేషనల్ గర్ల్స్ డెవలప్ మెంట్ మిషన్ కార్యక్రమ రూపకల్పన జరిగింది.బాలికల సంరక్షణ కొరకు ఆడపిల్లలకు షరతులతో కూడిన ధనలక్ష్మి పథకం' కిశోరి శక్తి యోజన సుకన్య 'స్వమృద్ధి యోజన పౌష్టి ఆహార పథకం మొదలగు పలు పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుంది 1989వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల అంతర్జాతీయ ఒడంబడికను రూపొందించి సభ్య దేశాలలో ఆడపిల్లల సామాజిక ఆర్థిక సాంఘిక సాంస్కృతిక హక్కుల పరిరక్షణకు పూనుకున్నది.
స్త్రీల నిరక్షరాస్యత
జనాభాలో నేటికీ 20 కోట్ల మంది మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్నారు. వీరిని అక్షరాస్యులను చేసినప్పుడు మాత్రమే మహిళా సాధికారత సాధ్యమవుతుంది.
తగ్గుతున్న స్త్రీ పురుష నిష్పత్తి రోజురోజుకీ ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది. ఇలాగే కొనసాగితే చాలా సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది 2011లో స్త్రీ పురుష నిష్పత్తి ప్రతి 1000 మంది పురుషులకు 940 మంది స్త్రీలు ఉన్నారు. ఇందులో ఆరు సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలికలు ప్రతి వెయ్యి మంది బాలురకు 914 మంది మాత్రమే ఉన్నారు.
బాల్యవివాహాలు దేశంలో 26.5శాతం బలవంతపు బాల్య వివాహాలు జరుగు తున్నాయి.ప్రపంచంలో జరుగుతున్న 40 శాతం బాల్యవివాహాలు మన దేశంలో జరుగుతున్నాయని "యూనిసెఫ్ "వెల్లడించింది . మన దేశంలో 40 శాతం బలవంతపు బాల్య వివాహాలు పశ్చిమబెంగాల్లో చోటుచేసుకోవడంగమనార్హం.
భ్రూణహత్యలు
ఆడపిల్లను మైనస్ గా భావించి మగ శిశువును ప్లస్ గా పరిగణించే మానసిక స్థితి సమాజంలో నెలకొనడం వల్ల పుట్టుకతోనే ఆడపిల్లల భ్రూణహత్యాలకు బలై వివక్షతకుగురౌతున్నారు .
1970 వ దశాబ్దంలో మగ పిల్లవాడు పుట్టే వరకు ఆడ పిల్లలను కనే వారు.జనాభా పెరుగుదల సమస్యగా మారడంతో గర్భస్రావం ఒక పరిష్కారంగా ముందుకు తీసుకు వచ్చింది.1990 దశాబ్దంలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ విధానాలు అందుబాటులోకి రావడం వల్ల భ్రూణ హత్యలు ఎక్కువైనాయి. కేంద్ర ప్రభుత్వం గర్భస్థ శిశు లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం– 1994 లో ప్రవేశ పెట్టింది.2004 లో సవరించారు.ఐనప్పటికి గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. భ్రూణ హత్యలకు పాల్పడిన వారికి వారిని ప్రోత్సహించిన వారికి 50 వేల రూపాయల జరిమానా' జైలు శిక్ష విధించాలని నిబంధనలు పాటించకపోవడంశోచనీయం.
బాలికలు పేదరికం
బాలికలకు ఉన్నత విద్య సమస్యగా మారింది. నేటికీ 40 శాతం పైగా బాలికలు పదవ తరగతి కంటే ముందే బడి మానేస్తున్నారు బడి మానుకొని గ్రామాలలో వ్యవసాయ రంగంలో అసంఘటిత 'ప్రైవేట్ రంగంలో బాలకార్మికులుగా పనిచేస్తున్నారు. శ్రమ దోపిడీకి 'లైంగిక వివక్షతకు భిక్షాటనకు గురవుతూ తమ అమూల్యమైన బాల్య దశను పేదరికం 'ఆకలిచావులు అల్ప పౌష్టికాహారం అనారోగ్యానికి గురౌతున్నారని అనేక అధ్యయనాలల్లోతేలింది.
ప్రభుత్వం బాలికల సంరక్షణ చర్యలు బాలికల సమగ్ర వికాసానికి ' సంరక్షణకు అవసరమయ్యే విధానాలను అమలు చేయాలి.
బాలికల భద్రత '' లింగ నిష్పత్తి విద్య 'వైద్యం ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. బాలికలకు బాలురతో పాటు సమాన అవకాశాలు సమాన హక్కులు' స్వేచ్ఛ కల్పించాలి .
.బాలికల అభివృద్ధియే లక్ష్యంగా జాతీయ విద్యా విధానంలో పలు పథకాలు ప్రవేశపెట్టడం బాలికలకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడం సమాన విద్యావకాశాల సాధనకు" ప్రతేక నిధిని" కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమైనచర్య. బాలికల హక్కుల రక్షణ భద్రత పౌరసమాజం సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ఆడపిల్లలను మగపిల్లలతో పోటీ పడేట్లు ప్రోత్సహించాలి .అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలి . ఆడపిల్లల అభివృద్ధి దేశాభివృద్ధిగా భావించాలి. దేశ ప్రగతి పురోగతిలో ఆడపిల్లలు మానవ వనరులుగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేయాలి. బడుగు బలహీన వర్గాల్లో బాలికలకు ఉచిత విద్య వైద్యం అందించాలి. సమాజంలో మహిళాల పట్ల గౌరవంఆర్థికస్థాయి.సామాజిక హోదా పెంచాలి.
,బాలికల సంరక్షణ ప్రభుత్వం బాల్య వివాహాలు బాలికల అక్రమ రవాణా' అత్యాచారాలు లైంగిక వివక్ష మొదలగు సమస్యల నుండి ఆడ పిల్లలను సంరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి .పౌరసమాజం యువజన సంస్థలు 'మహిళా సంఘాలు 'స్వచ్ఛంద సంస్థలు ఆడపిల్లల సంరక్షణ, హక్కుల రక్షణకు పాటుపడాలి.
బాలికలు డిజిటల్ విద్య ప్రభుత్వం బాలికలకు డిజిటల్ విద్య టెక్నాలజీ ఆధునాతన సాంకేతిక ఉన్నత విద్య 'ఉపాధి దోహక విద్యను ఉచితంగా అందుబాటులోకి తేవాలి . బాలికలకు వృత్తి నైపుణ్య విద్యను అందించాలి . బాలికల సామాజిక' ఆర్థిక స్థాయి పెంచే పథకాలను అమలు చేయాలి .
మహిళా రిజర్వేషన్స్ కేంద్ర రాష్ట్ర 'ప్రభుత్వ 'ప్రైవేట్ రంగ ఉద్యోగ నియామకాల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వం మహిళా బిల్లును ప్రవేశ పెట్టి రాజకీయాలలో స్త్రీల వాటా పెంచాలి.

**మహిళా సాధికారిత**

ప్రభుత్వం మహిళా సాధికారిత సాధనకు ఉద్యమించాలి. శాస్త్ర సాంకేతిక 'పారిశ్రామిక 'వ్యవసాయ వ్యాపార 'వాణిజ్య 'రాజకీయ రంగాలలో మహిళా వికాసానికి ప్రభుత్వం పెద్ద పీట వెయ్యాలి .బాలికల కొరకు ప్రత్యేక పాఠశాలలు కళాశాలలు ఏర్పాటు చేసి ఇంటర్మీడియేట్ వరకు ఉచిత వొకేషనల్ విద్య అందించాలి. భ్రూణ హత్యలను నిరోధించే చట్టాలు అందుకు దారి తీసే పరిస్థితులపై పోరాడే చట్టాలను పటిష్టంగా అమలు పరచాలి.వరకట్న నిషేధ చట్టం1961 లైంగిక నేరాల నుండి ఆడ పిల్లలకు రక్షణ కల్పించే.చట్టం2012ను సమర్ధవంతంగా అమలు చేయాలి. మగ పిల్లల కోసం ఎదురుచూస్తున్న దంపతులను ఆశా కార్యకర్తలు అంగన్ వాడి కార్యకర్తలు గుర్తించి గర్భ స్రావం వల్ల కలిగే అనారోగ్యం నష్టాల పట్ల "కౌన్సెలింగ్ "ఇవ్వాలి. ప్రతి గ్రామంలో "గ్రామ సభ" తల్లుల సంఘాలు ' మహిళా సంక్షేమ చట్టాలు 'భ్రూణ హత్యలకు పాల్పడితే వేసే జరిమానాలు శిక్షల పట్ల చర్చలుజరపాలి .అవగాహన చైతన్యం కలిగించాలి.
ఆడపిల్లలను పుట్టనిద్దాం బతుకనిద్దాం చదువనిద్దాం ఎధుగనిద్దాం అన్న నినాదం విధానమైనప్పుడే బాలికల సంక్షేమం అభివృధి భద్రత సమగ్ర అభివృధి జరుగుతుంది . అమ్మాయి లేనిదే అవని లేదు .స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు. అందువల్ల ఆడపిల్లలను రక్షించుదాం. అమ్మాయిలను ఆదరిద్దాం. బాలికల భవితకు బంగారు బాటలు వేద్దాం .



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
9440245771

# పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ' మూవీ రివ్యూ




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' సినిమా మొదటగా విడుదలైంది. అయితే భారీ అది ఆశించిన స్థాయిలో ఆడలేదు. దాంతో పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన కార్యకర్తలంతా గ్యాంగ్ స్టర్ డ్రామా 'ఓజీ'మీదనే ఆశలు పెట్టుకున్నారు. ఓజెస్ గంభీర (పవన్ కళ్యాణ్) జపాన్ లో ఓ దాడి నుండి తప్పించుకుని యుక్తవయసులో ఇండియాకు షిప్ లో బయలుదేరతాడు. అందులో సత్యా దాదా (ప్రకాశ్ రాజ్)పై అటాక్ జరిగితే... ఓజీ రక్షిస్తాడు. దాంతో సత్యదాదా ఓజీని తనతో పాటు ముంబై తీసుకెళ్ళిపోతాడు. అక్కడ అండర్ వరల్డ్ డాన్ గా సత్యాదాదా పేరు తెచ్చుకుంటాడు. అతనికి కుడి భుజంగా ఓజీ నిలుస్తాడు. ఓ హార్బర్ ను బేస్ చేసుకుని సత్యదాదా తన సామ్రాజ్యాన్ని విస్తరింప చేస్తాడు. ఇద్దరు కొడుకులున్న సత్య దాదా ఓజీని తన మూడో కొడుకుగా భావిస్తుంటాడు. అయితే అనుకోని అవాంతరం కారణంగా సత్య దాదా కుటుంబాన్ని వీడి ఓజీ అజ్ఞాతంలోకి వెళ్ళిపోతాడు. అక్కడ డాక్టర్ కన్మణి (ప్రియాంక అరుల్ మోహన్) ని పెళ్ళి చేసుకుంటాడు. ఎప్పుడైతే ఓజీ ముంబైని విడిచి వెళ్ళిపోతాడో అప్పుడు సత్యాదాదా ఒకప్పటి స్నేహితుడైన పొలిటీషియన్ మిరాజ్ కర్ (తేజ్ సప్రూ) కొడుకులు జిమ్మీ (సుదేవ్ నాయర్), ఓమీ (ఇమ్రాన్ హష్మీ) అండర్ వరల్డ్ పై పట్టు బిగించే ప్రయత్నం చేస్తారు. ఈ సమయంలో కొడుకులిద్దరినీ పోగొట్టుకున్న సత్య దాదాకు ఓజీ అవసరం పడుతుంది. మరి సత్యా దాదా కోసం ఓజీ తిరిగి ముంబైకి వచ్చాడా? మిరాజ్ కర్ కొడుకులకు ఓజీ ఎలా బుద్ధి చెప్పాడు? ముంబై అండర్ వరల్డ్ ను ఒకప్పుడు గడగడలాడించిన ఓజీ అసలు ఎందుకు అజ్ఞాతం లోకి వెళ్ళాల్సి వచ్చింది? చేయని తప్పుకు ఓజీ తనకు తానే ఎందుకు శిక్ష వేసుకున్నాడు? దాని పర్యవసానం ఏమిటనేది? మిగతా కథ.

ముంబై అండర్ వరల్డ్ నేపథ్యంలో గడిచిన యాభై యేళ్ళలో వివిధ భాషల్లో ఎన్నో సినిమాలు వచ్చాయి. ఆ రకంగా చూస్తే 'ఓజీ' కోసం సుజీత్ రాసుకున్న కథేమీ కొత్తది కాదు. ఈ నేపథ్యంలో అనేక కథలు వచ్చాయి. అయితే... హీరో, విలన్ తో పాటు ఇతర పాత్రలకు సుజీత్ ఇచ్చిన ఎలివేషన్ గూస్ బంప్స్ తెప్పిస్తుంది. జపాన్ లో కథ మొదలు కావడంతో ఏదో కొత్త విషయాన్ని సుజీత్ చెప్పబోతున్నాడనే భావన ఆడియెన్స్ కు కలుగుతుంది. జపాన్ నుండి ముంబై మహా నగరానికి వచ్చిన తర్వాత సత్యదాదా నేర సామ్రాజ్యాన్ని ఓజీ విస్తరింప చేయడం, పేరరల్ గవర్నమెంట్ ను నడింపించే వరకూ అది వెళ్ళడం ఆసక్తికరంగా ఉంది. రొటీన్ అండర్ వరల్డ్ స్టోరీగా ఇది పైకి కనిపించినా... సుజీత్ తనదైన మార్క్ స్క్రీన్ ప్లే తో లేయర్స్ గా ఈ కథను నడిపిన తీరు ఆకట్టుకుంటుంది. సత్యా దాదా కుటుంబానికి ఓజీ దూరం కావడం, అజ్ఞాతంలో అతను గడిపిన జీవితం, భార్యతో అనుబంధం, కూతురు కోసం పరితపించే సన్నివేశాలు ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకుంటాయి. సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ సాగే బ్లడ్ షెడ్ ఒకింత అసహనానికి గురి చేసినా... షార్ప్ ఎడిటింగ్ కారణంగా అదేమంత పెద్ద అవరోధంగా అనిపించదు. 1993లో ముంబై నగరాన్ని కుదిపేసిన బాంబ్ బ్లాస్ట్ ఇన్సిడెంట్ ను జ్ఞప్తికి తెచ్చేలా ఈ కథను సుజీత్ రాసుకున్నాడు. క్యారెక్టర్స్ ఎలివేషన్స్ మీద పెట్టిన శ్రద్ధ సుజీత్ అండ్ టీమ్ స్టోరీ మీద పెట్టలేదని తెలిసిపోతోంది. కథ మరింత బలంగా ఉండి ఉంటే 'ఓజీ' రేంజ్ మరింత పెరిగి ఉండేదినటీనటుల విషయానికి వస్తే... పవన్ కళ్యాణ్ ఎంట్రీ కాస్త ఆలస్యంగా జరిగినా... స్టోరీలో మిక్స్ చేసిన విధానం ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటుంది. పవన్ కళ్యాణ్ తెర మీద కనిపించే ప్రతి సీన్ 'హై' లో ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. దాంతో ఫ్యాన్స్ కు పూనకాలు రావడం ఖాయం. నాన్ చాక్ తో పవన్ కళ్యాణ్ చేసే ఫస్ట్ ఫైట్ చూస్తే... కెరీర్ ప్రారంభంలో పవన్ చేసిన యాక్షన్ సీన్స్ గుర్తొస్తాయి. అలానే క్లయిమాక్స్ లో చేతిలోకి తీసుకునే ఆయుధానికి 'జానీ' పేరు పెట్టడం కూడా ఫాన్స్ కు గూస్ బంప్స్ తెప్పించేదే. ఈ సినిమాలో పవన్ తర్వాత ఖచ్చితంగా మాట్లాడాల్సింది శ్రియారెడ్డి గురించి. సత్యా దాదా కోడలిగా పౌరుషానికి ప్రతీక అన్నట్టుగా శ్రియారెడ్డి... గీత పాత్రను పోషించింది. అండర్ వరల్డ్ డాన్ పాత్రలు ప్రకాశ్ రాజుకు కొట్టినా పిండే అయినా... మరింత మెచ్యూరిటీతో దీన్ని పోషించారు. ఇమ్రాన్ హష్మీ స్క్రీన్ ప్రెజెన్స్ సూపర్. ఈ మధ్య వచ్చిన 'రజాకార్' మూవీలో సర్దార్ పటేల్ గా నటించిన తేజ్ సప్రూ ప్రధాన ప్రతినాయకుడిగా యాక్ట్ చేశారు. ప్రియాంక అరుల్ మోహన్ కు లిమిటెడ్ స్క్రీన్ స్పేస్ లభించినా... మెరుగైన నటన ప్రదర్శించింది. ఇతర ప్రధాన పాత్రలను సుదేవ్ నాయర్, అర్జున్ దాస్, అభిమన్యుసింగ్, 'కిక్' శ్యామ్, వెంకట్, హరీశ్ ఉత్తమన్, ఉపేంద్ర లిమాయే, శుభలేఖ సుధాకర్ తదితరులు పోషించారు. అజయ్ ఘోష్, జీవా, రాహుల్ రవీంద్రన్, సుహాస్, శ్రీకాంత్ అయ్యంగార్, సమ్మెట గాంధీ కూడా తెర మీద కనిపిస్తారు. జాకీష్రాఫ్ ఒకే ఒక్క సీన్ లో మెరుపులా మెరిశాడు. బేసికల్ గా ఓజీ సినిమాను నిలబెట్టింది నటీనటులే కాదు... చీఫ్ టెక్నీషియన్స్ కూడా. తమన్ ఎప్పటి లానే తన ఆర్. ఆర్.తో కట్టి పడేశాడు. పవన్ కళ్యాణ్ తో తను వర్క్ చేసిన 'వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో' సినిమాలకు మించి పోయేలా నేపథ్య సంగీతం అందించాడు. రవి కె చంద్రన్, మనోజ్ పరమహంస బెస్ట్ సినిమాటోగ్రఫీ అందించారు. నవీన్ నూలీ తన ఎడిటింగ్ తో మెస్మరైజ్ చేశాడు. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది. డీవీవీ దానయ్య ఖర్చుకు వెనకాడలేదనే విషయం ప్రతి ఫ్రేమ్ లో తెలుస్తోంది. సుజీత్ ఓ ఫ్యాన్ బోయ్ గా ఈ సినిమాను తీశాడనేది అర్థమౌతోంది. ఓపెనింగ్ నుండి ఎండింగ్ వరకూ నాన్ స్టాప్ గా సాగే యాక్షన్ సీన్స్ ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఏ మేరకు అలరిస్తాయో చెప్పలేం కానీ యాక్షన్ మూవీస్ ఇష్టపడే వారికి 'ఓజీ' దసరా డబుల్ ధమాకా అని చెప్పొచ్చు.

## ఏపీ అసెంబ్లీలో బాలయ్య వ్యాఖ్యలపై చిరంజీవి స్పందన..




ఏపీ అసెంబ్లీలో శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, నందమూరి బాలకృష్ణ తన పేరును ప్రస్తావిస్తూ మాట్లాడటంపై అగ్ర కథానాయకుడు చిరంజీవి స్పందించారు. ఏపీ అసెంబ్లీలో (శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, నందమూరి బాలకృష్ణ తన పేరును ప్రస్తావిస్తూ మాట్లాడటంపై అగ్ర కథానాయకుడు చిరంజీవి స్పందించారు. 'కామినేని శ్రీనివాస్ చెప్పినట్లు చిరంజీవి గట్టిగా అడిగితే అప్పుడు ఈయన వచ్చాడు అన్నది అబద్ధం. గట్టిగా ఎవడు అడగలేదు అక్కడ. ఆయనంత గట్టిగా చెబితే ఈయన దిగొచ్చాడంట. లేకపోతే సినిమాటోగ్రఫీ మినిస్టరును కలవనన్నాడట' అంటూ ఒకింత వ్యంగ్యంగా చెప్పడాన్ని నేను టీవీ చానల్‌లో లైవ్‌లో చూశాను. దీనిపై ప్రజలకు వివరణ ఇవ్వాలనుకుంటున్నా అంటూ రెండున్నరేళ్ల క్రితం సినిమా పరిశ్రమ సమస్యలపై అప్పటి సీఎం వైఎస్ జగన్ కలిసినప్పటి పరిస్థితులను చెబుతూ చిరంజీవి ఓ ప్రకటన విడుదల చేశారు. 'బాలకృష్ణ అసెంబ్లీలో మాట్లాడిన మాటలను టీవీలో లైవ్‌లో చూశా. ఏపీలో జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పరిశ్రమలోని దర్శకనిర్మాతలు కొందరు నన్ను కలిశారు. టికెట్ ధరల పెంపుపై ప్రభుత్వంతో మాట్లాడాలని కోరారు. ఈ విషయమై అప్పటి సినిమాటోగ్రఫీ మంత్రి పేర్నినానితో ఫోన్‌లో మాట్లాడాను. ముఖ్యమంత్రి మీతో వన్ టు వన్ మాట్లాడతానని, భోజనానికి రావాలని సీఎం చెప్పారంటూ నాని నాతో చెప్పారు. దానికి టైమ్ కూడా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు నేను ఆయన నివాసానికి వెళ్లాను. భోజనం చేస్తున్న సమయంలో సినీ పరిశ్రమ ఇబ్బందులు సీఎంకు వివరించా. ఇండస్ట్రీకి మీకు మధ్య గ్యాప్ ఉందని అందరూ అనుకుంటున్నారని సీఎంకు చెప్పా. సమయం ఇస్తే అందరం కలిసి వస్తామని కోరాను. కొన్ని రోజుల తర్వాత పేర్ని నాని ఫోన్ చేసి 'కొవిడ్ రెండో దశ కారణంగా ఐదుగుర్ని మాత్రమే రమ్మన్నారు' అని చెప్పారు. అప్పుడు నేను బాలకృష్ణ గారిని ఫోన్ ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించాను. ఆయన అందుబాటులోకి రాలేదు. జెమిని కిరణ్‌ను వెళ్లి బాలకృష్ణను కలవమని చెప్పా. ఆయన మూడు సార్లు ప్రయత్నించినా బాలకృష్ణను కలవలేకపోయారు. ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి ఆర్.నారాయణమూర్తితో సహా దర్శకనిర్మాతలు, హీరోలు సీఎంను కలిశాం. సీఎంతో సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని వివరించాను. సినీ పరిశ్రమకు ప్రభుత్వ సహకారం అందించాలని కోరాం. అప్పుడు అక్కడున్న వారందరూ సాక్ష్యమే. నేను చొరవ తీసుకోవడం వల్లే ప్రభుత్వం టికెట్ల ధరల పెంపునకు అంగీకరించింది. ప్రభుత్వ నిర్ణయం సినీ పరిశ్రమకు ఎంతో కొంత మేలు చేసింది. 'వీరసింహా రెడ్డి', 'వాల్తేరు వీరయ్య' చిత్రాలకు టికెట్ ధరలు పెరిగాయి. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్లు లాభం చేకూరింది. ముఖ్యమంత్రితో నైనా, సామాన్యుడితో నైనా సహజ సిద్ధమైన ధోరణిలో మాట్లాడుతా. పరస్పరం గౌరవం ఇచ్చిపుచ్చుకునే విధానంలోనే మాట్లాడతా. ప్రస్తుతం నేను ఇండియాలో నేను కనుక పత్రికా ప్రకటన ద్వారా జరిగిన దాన్ని అందరికీ తెలియచేస్తున్నాను' అని పేర్కొన్నారు.

## ఆర్ఎఫ్‌సీలో రెండు సినిమాలతో ప్రభాస్ సందడి



సలార్', 'కల్కి' చిత్రాలతో వరుస విజయాల్ని అందుకున్న అగ్రహీరో ప్రభాస్.. తన రాబోయే సినిమాల్ని చకచకా పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈయన ప్రధాన పాత్రలో నటిస్తున్న 'రాజాసాబ్', 'ఫౌజీ' (వర్కింగ్ టైటిల్) సినిమాలు శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న సంగతి తెలిసిందే. ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్న ఈ రెండు సినిమాల షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. ఇందులో భాగంగానే ఈ చిత్రాలకు సంబంధించిన కొన్ని కీలక సన్నివేశాల్ని ఆర్ఎఫ్‌సీలోని వేర్వేరు ప్రదేశాల్లో తెరకెక్కిస్తున్నారు. హనురాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఫౌజీ' చిత్రంతో ఇమాన్వి కథానాయికగా పరిచయం అవుతోంది. వార్‌డ్రామా కథతో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మరోవైపు ప్రభాస్ ఇప్పటి వరకూ చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో 'రాజాసాబ్'ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

## భవిష్యత్తు ఎప్పుడు..

### ఎలా ఉంటుందో తెలీదు కదా..



బాలీవుడ్‌లో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ ఎవరంటే గుర్తొచ్చే పేరు కండలవీరుడు సల్మాన్‌ఖాన్ ఆ మధ్యన 'కాఫీ విత్ కరణ్' షోకు గెస్ట్‌గా హాజరైన ఆయన తనని తాను 'నవ మన్మథుడు'గా చెప్పుకొన్నారు. బాలీవుడ్‌లో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ ఎవరంటే గుర్తొచ్చే పేరు కండలవీరుడు సల్మాన్‌ఖాన్ . ఆ మధ్యన 'కాఫీ విత్ కరణ్' షోకు గెస్ట్‌గా హాజరైన ఆయన తనని తాను 'నవ మన్మథుడు'గా చెప్పుకొన్నారు. ఈ ఏడాది డిసెంబర్‌కు ఆయనకు 60 ఏళ్లు వస్తున్నాయి. ఇన్నాళ్లూ పెళ్లి, పిల్లల గురించి ఆలోచించని ఆయన తొలిసారి తనకు పిల్లలు కావాలంటూ మనసులో మాట చెప్పారు. 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో ఆమీర్‌ఖాన్‌తో కలిసి సల్మాన్ పాల్గొన్నారు. ఈ వేదికగా ఆసక్తికర విషయాలు చెప్పారు. ఈ షో గురువారం నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమ్ అవుతోంది. ఈ షోలో ట్వింకిల్ మాట్లాడుతూ 'సల్మాన్ ఎప్పుడో తనని తాను 'నవ మన్మథుడు'గా పేర్కొన్నాడు. అయితే, ఆయనకు డజను మంది పిల్లలు ఉండి ఉండవచ్చు. కానీ, వాళ్ల గురించి మనకు తెలియదు. ఆ విషయం సల్మాన్‌కు కూడా తెలిసే ఛాన్స్ లేదులే' అని జోక్ చేసింది దానికి స్పందించిన సల్మాన్ 'నాకు పిల్లలు ఉంటే నీకు తెలియకుండా ఉంటుందా? ఒకవేళ పిల్లలు ఉంటే వాళ్లను మీ ముందుకు తీసుకురాకుండా ఉంటానా' అని బదులిచ్చారు. పిల్లల్ని దత్తత తీసుకునే ఆలోచన ఏమైనా ఉందా? అని అడగ్గా, లాంటి ఆలోచనే లేదు. కానీ భవిష్యత్‌లో తప్పకుండా నాకు పిల్లలు కావాలి' అని అన్నారు. దానికి ఇంకా టైమ్ ఉందా అని ట్వింకిల్ ప్రశ్నించగా 'ఎప్పుడైనా అది జరగొచ్చు. కచ్చితంగా ఒక బిడ్డ అయితే ఉంటుంది. భవిష్యత్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం కదా! దేవుడి దయ' అని సల్మాన్ ఖాన్ అన్నారు. తనకు పిల్లలు పుడితే ఓతన కుటుంబం వారి ఆలనా పాలనా చూసుకుంటుందని చెప్పారు. సల్మాన్ మేనకోడలు అలీజ్, మేనల్లుడు అయాన్ కూడా పెద్ద వారయ్యారని, అంతా వాళ్లే చూసుకుంటారని ఆయన అన్నారు. పెళ్లి చేసుకోమని తల్లిదండ్రులు ఎప్పుడూ ఒత్తిడి చేయలేదని పేర్కొన్నారు.

## వైవీఎస్ చౌదరికి మాతృ వియోగం




దర్శకుడు వైవీఎస్ చౌదరి ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి రత్నకుమారి (88) కన్నుమూశారు. గురువారం సాయంత్రం తన తల్లి కన్నుమూసినట్లు వైవీఎస్ చౌదరి తెలిపారు. అమ్మతో తనకున్న జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ నోట్ విడుదల చేశారు."లారీ డ్రైవర్ అయిన మా నాన్న యలమంచిలి నారాయణరావు నెలవారీ సంపాదనతో అమ్మ మా ముగ్గురినీ పెంచి పెద్ద చేసింది. మాకు పౌష్టికాహారం, దుస్తులు, ఇంటి అద్దె, విద్య, వైద్యంతో పాటు.. సినిమాలు చూపించడం నుంచి దేవాలయాల దర్శనాలు, సీజనల్ పిండి వంటలు, నిలవ పచ్చళ్ళు, పండుగలకు ప్రత్యేక వంటకాలు, సెలబ్రేషన్స్ వరకూ మొత్తం తన నోటి మీది లెక్కలతో బడ్జెట్‌ని కేటాయించేది. అలాంటి ఆర్థిక రంగ నిపుణురాలు మా అమ్మ" "వీటన్నింటికీ మించి నిత్యం తెల్లవారుజామునే నిద్ర లేస్తూ పనిమనిషి ప్రమేయం లేని జీవితాన్ని తన బిడ్డలకు అందించాలి అనే తపనతో.. అన్నీ తానై మమ్మల్ని పెంచటానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శమూర్తి మా అమ్మ. అలా మా అమ్మకు తెలిసిన లెక్కలు, ఆవిడ మమ్మల్ని పెంచిన విధానం ఏ చదువూ, ఏ విద్యా నేర్పించలేనిది. అంతేగాకుండా తన విధానాలతో మాలోను ఆ స్ఫూర్తిని నింపిన మహనీయురాలు" అంటూ తల్లిని గుర్తుచేసుకున్నారు.

## సంక్రాంతికి రాబోతున్న నవీన్ పొలిశెట్టి 'అనగనగా




మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత నవీన్ పొలిశెట్టి నటిస్తున్న తాజా చిత్రం అనగనగా ఒక రాజు . ఈ సినిమాకు మారి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. సంక్రాంతి కానుకగా.. జనవరి 14 న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సందర్భంగా ప్రమోషనల్ వీడియోను పంచుకుంది.

## ప్రతి మాస్క్ వెనుక ఓ



'ది గేమ్: యు నెవర్ ప్లే అలోన్' సిరీస్‌తో తొలిసారి ఓటీటీ వేదికగా ప్రేక్షకుల్ని పలకరించనుంది శ్రద్ధా శ్రీనాథ్. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఈ సిరీస్‌ని రాజేశ్ ఎం సెల్వ తెరకెక్కించారు. సంతోశ్ ప్రతాప్, చాందిని, హేమ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సిరీస్ అక్టోబరు 2నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం ఈ సిరీస్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఓ వర్చువల్ గేమ్ ఆడుతున్నప్పుడు దాని వల్ల నిజ జీవితంలో చోటు చేసుకున్న ఘటనలతో ఈ థ్రిల్లర్ సాగనున్నట్లు ఆ ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. ఈ సందర్భంగా శ్రద్ధా శ్రీనాథ్ మాట్లాడుతూ... "ఈ సిరీస్‌లో గేమింగ్ డెవలపర్ పాత్ర పోషించడం థ్రిల్లింగ్‌గా, సవాలుగా అనిపించింది. నా పాత్ర సృష్టించిన ప్రపంచమే తనకు వ్యతిరేకంగా మారి, ప్రాణాలతో తప్పించుకోలేని భయంకర పరిస్థితి సృష్టిస్తే ఏం జరిగిందన్నది ఆసక్తికరంగా ఉంటుంది" అంది. "ట్రైలర్‌లో చెప్పినట్లుగా ప్రతి మాస్క్ వెనుక ఒక సత్యం దాగి ఉంటుంది" అన్నారు దర్శకుడు.

## అల్లు అర్జున్ సలహాతోనే అలా తీర్చిదిద్దుకున్నా



తమన్నా అందం.. అభినయాలకే కాదు.. ఆమె చేసే హుషారైన నృత్యాలకు సినీ ప్రియుల్లో ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. అందుకే గత కొన్నేళ్లుగా ప్రత్యేక గీతాలకు పెట్టింది పేరుగా అన్ని చిత్రసీమల్లోనూ జోరు చూపిస్తోంది. అయితే డ్యాన్స్ విషయంలో తనని తాను ఉత్తమ నృత్యకారిణిగా తీర్చిదిద్దుకోవడంలో అల్లు అర్జున్ ఇచ్చిన సలహాలే ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపింది ఈ మిల్కీ బ్యూటీ. దీని వెనకున్న ఓ ఆసక్తికర విషయాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకుంది. "అప్పట్లో నేను తెలుగు, తమిళ భాషల్లో అన్ని రకాల వాణిజ్య చిత్రాలు చేసేదాన్ని. ప్రతి సినిమాలోనూ కనీసం నాలుగైదు పాటల్లో చేస్తుండేదాన్ని. అయితే 'బద్రీనాథ్' చేస్తున్నప్పుడు అల్లు అర్జున్ నన్ను అత్యంత క్లిష్టమైన స్టెప్పుల్ని ప్రయత్నించమని పురిగొల్పారు. నేను తనతో పాటు ఫ్లోర్ మూవ్‌మెంట్స్ చేయాలని పట్టుబట్టారు. నేను నిజంగా బాగా డ్యాన్స్ చేస్తానని, దానికి తగ్గట్లు అంతే కఠినమైన స్టెప్స్ కొరియోగ్రఫీ చేయాలని దర్శకుడితోనూ చెప్పారు. అలా దాని కోసం నేనెంతో కష్టపడి క్లిష్టమైన నృత్య దశల్ని ప్రయత్నించా. ఆ సినిమా విడుదలయ్యాక నాకు చాలా అవకాశాలొచ్చాయి. ముఖ్యంగా డ్యాన్స్ నంబర్లకు ప్రసిద్ధి చెందా" అని తమన్నా ఆనాటి జ్ఞాపకాల్ని గుర్తు చేసుకుంది. అల్లు అర్జున్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది. ప్రస్తుతం ఆయన పాన్ ఇండియా సూపర్‌స్టార్‌గా ఎదగడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఆమె హిందీలో 'రోమియో', 'రేంజర్' తదితర చిత్రాల్లో నటిస్తోంది.

## మరో వివాదంలో 'బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' సిరీస్

### రూ.2 కోట్లకు పరువు నష్టం దావా వేసిన సమీర్ వాంఖడే



ఇటీవల 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' సిరీస్‌లో ఈ-సిగరెట్ నిషేధ చట్టాన్ని ఉల్లఘించారనే అంశంపై.. రణ్‌బీర్ కపూర్, నెట్‌ఫ్లిక్స్ సహా నిర్మాణ సంస్థపై జాతీయ మానవ ఓహక్కుల కమిషన (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) చట్టపరమైన చర్యలకు సిద్ధమైన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ మరో వివాదంలో చిక్కుకుంది. తనను తప్పుగా చూపించారంటూ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో మాజీ అధికారి సమీర్ వాంఖడే దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో షారుక్ ఖాన్, గౌరీ ఖాన్ యాజమాన్యంలోని రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్, నెట్‌ఫ్లిక్స్‌పై దిల్లీ హైకోర్టులో పరువు నష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించినందుకు రూ.2 కోట్లు చెల్లించాలని పేర్కొంటూ.. ఆ నష్ట పరిహారాన్ని టాటా మెమోరియల్ క్యాన్సర్ హాస్పిటల్‌కు విరాళంగా ఇవ్వాలని దావాలో తెలిపారు. "ఈ సిరీస్ మాదకద్రవ్యాల వ్యతిరేక అమలు సంస్థల గురించి తప్పుదారి పట్టించే విధంగా ప్రతికూలతను వ్యాప్తి చేస్తుంది. దీని వల్ల ప్రజలలో చట్ట అమలు సంస్థలపై విశ్వాసం దెబ్బతింటుంది" అని వాంఖడే తరపు న్యాయవాది పేర్కొన్నారు. ఈ సిరీస్‌లో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారి పాత్రను అభ్యంతరకర రీతిలో చూపిస్తూ.. పలు చట్టాలను అతిక్రమించి వాటిని అగౌరపరిచారనీ పేర్కొన్నారు. గతంలో ఓ క్రూజ్ నౌకలో డ్రగ్స్ వ్యవహారంలో ఆర్యన్ ఖాన్‌ను సమీర్ వాంఖడే బృందం అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

జాతీయ చిహ్నంలో భాగమైన "సత్యమేవ జయతే" నినాదాన్ని పఠించిన తర్వాత అభ్యంతకర సన్నివేశాలు ఉన్నాయని దావాలో పేర్కొన్నారు. ఇది జాతీయ గౌరవానికి, అవమానాల నిరోధక చట్టంలోని నిబంధనలను తీవ్రంగా ఉల్లఘించడమేనని.. చట్ట ప్రకారం శిక్షార్హమైన పరిణామాలను కలిగిస్తుందన్నారు. ఈ సిరీస్‌లోని కంటెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం భారతీయ న్యాయ సంహితలోని వివిధ నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని పేర్కొన్నారు. సిరీస్‌లో అశ్లీలమైన అభ్యంతరకరమైన విషయాలను ఉపయోగించడం వల్ల జాతీయ మనోభావాలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తుందని పిటిషన్‌లో పేర్కొన్నారు.

## అవార్డు తర్వాతా

### కథల ఎంపికలో మార్పు ఉండదు

'ఈ జాతీయ పురస్కారం కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు పెద్ద బాధ్యత' అని అంటున్నారు బాలీవుడ్ నటుడు విక్రాంత్ మాస్సే. ఇటీవలే ఆయన ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. "ఈ పురస్కారంతో నా ప్రయాణం ఇంకా సవాలుగా మారుతుందని అనుకుంటున్నా. ఇంత గొప్ప అవార్డు అందుకున్న తర్వాత కూడా నా కథల ఎంపికలో ఎలాంటి మార్పు ఉండదు.



ప్రేక్షకులకు చేరువయ్యేలా ప్రయోగాలు చేయాలనుకుంటున్నా" అని అన్నారు. తన తదుపరి ప్రాజెక్టు గురించి చెప్తూ.. "ప్రస్తుతం నేను 'దోస్తానా 2'లో నటిస్తున్నా. ఇప్పటికే ఈ చిత్రంలో నేను భాగమైనట్లు మీరు వార్తలు చూసే ఉంటారు. కరణ్ జోహార్‌తో కలిసి నా మొదటి సినిమా చేస్తున్నాను. ఇందులో మునుపెన్నడూ చూడని లుక్‌లో కనిపించబోతున్నా. ఈ చిత్రంలో కథానాయిక గురించి ఇప్పుడే చెప్పలేను. కానీ హీరో లక్ష్య మరో కీలక పాత్ర పోషిస్తున్నారు.లో అధికారిక ప్రకటన రాబోతుంద"ని చెప్పుకొచ్చారు విక్రాంత్.



# పాక్‌తో 'ఫైనల్'కు ముందు ఆ ఇద్దరికి 'గాయం' టెన్షన్!

ఆసియా కప్‌లో ఆదివారం పాకిస్థాన్‌తో భారత్ ఫైనల్‌లో తలపడనుంది. అయితే, ఇద్దరు క్రికెటర్లు గాయాలతో బాధపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడవే కలవరానికి గురిచేస్తున్నాయి. అందులో డేంజరస్ బ్యాటర్ అభిషేక్ శర్మతోపాటు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య గాయాలతో ఇబ్బందిపడినట్లు వార్తలు వస్తున్నాయి. ఆసియా కప్ సూపర్ 4 దశలో శ్రీలంకతో టీమ్ఇండియా చివరి మ్యాచ్ ఆడేసింది. అందులో విజయం సాధించింది. అద్భుతంగా ఆడిన అభిషేక్ శ్రీలంక ఇన్నింగ్స్ సమయంలో ఫీల్డింగ్‌కు రాలేదు. ఇక హార్దిక్ పాండ్య కేవలం ఒక్క ఓవర్ మాత్రమే వేశాడు. తొలి ఓవర్ సంధించిన అతడు వికెట్ కూడా తీశాడు.

ఆ తర్వాత మళ్లీ బౌలింగ్‌కు రాలేదు. దీంతో అతడికి ఏమైందనే సందేహం మొదలైంది. ఆదివారమే పాకిస్థాన్‌తో ఫైనల్‌లో భారత్ తలపడాల్సి ఉంది. ఇలాంటి సమయంలో అభిషేక్, పాండ్య దూరమైతే జట్టుకు ఇబ్బందిగా మారే ప్రమాదం లేకపోలేదు. అయితే, ఇప్పటికైతే పెద్ద సమస్య కాదని బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ చెప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కానీ, శనివారం వారి ఫిట్‌నెస్‌పై ఓ అంచనాకు వస్తామని వ్యాఖ్యానించాడు.

"దుబాయ్‌లోని వాతావరణం వల్ల హార్దిక్ పాండ్య ఇబ్బందిపడ్డాడు. కండరాలు పట్టేయడంతో మళ్లీ బౌలింగ్‌కు వెళ్లలేదు. ఇప్పటికైతే పెద్ద గాయం కాదని మేం భావిస్తున్నాం. ఇవాళ అతడి ఫిట్‌నెస్‌పై ఓ అంచనాకు వస్తాం. అభిషేక్ శర్మ (%ూఎప్త్రఅంప్త్రవని ాప్త్ఝుతీఝు%) కూడా క్రాంప్స్‌తో బాధపడ్డాడు. వారిద్దరికీ పెద్దగా గాయాల సమస్యేమీ లేదు. కేవలం కండరాలు పట్టేయడంతోనే ఇబ్బందిపడ్డారు.

ఫైనల్‌కు తప్పకుండా అందుబాటులో ఉంటారని భావిస్తున్నా" అని మోర్నీ వెల్లడించాడు.

ట్రైనింగ్ సెషన్ ఏమీ ఉండదు.."ఫైనల్‌కు కేవలం ఒక్కరోజు మాత్రమే వ్యవధి ఉన్న నేపథ్యంలో ప్రత్యేకంగా ట్రైనింగ్ సెషన్ ఏమీ ఉండదు. ఆటగాళ్లకు మసాజ్ సెషన్స్ ఉంటాయి. వారంతా రిలాక్స్ కావాల్సిన అవసరం ఉంది. మనకంటే పాకిస్థాన్‌కు అదనంగా ఒకరోజు విశ్రాంతి తీసుకొనే వెసులుబాటు దక్కింది. కాబట్టి, మనోళ్లు మరీ ఎక్కువగా సాధన చేస్తే మ్యాచ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది" అని బౌలింగ్ కోచ్ వ్యాఖ్యానించాడు.

# బీ క్లియర్.. నాట్ టు ఫియర్: పాక్‌తో 'ఫైనల్'కు సూర్యకుమార్ నినాదం



సియా కప్ ఫైనల్ )లో టీమ్ఇండియా పాకిస్థాన్‌ను ఢీకొట్టనుంది. అంతకుముందు సూపర్ -4లో చివరి మ్యాచ్‌ను శ్రీలంకతో ఆడింది. సూపర్ ఓవర్‌కు వెళ్లిన ఈ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. ఫైనల్‌కు సన్నాహకంగా భావించిన ఈ పోరులో శ్రీలంక నుంచి ప్రతిఘటన ఎదురైంది. ఇప్పటివరకు ఈ ఆసియా కప్‌లో టీమ్ఇండియాకు పెద్దగా పోటీ లేని వేళ.. శ్రీలంక గెలిచేలా కనిపించింది. అయితే, అర్ష్‌దీప్ సింగ్ 'సూపర్' ఓవర్‌తో భారత్‌కు విజయం అందించాడు. ఈసందర్భంగా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సహచరులపై ప్రశంసల వర్షం కురిపించాడు. అలాగే ఫైనల్‌కు సన్నద్ధత పైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "శ్రీలంకతో మ్యాచ్‌ను కూడా నేను ఫైనల్‌గానే భావించా. రెండో ఇన్నింగ్స్ సగం ముగిసిన తర్వాత మావాళ్లు పుంజుకున్న తీరు అద్భుతం. ఇది సెమీఫైనల్‌గా ఆడమని చెప్పా. ఆ జోష్‌తోనే మ్యాచ్‌ను ముగించాం. బ్యాటింగ్‌లో మంచి ఆరంభం దక్కాక.. మిడిల్‌లో తిలక్ వర్మ, సంజు శాంసన్ ఇన్నింగ్స్‌ను నిర్మించారు. బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సత్తా ఏంటో మనకు తెలుసు. గత మూడేళ్లుగా అతడు టాప్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్‌లోనూ అదరగొట్టాడు. అతడికంటే మరెవరు సూపర్ ఓవర్‌ను అద్భుతంగా వేయగలరు. ఈ మ్యాచ్ సమయంలో మావాళ్లు కొందరు కండరాలు పట్టేయడంతో ఇబ్బందిపడ్డారు. తప్పకుండా ఆదివారం మ్యాచ్‌కు సిద్ధంగా ఉంటారని భావిస్తున్నా. లంకతో ఎలా ఆడామో.. అదే దూకుడు ప్రదర్శిస్తాం. మా కుర్రాళ్ల నుంచి కోరుకొనేది ఒక్కటే.. వారి ప్రణాళికలను అనుకున్నట్లుగా అమలుచేస్తే చాలు విజయం మనదే. స్పష్టతతో ఉండండి.. నిర్భయంగా ఆడేయండి. ఫైనల్‌లో ఆడబోతున్నందుకు ఆనందంగా ఉంది" అని సూర్య వెల్లడించాడు.వెల్లలాగెను ఓదార్చిన సూర్యశ్రీలంక యువ ఆటగాడు దునిత్ వెల్లలాగేకు ఇటీవల పితృవియోగం జరిగిన సంగతి తెలిసిందే. ఆసియా కప్‌లోఆడుతున్నప్పుడే అతడి తండ్రి సురంగ గుండెపోటుతో ప్రాణాలు విడిచారు. ఆయన అంత్యక్రియలకు వెళ్లిన దునిత్ వెంటనే జట్టుతో పాటు చేరాడు. భారత్‌తో మ్యాచ్‌లో అతడు బెంచ్‌కే పరిమితమయ్యాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ ప్రత్యేకంగా వెల్లలాగేతో మాట్లాడాడు. సూర్య ఓదారుస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



# మనకు ట్రోఫీకి.. మధ్యలో

లలభారత పురుషుల జట్టు ఖాతాలో రెండు వన్డే ప్రపంచకప్‌లు, రెండు టీ20 ప్రపంచకప్‌లు ఉన్నాయి. కానీ మహిళల జట్టు మాత్రం ఇప్పటిదాకా ఏ ఫార్మాట్లోనూ కప్పు కలను నెరవేర్చుకోలేకపోయింది. గతంలో వన్డే ప్రపంచకప్‌లో రెండు పర్యాయాలు ఫైనల్ చేరినా ట్రోఫీ మాత్రం దక్కలేదు. ఈసారి సొంతగడ్డపై జరగనున్న ఈ మెగా టోర్నీలో కప్పును వదలకూడదని పట్టుదలతో ఉంది భారత్. కానీ అది జరగాలంటే ఏదో ఒక దశలో కంగారూల గండాన్ని దాటాలి. మహిళల క్రికెట్ ఆరంభం నుంచి తిరుగులేని ఆధిపత్యం చలాయిస్తున్న ఆస్ట్రేలియా మరోసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఆ జట్టును దాటి కప్పును చేరుకోవడం హర్మన్‌ప్రీత్ సేనకు అంత తేలిక కాదు.

ఇప్పటిదాకా ఆస్ట్రేలియా మహిళల జట్టు ఆడిన వన్డేలు 381. అందులో ఆ జట్టు ఓడిన మ్యాచ్‌లు 68 మాత్రమే. 304 విజయాలు నమోదు చేసింది. మరే మహిళల జట్టూ 300 వన్డే విజయాలు సాధించింది లేదు. ఇక వన్డే ఫార్మాట్లో 12 ప్రపంచకప్‌లు జరిగితే అందులో ఏకంగా ఏడు ఆస్ట్రేలియా సొంతమయ్యాయి. మహిళల క్రికెట్లో ఆస్ట్రేలియా ఆధిపత్యం గురించి చెప్పడానికి ఇంతకంటే రుజువులేం కావాలి? ఎప్పట్లాగే ఈసారీ కంగారూ జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఆ జట్టుకు స్వదేశం, విదేశం అని తేడా ఉండదు. ఎక్కడైనా ప్రత్యర్థి జట్లకు వణుకు పుట్టిస్తూనే ఉంటుంది. కాబట్టే ఈసారి ప్రపంచకప్ జరుగుతోంది భారత్‌లో అయినా.. కంగారూల అవకాశాలను ఎవ్వరూ కొట్టిపారేయడం లేదు. ప్రస్తుతం భారత జట్టు ఫామ్ కూడా బాగుంది కాబట్టి.. కప్పు మీద ఎక్కువ ఆశలే ఉన్నాయి. కానీ భారత్ ఎంత బాగున్నా.. కంగారూల సవాల్‌ను కాచుకుని నిలవడం మీదే కప్పు సొంతమవుతుందా లేదా అన్నది ఆధారపడి ఉంది.

ఎటు చూసినా..: ఆస్ట్రేలియా క్రికెట్‌కు సంబంధించి అటు పురుషుల్లో అయినా, ఇటు మహిళల్లో అయినా వారి ప్రత్యేకతను చాటేది ప్రొఫెషనలిజమే. క్రికెట్ అంటే ఇలా ఆడాలి అనిపించేలా ఉంటుంది వారి ఆటతీరు. పురుషులతో పోలిస్తే మహిళల క్రికెట్లో వేగం ఉండదని, భారీ షాట్లు కొట్టలేరని, వేగంగా బంతులేయలేరని విమర్శించే వాళ్లు కూడా ఆస్ట్రేలియాను చూస్తే అభిప్రాయం మార్చుకుంటారు. పురుషుల క్రికెట్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా దూకుడు ఉంటుంది వారి ఆటలో. కంగారూలకు, మిగతా జట్లకు మధ్య అంతరం స్పష్టంగా కనిపిస్తుంది. గత రెండేళ్లలో ఆ జట్టు 23 వన్డేలు ఆడితే.. అందులో ఓడింది మూడు మ్యాచ్‌లే. గత ఏడాది కాలంలో ఒక్క ఓటమే చవి చూసింది. ఆ ఓటమి ఇటీవల భారత జట్టు చేతిలో కావడం విశేషం. ఏకంగా 102 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించి, ఈసారి కంగారూల సవాలును కాచుకోగలమని చాటింది హర్మన్‌ప్రీత్ సేన.

కానీ ప్రపంచకప్‌లో ఆ జట్టు అంత తేలిగ్గా లొంగుతుందని అనుకోలేం. అన్ని రంగాల్లో ఆ జట్టుకు ప్రపంచ స్థాయి క్రికెటర్లు అందుబాటులో ఉన్నారు. ఆస్ట్రేలియా ఇప్పటిదాకా గెలిచిన 6 టీ20 ప్రపంచకప్‌ల్లోనూ భాగమైన ఆల్‌రౌండర్ ఎలీస్ పెర్రీ.. వన్డే ప్రపంచకప్‌లను రెండుసార్లు అందుకుంది. మహిళల క్రికెట్ చరిత్రలోనే ఆమెను మించిన ఆల్‌రౌండర్ లేరంటే అతిశయోక్తి కాదు. ఆష్లీ గార్డ్‌నర్, తాలియా మెక్‌గ్రాత్, అనాబెల్ సదర్లాండ్‌ల రూపంలో మరి కొందరు ఆల్‌రౌండర్లు ఆ జట్టుకు అందుబాటులో ఉన్నారు. వీళ్లందరూ బ్యాటుతో, బంతితో ఇక బ్యాటర్లలో కెప్టెన్ అలీసా హీలీ, బెత్ మూనీ, లిచ్‌ఫీల్డ్, జార్జియా వోల్.. వీళ్లంతా దూకుడుగా ఆడుతూ పెద్ద ఇన్నింగ్స్‌లతో జట్టును గెలిపించగలవాళ్లే.

బౌలింగ్‌లో కూడా ఆసీస్‌కు తిరుగులేదు. మెగాన్ షట్, కిమ్ గార్త్, డార్సీ బ్రౌన్‌లతో పేస్ విభాగం.. అలానా కింగ్, జార్జియా వేర్‌హామ్‌లతో స్పిన్ దళం బలంగా కనిపిస్తోంది. అన్ని విభాగాల్లోనూ ఒకరిద్దరు విఫలమైనా వేరే వాళ్లు అందుకునేలా బలమైన ప్లేయర్లు ఆసీస్‌కు అందుబాటులో ఉన్నారు. ఆ జట్టు సమష్టిగా విఫలమైన రోజే ప్రత్యర్థులకు అవకాశముంటుంది. టోర్నీలో ఏ దశలో అయినా కంగారూలను ఓడించాలంటే అద్భుత ప్రదర్శన అవసరం. హర్మన్‌ప్రీత్ సేన మిగతా అడ్డంకులను దాటినప్పటికీ.. ఆసీస్‌తో ఎలా ఆడుతుందన్న దాన్ని బట్టే కప్పు గెలవడమా లేదా అన్నది ఆధారపడి ఉంటుందనడంలో సందేహం లేదు."వన్డే ప్రపంచకప్‌లో సొంతగడ్డపై జట్టును నడిపించడం చాలా ప్రత్యేకం. మాపై అభిమానులకు ఎన్నో అంచనాలు ఉంటాయి. అలా అని ఒత్తిడి పెంచుకోకుండా ఆటను ఆస్వాదించడం ముఖ్యం"

హర్మన్‌ప్రీత్ కౌర్, భారత్ కెప్టెన్



# ప్రపంచ పారా అథ్లెటిక్స్ నేటి నుంచే

## టాప్-5పై భారత్ గురి

ఢిల్లీ: ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో టాప్-5పై ఆతిథ్య భారత్ గురిపెట్టింది. ఈ మెగా టోర్నీలో పోటీలకు శనివారం తెరలేవనుంది. అక్టోబరు 5 వరకు జరిగే ఈ క్రీడా సంబరంలో 104 దేశాలకు చెందిన 1500 మందికి పైగా అథ్లెట్లు 186 పతక ఈవెంట్లలో తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. పురుషుల విభాగంలో 101, మహిళల్లో 84 ఈవెంట్లు.. ఒక మిక్స్‌డ్ కేటగిరీలో క్రీడాకారులు బరిలో దిగనున్నారు. గతంలో లండన్ (2017), దుబాయ్ (2019), పారిస్ (2023), కోబె- జపాన్ (2024) ప్రపంచ పారా అథ్లెటిక్స్‌కు వేదికగా నిలవగా.. భారత్ తొలిసారిగా ఆతిథ్యమిస్తుంది. 74 మంది క్రీడాకారులతో భారత్ బరిలో దిగనుంది. ఈనాడు సీఎస్ఆర్ కార్యక్రమం 'లక్ష్య' క్రీడాకారులు జీవాంజి దీప్తి (400 మీటర్లు- టీ20), అకిర నందన్ (200 మీ, 400 మీ- టీ38) పతకాలపై గురిపెట్టారు.

రెండు సార్లు పారాలింపిక్ స్వర్ణ పతక విజేత, పురుషుల జావెలిన్ త్రో (ఎఫ్64)లో డిఫెండింగ్ ఛాంపియన్ సుమిత్ ఆంటిల్ భారత్ తరఫున ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాడు. టీ64 హైజంప్‌లో పారిస్ పారాలింపిక్ ఛాంపియన్ ప్రవీణ్ కుమార్ ప్రపంచ పోటీల్లో బంగారు పతకం సాధించాలని ఉవ్విళ్లూరుతున్నాడు. సచిన్ ఖిలారి (పురుషుల ఎఫ్46 షాట్‌పుట్), ఏక్తా భ్యాన్ (మహిళల ఎఫ్51 క్లబ్ త్రో), సిమ్రన్ శర్మ (మహిళల 200 మీ- ఎఫ్12) పతకాలు సాధించే అవకాశముంది. ప్రపంచ అథ్లెటిక్స్‌లో చైనా తిరుగులేని ఆధిపత్యం కొనసాగుతోంది. గత నాలుగు టోర్నీల్లోనూ చైనా అగ్రస్థానంలో నిలిచింది. 2024లో 33 స్వర్ణాలు సహా 87 పతకాలు సొంతం చేసుకుంది. నిరుడు 6 స్వర్ణాలు, 5 రజతాలు, 6 కాంస్యాలు సహా 17 పతకాలు గెలిచిన భారత్.. పట్టికలో ఆరో స్థానం సాధించింది.

# ఆ స్ఫూర్తి క్రికెట్ నుంచే

ముంబయి: ట్రాక్‌లో సత్తా చాటేందుకు క్రికెటే తనకు స్ఫూర్తినిచ్చిందని జమైకా దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ అన్నాడు. భారత్ పర్యటనలో భాగంగా శుక్రవారం ముంబయిలోని జమ్నాబాయి నర్సీ ప్రాంగణానికి వచ్చిన సందర్భంగా బోల్ట్ ఇలా వ్యాఖ్యానించాడు. "చిన్నప్పటి నుంచి క్రికెట్ చూస్తూనే పెరిగా. ఈ ఆటలో ఎదిగేందుకు క్రికెటర్లు పడే కష్టమే



స్ఫూర్తినిచ్చింది.వారిలాగే శ్రమించి అత్యుత్తమ స్థాయికి చేరుకోవాలనుకున్నా. పరుగు అంటే చాలా ఇష్టం. అందుకే ఈ రంగంలో సత్తా చాటాలనే లక్ష్యంతో కఠోరంగా శ్రమించా. ప్రపంచ నంబర్‌వన్ అథ్లెట్ కావడం.. ఆ స్థాయిని నిలబెట్టుకోవడం తేలికేం కాదు. ఇందుకోసం ఎన్నో అడ్డంకులు అధిగమించా. గాయాలను ఎదుర్కొన్నా" అని బోల్ట్ అన్నాడు. బోల్ట్ పుట్టిన జమైకా నుంచే మైకేల్ హోల్డింగ్, వాల్ష్, గేల్, జెఫ్ డూజెన్ లాంటి క్రికెట్ దిగ్గజాలు వచ్చారు. అథ్లెటిక్స్‌లో ఓ వెలుగు వెలిగిన బోల్ట్.. ఒలింపిక్స్‌లో ఎనిమిది, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పదకొండు స్వర్ణాలు నెగ్గాడు.

# పేద కుటుంబం నుండి... గ్రూప్ 1 అధికారిణి వరకు

* మొదటి ప్రయత్నంలోనే.. లక్ష్య ఛేదన
* గ్రూప్ 1 లో సీటీఓగా ఉద్యోగం సంపాదించి...ఎంతో మందికి ప్రేరణగా మారిన కుమారి బోడ ప్రేరణ
* అభినందనలు తెలియ జేసిన సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్



ఎల్బీనగర్, సెప్టెంబర్ 28 (భారత శక్తి): హైదరాబాద్ నగరంలోని మలక్ పేటలో నివాసం ఉంటూ చిన్న చిన్న కాంట్రాక్ట్ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్న బోడ విజయ్ కుమార్, భాగ్యలక్ష్మి దంపతులకు ప్రేరణ ప్రథమ సంతానం. చిన్నప్పటి నుండే విశేష ప్రతిభ గల ప్రేరణ 10 వ తరగతి వరకు మూసారంబాగ్ లోనూ, డిప్లొమా టీఆర్ఆర్ కాలేజీ లోనూ, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ మాతృశ్రీ లోనూ చదివింది. ఎలాగైనా సివిల్స్ సాధించి ఐఏఎస్ సాధించాలనే ధ్యేయంతో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యింది. సురక్ష సేవా సంఘం సభ్యురాలిగా ఎన్నో సేవా కార్యక్రమాలులో పాలుపంచుకోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 ఫలితాలలో మొదటి ప్రయత్నంలోనే కమర్షియల్ టాక్స్ అధికారిణిగా నియామకపత్రం అందుకుని ఖమ్మం జిల్లాకు కేటాయించబడింది. ఈ సందర్భంగా సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్ ప్రేరణకి కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఆడపిల్లలు అనుకుంటే ఏదైనా సాధిస్తారని.. భవిష్యత్తులో సివిల్స్ సాధించి ఐఏఎస్ కావాలని ప్రోత్సహించడం జరిగింది. ప్రేరణ చాలా పట్టుదలతో గ్రూప్ 1 లక్ష్యాన్ని ఛేదించిందని.. అమ్మాయిలు అంతా ఇదే స్ఫూర్తి తో కష్టపడి వారి కలలు సాకారం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.




## అమ్మవారి పూజలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు

ఎల్బీనగర్, సెప్టెంబర్ 28 (భారత శక్తి): మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ డివిజన్ హుడా కాలనీలో మాతా వాగ్దేవి అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,మాజీ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవి ప్రసాద్, బాల్ రాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 12 సంవత్సరాలుగా దేవీ నవరాత్రులు నిర్వహిస్తున్నామని, నవరాత్రుల సందర్భంలో ప్రతి రోజు శత చండీ హోమం, అన్నదానం నిర్వహించడం జరుగుతోంది.ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి అరవింద్ శర్మ, అంకిరెడ్డి,రామ్ నర్సింహా గౌడ్ కమిటీ సభ్యులు పోలే సుధామ, ప్రత్యూష్, రాజు, అభిలాష్, కట్ట ప్రవీణ్, దయాకర్, అరవింద్, శ్రీధర్, ప్రవీణ్, కార్తీక్, నిఖిలేష్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ దుర్గా దేవి మాతకి ప్రత్యేక పూజలు నిర్వహించిన చిలుక ఉపేందర్ రెడ్డి

ఎల్బీనగర్, సెప్టెంబర్ 28 (భారత శక్తి): మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీ చౌరస్తాలో నవ దుర్గ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దవూర సైదులు,లింగా స్వామి గౌడ్, వెంకట్ రమణ రెడ్డి(రాజు), మామిడి రామకృష్ణ గౌడ్, రఘు, విప్లవ్ అసోసియేషన్ సభ్యులు కానుగుల వీరేష్, నాగురి లింగం, కరింగ నరేష్, శ్రవణ్, పగిళ్ల గణేశ్, రాకేష్, మణికంఠ, చిన్న, రమేష్ గౌడ్(బాలు), దినేష్, మున్నా, సాయి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా మాతా పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, సెప్టెంబర్ 28 (భారత శక్తి): దసరా ఉత్సవాలను భాగంగా దుర్గా మాతా నవరాత్రుల్లో ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శనివారం రాత్రి చైతన్యపురి డివిజన్ పరిధిలోని ప్రభాత్ నగర్, శ్రీ రామలింగేశ్వర కాలనీ నందు నెలకొల్పిన దుర్గామాత మండపాలను సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,భారాస పార్టీ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, యాదగిరి ముదిరాజ్,నాగలక్ష్మి, కిరణ్,సంతోష్, అభిలాష్, అరవింద్,సాకేత్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## మూసి వరద బాధితుల కోసం
# జీహెచ్ఎంసీ 10 ప్రత్యేక పునరావాస కేంద్రాలు ఏర్పాటు

* మలక్‌పేట్, అంబర్‌పేట్, గోషామహల్ సర్కిల్స్ పరిధిలో ఏర్పాటు
* ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్న కమిషనర్ ఆర్ వి కర్ణన్




హైదరాబాద్, సెప్టెంబర్ 28 (భారత శక్తి): మూసి వరద ప్రభావితుల కోసం జీహెచ్ఎంసీ పలు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు మొత్తం 1,467 మంది బాధితులు ఈ కేంద్రాల్లోకి తరలించారు.మలక్‌పేట్, అంబర్‌పేట్, గోషామహల్ సర్కిల్స్ పరిధిలోని పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్, మొదలైన ప్రదేశాలను పునరావాస కేంద్రాలుగా మార్చి బాధితులకు తక్షణ సాయం అందిస్తున్నారు.ఈ కేంద్రాల్లో బాధితులకు భోజనం, తాగునీరు, ఆరోగ్య శిబిరాలు, అవసరమైన వారికి వైద్య సేవలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ స్వయంగా ఈ పునరావాస కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చూడాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## అనాథ విద్యార్థి గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ కు " గుర్రం జాషువా పురస్కారం -- 2025 "



ఎల్బీనగర్, సెప్టెంబర్ 28 (భారత శక్తి): పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ & కుసుమ ధర్మన్న కళా పీఠం అధ్వర్యంలో ఆదివారం ఉదయం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాజ గాన సభలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖ కవి గుర్రం జాషువా జయంతి వేడుకలలో సాహితీ,కళా, సేవా రంగాలలో సేవలు అందించిన ప్రముఖులను ఘనంగా సన్మానించారు.ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ జడ్జి డాక్టర్ బురుగుల మధుసూదన రావు చేతుల మీదుగా ఎల్బీనగర్ లోని అనాథ విద్యార్థి గృహ అధ్యక్షులు మార్గం రాజేష్‌కు "గుర్రం జాషువా పురస్కారం 2025" ను అందచేశారు.ఈ సందర్భంగా నెల్లూరు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీ మోహన్ రాజు మాట్లాడుతూ, మార్గం రాజేష్ గత మూడు దశాబ్దాలుగా రెండు తెలుగు రాష్ట్రాల అనాథ, నిరుపేద విద్యార్థులకు ఉచితమైన భోజన, వసతి, అన్ని విద్యా సౌకర్యాలు కల్పించి వారి భవిష్యత్తుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, అందుకే వారిని గుర్రం జాషువా పురస్కారము 2025 నకు ఎన్నిక చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ రామచంద్రరావు, కుందూరు ట్రస్ట్ చైర్మన్ హరినారాయణ రెడ్డి, కుసుమ ధర్మన్న కళా పీఠం అధ్యక్షులు డా. రాధ కుసుమ హాజరైనారు.


## షెడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి



బడంగ్ పేట్,సెప్టెంబర్ 28 (భారత శక్తి): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 19వ డివిజన్ సాయినగర్ కాలనీలో హనుమాన్ ఆలయం ముందు నూతనంగా నిర్మించిన షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. అనంతరం విఠల రుక్మిణి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు శివ కుమార్, గిరి ముదిరాజ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు విజయ్ యాదవ్, ఉత్తమ్, రాజు, రాజ్ కుమార్ రుద్ర, యతి రాజ్, సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కేటీఆర్ కొత్త అస్త్రం..
## ఇంటింటికీ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (భారత శక్తి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో అధికార కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పంపిణీ చేసిన 'గ్యారెంటీ కార్డుల'కు బదులుగా.. ఇప్పుడు బీఆర్ఎస్ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పేరుతో ప్రజల్లోకి వెళుతోంది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటికీ తిరిగి ఈ కార్డులను పంపిణీ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట, సమతా కాలనీలలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఇతర నేతలతో కలిసి కేటీఆర్ విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను గుర్తుచేసేందుకే ఈ ప్రచారం చేపట్టామని కేటీఆర్ తెలిపారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలను 700 రోజులు గడిచినా కాంగ్రెస్ పట్టించుకోలేదని తీవ్రంగా విమర్శించారు. "మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న పథకం కింద ప్రతి మహిళకు ప్రభుత్వం రూ. 55,000 బాకీ పడింది.



అలాగే, వృద్ధులకు రూ. 4,000 పింఛను పథకం కింద ఒక్కొక్కరికి రూ. 44,000 అప్పు ఉంది. ఈ అప్పులన్నింటినీ గుర్తు చేయడానికే ఈ బాకీ కార్డుల ఉద్యమం" అని వివరించారు. పర్యటనలో భాగంగా స్థానికులు తమ సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పారిశుద్ధ్యం లోపించిందని, చెత్త పేరుకుపోతోందని, మురుగునీరు నిలిచిపోతోందని, కరెంట్ కోతల వల్ల ఇన్వర్టర్లు కొనుక్కోవాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నాయి. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ పాలన తీరుపై విరుచుకుపడ్డారు. "ప్రస్తుత నగరం వరదల్లో మునిగిపోతుంటే, ప్రజలు దోమలతో బాధపడుతుంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు" అని ఆయన ఎద్దేవా చేశారు. నిధుల కొరతపై మహబూబ్‌నగర్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలే స్వయంగా ఆందోళన వ్యక్తం చేయడమే వారి పాలనకు నిదర్శనమని అన్నారు. దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి సునీతను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

# కరూర్ తొక్కిసలాట: 40కి చేరిన మృతుల సంఖ్య.. న్యాయస్థానం మెట్లెక్కిన విజయ్ పార్టీ

తమిళనాడు, 28 సెప్టెంబర్ (భారత శక్తి) : తమిళనాడులో నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ నిర్వహించిన రాజకీయ సభలో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటన తీవ్ర రాజకీయ, న్యాయపరమైన మలుపు తీసుకుంది. 40 మంది ప్రాణాలు బలిగొన్న ఈ విషాదంపై స్వతంత్ర, పారదర్శక విచారణ జరిపించాలని కోరుతూ స్వయంగా విజయ్ పార్టీయే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించడం గమనార్హం. ఈ ఘటనపై తమ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం మధ్యాహ్నం 2:15 గంటలకు మద్రాస్ హైకోర్టు మదురై ధర్మాసనం అత్యవసరంగా విచారించనుందని టీవీకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ సి.టి.ఆర్. నిర్మల్ కుమార్ ఆదివారం మీడియాకు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ జస్టిస్ ఎం. దండపాణి నివాసంలో తమ న్యాయవాదుల బృందం అత్యవసరంగా ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు ఆయన వివరించారు. జనసందోహం నిర్వహణ, భద్రతా ఏర్పాట్లలో జవాబుదారీతనాన్ని నిర్ధారించేందుకు స్వతంత్ర విచారణ అవసరమని కోర్టుకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. శనివారం సాయంత్రం కరూర్ లోని వేలుసామిపురంలో జరిగిన ఈ బహిరంగ సభలో తొక్కిసలాట చోటుచేసుకుంది. విజయ్ ప్రసంగాన్ని వినేందుకు వేలాదిగా జనం ఉదయం నుంచే తీవ్రమైన ఎండలో వేచి ఉన్నారు. అయితే, సరైన ఆహారం, నీరు, వైద్య సదుపాయాలు లేకపోవడం, విజయ్ రాక ఆలస్యం కావడంతో జనం ఒక్కసారిగా వేదిక వద్దకు చొచ్చుకురావడానికి



ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇరుకైన దారుల్లో తొక్కిసలాట జరిగి ఊపిరాడక, కాళ్ల కిందపడి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 9 మంది చిన్నారులు, అధికశాతం మహిళలు ఉన్నారు. మరో 60 మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, రిటైర్డ్ జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలో జ్యుడీషియల్ కమిషన్‌తో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున పరిహారం ప్రకటించారు. అయితే, ప్రతిపక్ష నేత, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామి ఇది ప్రభుత్వ భద్రతా వైఫల్యం వల్లే జరిగిందని, ఇది మానవ తప్పిదమని తీవ్రంగా ఆరోపించారు. మృతుల సంఖ్య పెరుగుతుండటం, ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో, న్యాయస్థానం జోక్యంతో ఈ ఘటనపై రాబోయే రోజుల్లో రాజకీయ వేడి మరింత పెరిగే అవకాశం

## తిరుమల కొండపైకి వెళ్లేందుకు ప్రైవేట్ వాహనాలకు బ్రేక్!

తిరుమల, సెప్టెంబర్ 28 (భారత శక్తి): శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యంత వైభవంగా జరిగే గరుడ సేవకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో తిరుమల గిరులు జనసంద్రంగా మారాయి. అంచనాలకు మించి భక్తులు పోటెత్తడంతో రద్దీని నియంత్రించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తిరుమల కొండపైకి ప్రైవేట్ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల ద్వారా కూడా భక్తులు కాలినడకన పెద్ద సంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నారు. దీంతో తిరుమల క్షేత్రం మొత్తం గోవింద నామస్మరణతో మారుమోగుతోంది. కొండపైకి చేరుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా ఆర్టీసీ బస్సులను మాత్రమే ఆశ్రయించాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో అలిపిరి వద్ద వేలాది వాహనాలు నిలిచిపోయాయి. దీంతో తిరుపతిలోని సప్తగిరి తనిఖీ కేంద్రం నుంచి గరుడ సర్కిల్ వరకు ట్రాఫిక్ భారీగా స్తంభించింది. ఇప్పటికే పార్కింగ్ ప్రదేశాలన్నీ దాదాపు 4,000 వాహనాలతో నిండిపోయినట్లు సమాచారం. మరోవైపు, గరుడ వాహనంపై శ్రీవారిని దర్శించుకునేందుకు లక్షలాది మంది భక్తులు తిరుమలకు చేరుకోవడంతో తిరుమాడ వీధుల్లోని గ్యాలరీలన్నీ పూర్తిగా నిండిపోయాయి. గ్యాలరీలు కిక్కిరిసిపోవడంతో భక్తులను మాడ వీధుల్లోకి అనుమతించడం లేదు. నందకం, రామ్ భగీచా, లేపాక్షి సర్కిళ్ల వరకు భక్తులు బారులు తీరిన పరిస్థితి కనిపిస్తోంది.

## తెలంగాణ గ్రూప్–2 తుది ఫలితాలు విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (భారత శక్తి): తెలంగాణలో గ్రూప్ 2 ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది అభ్యర్థుల నిరీక్షణకు తెరపడింది. 2022 నోటిఫికేషన్‌కు సంబంధించిన 783 గ్రూప్2 పోస్టుల తుది ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నేడు ప్రకటించింది. ఇందులో ఒక పోస్టు భర్తీ కాలేదు. టీజీపీఎస్సీ తాజా ప్రకటనతో ఎంపికైన అభ్యర్థుల కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగిన రాత పరీక్షలకు సుమారు 2.5 లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఈ ఏడాది మార్చి 11న జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసిన కమిషన్, ఆ తర్వాత ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు పూర్తి చేసింది. అభ్యర్థులు ఇచ్చిన ఆప్షన్లు, మెరిట్ ర్యాంకులు, రిజర్వేషన్ల ఆధారంగా తుది మెరిట్ జాబితాను రూపొందించింది. ఈ పరీక్షల్లో 600 మార్కులకు గాను అత్యధికంగా 447.08 మార్కులు నమోదైనట్లు కమిషన్ వెల్లడించింది. ఈ నోటిఫికేషన్ ద్వారా అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్, సబ్‌రిజిస్ట్రార్ గ్రేడ్II, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్III, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వంటి కీలక పోస్టులను భర్తీ చేయనున్నారు. ఎంపికైన వారికి దసరా పండుగకు ముందే నియామక పత్రాలు అందజేయాలని కమిషన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఫలితాల విడుదలపై టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ, పరీక్షలు నిర్వహించిన 10 నెలల వ్యవధిలోనే తుది ఫలితాలు ఇచ్చామని, గ్రూప్ 1 వివాదం లేకపోయి ఉంటే ఫలితాలు మరింత తొందరగా వచ్చేవని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా, కట్ ఆఫ్ మార్కుల వివరాలు అధికారిక వెబ్‌సైట్ `tspsc.gov.in`లో అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్‌తో ఫలితాలను చూసుకోవచ్చని కమిషన్ సూచించింది.

## టీడీపీ కేడర్ తో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

అమరావతి, సెప్టెంబర్ 28 (భారత శక్తి):వస్తు సేవల పన్ను (జీఎస్టీ) లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు దేశం చరిత్రలోనే నూతన అధ్యాయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సంస్కరణలతో రాష్ట్రానికి వచ్చే ఆదాయం తగ్గుతుందని, అయితే, రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఉదయం తెలుగుదేశం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ క్యాడర్ కు చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న 'జీఎస్టీ ఉత్సవ్' కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జీఎస్టీ సంస్కరణలతో ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ మార్పులను ప్రజలకు వివరించి చెప్పాలని పేర్కొన్నారు. కనీసం రాష్ట్రవ్యాప్తంగా 60 వేల సమావేశాలు పెట్టి జీఎస్టీ సంస్కరణలతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కూటమిలోని పార్టీలు ఉమ్మడిగా జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారాన్ని నిర్వహించాలని చెప్పారు. ప్రధాని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని ఆయన గుర్తుచేశారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు రూ. 8 వేల కోట్ల మేర లబ్ది జరగుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. పారిశ్రామిక, ఆటో మొబైల్, ఫార్మా, వంటి కంపెనీలకు మేలు జరుగుతుందన్నారు. టూ వీలర్, ఏసీలు, కార్లు, వంటి ఇంటి వస్తువుల ధరలు తగ్గుతాయని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గాయని చెప్పారు. రోగులు వాడే మందులపై జీఎస్టీ లేదన్నారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయం తగ్గినా సంస్కరణల వల్ల ప్రజలు ఆర్థికంగా బలోపేతం అవుతారని వివరించారు. సుపరిపాలన కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏం చేశామో వివరించాం.. ఇప్పుడు కూడా అదే తరహాలో జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని చంద్రబాబు సూచించారు. కార్యకర్తల భాగస్వామ్యంతోనే యోగాడే సక్సెస్ అయిందని, అలాగే జీఎస్టీ ఉత్సవ్ ను కూడా సక్సెస్ చేయాలని పార్టీ కేడర్ కు చెప్పారు. కార్యకర్తలైనా.. నాయకులైనా ఎల్లప్పుడూ ప్రజలకు చేరువగా ఉండాలని, మంచి చెడులను ప్రజలకు వివరించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే జనం హర్షించరని హెచ్చరించారు.

**వైసీపీ ప్రభుత్వంపై విసుర్లు..**

గత ప్రభుత్వం విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అసమర్థ విధానాల వల్ల ప్రజలపై విద్యుత్ ఛార్జీల రూపంలో భారం పడిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 15 నెలల కాలంలోనే విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టామని, అనేక సమస్యలను పరిష్కరించామని ఆయన చెప్పారు. ప్రస్తుతం తక్కువ ధరకు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టామని వివరించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా విద్యుత్ కొనుగోళ్లల్లో సుమారు రూ.1000 కోట్లు ఆదా చేశామని వెల్లడించారు. ఆ మేరకు రానున్న కాలంలో ప్రజలపై రూ.1000 కోట్ల భారాన్ని తగ్గిస్తున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ సహా అనేక మేనిఫెస్టో హామీలను నెరవేర్చామని, ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని చంద్రబాబు ఈ సందర్భంగా పార్టీ క్యాడర్ కు సూచించారు.

## చంద్రబాబు, వైఎస్ఆర్ భావితరాల కోసం ఆలోచించారు

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (భారత శక్తి): తనకు పదేళ్ల సమయం ఇస్తే, ప్రపంచ ప్రఖ్యాత నగరం న్యూయార్క్‌ను మించిపోయేలా తెలంగాణలో ఒక అద్భుతమైన నగరాన్ని నిర్మించి చూపిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపై కొందరు చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించిన ఆయన, ఈ బృహత్తర ప్రాజెక్ట్ తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, రాష్ట్ర భవిష్యత్ తరాల ఉజ్వల భవిష్యత్తు కోసమేనని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేటలో ఆదివారం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "విదేశాలకు వెళ్లి వచ్చిన ప్రతి ఒక్కరూ న్యూయార్క్, సింగపూర్, దుబాయ్ నగరాల గొప్పదనం గురించి చెబుతుంటారు. మనం ఇంకెన్నాళ్లు ఆ నగరాల గురించి మాట్లాడుకుంటూ ఉండిపోవాలి? అలాంటి ప్రపంచ స్థాయి నగరాన్ని మన తెలంగాణలో ఎందుకు నిర్మించుకోలేం?" అని ప్రశ్నించారు. ప్రజలు తనకు అవకాశం ఇస్తే, పదేళ్లలోనే ఆ కల సాకారం చేసి చూపిస్తానని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మరో 70 ఏళ్ల తర్వాత కూడా ప్రపంచం మొత్తం తెలంగాణ వైపు చూసేలా చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపై వస్తున్న విమర్శలపైనా ఆయన స్పందించారు. "కొందరు ఈ ప్రాజెక్ట్‌ను నా వ్యక్తిగత ఆస్తుల కోసం చేస్తున్నానని అనవసర ఆరోపణలు చేస్తున్నారు. ఇది అవాస్తవం. ఇది నా కోసం కాదు, మన పిల్లల భవిష్యత్తు కోసం నిర్మిస్తున్న నగరం" అని ఆయన గట్టిగా చెప్పారు. గతంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర రెడ్డి లాంటి నాయకులు దూరదృష్టితో ఆలోచించడం వల్లే ఈరోజు తెలంగాణలో హైటెక్ సిటీ, శంషాబాద్ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు. గత పాలకుల నుంచి మంచిని స్వీకరించి ముందుకు సాగాలన్నదే తన విధానమని తెలిపారు. ఈ ఫ్యూచర్ సిటీలో బుల్లెట్ రైళ్లు, అత్యాధునిక రవాణా వ్యవస్థలు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, ప్రపంచ స్థాయి విద్యా, వైద్య సంస్థలు ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానికంగా వేలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం విజయవంతం కావడానికి స్థానిక ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శాంతించిన మూసీ.. ఎంజీబీఎస్‌లో బురద తొలగింపు పనులు వేగవంతం

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (భారత శక్తి): హైదరాబాద్ నగరానికి ఊరట లభించింది. మూసీ నదికి వరద ఉద్ధృతి తగ్గడంతో నగరంలోని కీలకమైన మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటోంది. వరద నీరు వెనక్కి వెళ్లినప్పటికీ, బస్ స్టేషన్ ప్రాంగణంలో భారీగా బురద పేరుకుపోయింది. దీంతో ఆర్టీసీ అధికారులు పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేశారు. ముఖ్యంగా ఎంజీబీఎస్‌కు వచ్చే దారిలోని శివాజీ బ్రిడ్జి వద్ద, బస్ స్టేషన్‌లోని 56, 58, 60 నంబర్ ప్లాట్‌ఫారాల వద్ద బురద పేరుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, ఆర్టీసీ సిబ్బంది యుద్ధప్రాతిపదికన శుభ్రపరిచే పనులను చేపట్టారు. బురదను పూర్తిగా తొలగించిన తర్వాత ఈరోజు మధ్యాహ్నం నుంచి బస్సులను తిరిగి ఎంజీబీఎస్‌లోకి అనుమతించే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతానికి జిల్లాలకు వెళ్లే బస్సు సర్వీసులను నగరంలోని ఇతర ప్రాంతాల నుంచి నడుపుతున్నారు. ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు వెళ్లేందుకు ఆరాంఘర్, ఎల్బీనగర్, ఉప్పల్, జేబీఎస్ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక పికప్ పాయింట్లకు చేరుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో టికెట్లు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు కూడా ఈ తాత్కాలిక పికప్ పాయింట్ల నుంచే బస్సులు

## రూ. 4,621 కోట్లతో భారీ ప్రాజెక్టు.. రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులకు శ్రీకారం

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (భారత శక్తి): హైదరాబాద్ మహానగర అభివృద్ధిలో మరో కీలక ఘట్టానికి తెరలేవనుంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్), ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)లను అనుసంధానించే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ రహదారి' నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు నగర శివారు ప్రాంతాల స్వరూపాన్నే మార్చేస్తుందని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య దూరాన్ని గణనీయంగా తగ్గిస్తుందని అధికారులు భావిస్తున్నారు. రావిర్యాల్ ఓఆర్ఆర్ ఇంటర్‌ఛేంజ్ నుంచి ఆమన్‌గల్ వరకు మొత్తం 41.50 కిలోమీటర్ల పొడవునా ఈ రహదారిని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ. 4,621 కోట్లు వెచ్చించనుంది. ఇప్పటికే హెచ్ఎండీఏ ఈప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్ల ప్రక్రియను పూర్తి చేసింది. ఒప్పందం ప్రకారం, నిర్మాణ పనులను 30 నెలల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. రంగారెడ్డి జిల్లాలోని ఆరు మండలాల్లోని 14 గ్రామాల గుండా ఈ రహదారి ప్రయాణించనుంది. గ్రీన్‌ఫీల్డ్ రహదారి కేవలం రవాణా సౌకర్యాలకే పరిమితం కాకుండా, ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 'ఫ్యూచర్ సిటీ'కి ఒక ప్రత్యేక కారిడార్‌గా నిలవనుంది.

## నార్త్ కరోలినాలో కాల్పుల కలకలం.. ముగ్గురి మృతి

అమెరికా, సెప్టెంబర్ 28:అమెరికాలో మరోసారి కాల్పుల మోత మోగింది. నార్త్ కరోలినాలో ఓ దుండగుడు వినూత్న రీతిలో రెస్టారెంట్‌పై దాడికి పాల్పడ్డాడు. బోటులో వచ్చి జనంపై విచక్షణారహితంగా కాల్పులు జరిపిన ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దారుణ ఘటనతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. విల్మింగ్టన్‌కు సమీపంలోని సౌత్‌పోర్ట్ యాట్ బేసిన్ ప్రాంతంలో ఉన్న 'అమెరికన్ ఫిష్ కంపెనీ' అనే రెస్టారెంట్‌లో శనివారం రాత్రి 9:30 గంటల సమయంలో ఈ దాడి జరిగింది. రెస్టారెంట్ సమీపంలోని నీటిలో ఒక బోటు వచ్చి ఆగింది. అందులో ఉన్న ఓ వ్యక్తి ఒక్కసారిగా రెస్టారెంట్‌లోని వారిపై తుపాకీతో కాల్పులు జరపడం ప్రారంభించాడు. అనంతరం అదే బోటులో వేగంగా పరారయ్యాడు. ఈ ఘటనలో మొత్తం ఏడుగురిపై బుల్లెట్లు దూసుకెళ్లినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి




చేరుకున్నాయి. కాల్పుల్లో గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. వారి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సిటీ మేనేజర్ నోవా సాల్టో ఈ దాడిని ధ్రువీకరించారు. "బోటులో వచ్చిన వ్యక్తి కాల్పులు జరిపి పారిపోయాడు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించాం" అని ఆయన తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. సౌత్‌పోర్ట్ ప్రాంతానికి ఎవరూ రావొద్దని, ప్రజలందరూ తమ ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే 911కు సమాచారం ఇవ్వాలని కోరారు. సౌత్‌పోర్ట్ పోలీస్ డిపార్ట్‌మెంట్, బ్రన్స్‌విక్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం సంయుక్తంగా నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. పరారీలో ఉన్న దుండగుడిని పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

# హైదరాబాద్ లో ఇలాంటి మాఫియా ఒకటి ఉందని తెలుసా..?

- చాపకింద నీరులా విస్తరిస్తున్న ప్రమాదం
- అధికారులకు తెలిసే జరుగుతోందన్నది వాస్తవం
- జీ.హెచ్.ఎం.సి. బాధ్యతారాహిత్యం ప్రధాన కారణం
- రాజకీయ గూండాల కనుసన్నలలో జరుగుతున్న వైనం..
- ఫుట్ పాత్ లను సొంత ఆస్తులుగా అద్దెకిస్తున్న మాఫియా
- ఒక్కో ప్రాంతంలో ఒక్కో లీడర్ అజమాయిషీ
- జీ.హెచ్.ఎం.సి.కి చెందాల్సిన ఆదాయం ముష్కరుల జేబుల్లోకి
- క్షణ క్షణ గండం నూరేళ్లాయుస్సు లాగా ఫుట్ పాత్ వ్యాపారుల జీవితాలు
- చిన్నస్థాయి గల్లీ లీడర్స్ నుంచి, బడా నేతల వరకు ఇన్వాల్మెంట్
- పెట్టుబడి లేదురౌడీయిజం ఉంటే చాలులక్షల్లో ఆదాయం
- ఫుట్ పాత్ లపై చిరువ్యాపారాలతో ట్రాఫిక్ ఇబ్బందులు
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం
- " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " పరిశోధనలో వెలుగు చూసిన భయంకర వాస్తవాలు..

**(స్పెషల్ కరస్పాండెంట్)**

హైదరాబాద్, 28 సెప్టెంబర్ (భారత శక్తి) : హైదరాబాద్‌లోని ఫుట్ పాత్‌ల ఆక్రమణ సమస్య తీవ్రంగా ఉంది. ఈ ఆక్రమణలకు వెనుక ఫుట్‌పాత్ మాఫియా, రాజకీయ నేతల ప్రోత్సాహం, వాణిజ్య ప్రయోజనాలు, అలాగే ప్రభుత్వ చర్యలు లేకపోవడం ముఖ్యమైన కారణాలుగా కనిపిస్తున్నాయి.. ఫుట్ పాత్ ఆక్రమణ వల్ల ట్రాఫిక్ సమస్యలు మరింత పెరిగాయి.. పాదచారులకు తలనొప్పిగా మారింది.. ఒక్కోసారి గొడవలకు కూడా కారణం అవుతోంది.. ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు ఒక్కోసారి చర్యలు తీసుకుంటున్నట్లు కనిపిస్తున్నా ఈ సమస్య పూర్తిగా పరిష్కారం కావడం లేదు..

**ఆక్రమణకు కారణాలు :**

ముఖ్యంగా మాఫియా ప్రభావం.. వారి వాణిజ్య ప్రయోజనాల కోసం ఫుట్ పాత్‌లు ఆక్రమించి.. ఆ తర్వాత, అవి చిన్న వ్యాపారులకు అద్దెకు ఇస్తున్నారు.. ఇదెలా సాధ్యం అవుతోందో జీ.హెచ్.ఎం.సి. అధికారులే చెప్పాలి.. ఫుట్ పాత్ లను ఆక్రమించి ఇతర చిరువ్యాపారులకు కిరాయికి ఇవ్వడానికి వీరికి ఎవరు అనుమతులు ఇస్తున్నారో తెలియాల్సి వుంది.. అయితే ఇలాంటి మాఫియా ఉనికిని అధికారులు కొంతమేర గుర్తించారు..

కానీ దురదృష్టం ఏమిటంటే కొందరు రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో ఆక్రమణల్ని కొనసాగిస్తున్నారని పోలీసు అధికారులు అంటున్నారు.. వీరిపై చర్యలు తీసుకోవడానికి రాజకీయం అనే మహమ్మారి అడ్డుపడుతోందని వారు వాపోతున్నారు.. అయితే ఫుట్ పాత్ మాఫియా మీద ఎక్కువగా సోషల్ మీడియాలోనూ ఫిర్యాదులు అందుతున్నట్లు తెలుస్తోంది.. ట్రాఫిక్ ఇబ్బందులు విపరీతంగా తలెత్తుతున్నాయి.. ఫుట్‌పాత్‌ల ఆక్రమణ వలన వాహనదారులకు, పాదచారులకు నరకం కనిపిస్తోంది.. ట్రాఫిక్ జామ్ తోబాటు ప్రమాదాలు కూడా విపరీతంగా జరుగుతున్నాయి.. ప్రధాన రహదారులపైనే కాకుండా.. నగరంలోని గల్లీలలో విస్తరించివున్న అంతర్గత రోడ్లపై కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది..

ఇటీవల వాహనాల పెరుగుదల, రోడ్ల పరిణామం పరిమితం కావడంతో .. ఇలా ఆక్రమణల వల్ల నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తీవ్రంగా నెలకొన్నాయి.. ఫుట్ పాత్ లు కనిపించకుండా పోవడం వలన పాదచారులు రోడ్డుపై నడవాల్సి వస్తోంది. మరో దరిద్రం ఏమిటంటే ఇంకొంత మంది ఫుట్ పాత్‌పై అక్రమంగా వాహనాలను నిలిపేస్తున్నారు.. ప్రభుత్వ చర్యలు అసలు ఉంటున్నాయా..? అన్నది ప్రశ్నార్థకమే.. జీహెచ్ఎంసీ ఫుట్ పాత్ ఆక్రమణ తొలగింపు ఆపరేషన్‌లను ప్రత్యేక డ్రైవ్‌ల ద్వారా నిర్వహిస్తోంది. జేసీబీలు, భారీ పోలీస్ బందోబస్తుతో ఆక్రమణ తొలగింపు చర్యలు తీసుకుంటున్నారు..

'ఆపరేషన్ రోప్' పేరుతో ఫుట్ పాత్ మాఫియా నిర్మూలనకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.. కానీ అవి తాత్కాలికంగానే నిలిచిపోతున్నాయి.. ఇటీవల కాలంలో ఆక్రమణలు విపరీతంగా బయటపడుతున్నాయి.. ఇలాంటి ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామని జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ అధికారులు హెచ్చరిస్తూనే వున్నారు.. కేవలం హెచ్చరికలు మాత్రమే మనకు కనిపిస్తున్నాయి.. చర్యలు కనిపించడం లేదు.. ఎందుకంటే ఫుట్ పాత్ లను ఆక్రమించిన రాజకీయ గూండాలు అధికారులను భయపెట్టడం.. నెల నెలా మామూళ్లు ఇవ్వడం జరుగుతోంది.. ఫుట్ పాత్ అక్రమంగా ఉపయోగిస్తున్న కొందరిపై జరిమానాలు విధిస్తున్నారు.. కొన్ని కూల్చివేతలు కూడా చేస్తున్నారు.. కానీ రాజకీయ వత్తిళ్లతో కొన్ని రోజులకే మళ్ళీ ఆక్రమణలు మొదలవుతున్నాయి..

*** కొన్ని పరిష్కారాలు సూచిస్తున్నారు విశ్లేషకులు :**

ట్రాఫిక్ నిబంధనలను మరింత కఠినంగా అమలు చేయడం.. ఫుట్ పాత్ లను పునరుద్ధరించడం.. అంతేకాకుండా తప్పని సరిగా స్థానిక ప్రజలు, మార్కెట్ సంఘాలు, రాజకీయ నాయకులు సహకరించాలి.. అవసరమైన చిరువ్యాపారులకు ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఉండేలా పరిమిత ప్రాంతాల్లో అనుమతులు ఇవ్వడం చేయాలి.. కొత్తగా ట్రాఫిక్ మార్షల్స్ నియామకం చేపట్టాలి.. అలాగే మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి.. ముఖ్యంగా ఫ్లైఓవర్లు ఉన్న ప్రాంతాల్లో దాని కింద వున్న స్థలంలో వ్యాపారాలకు స్థలం కేటాయించాలి.. నిబంధనలకు అనుగుణంగా కిరాయి వసూలు చెయ్యాలి.. మరి ముఖ్యంగా గూడా గిరి, రాజకీయ నాయకుల ప్రాభవాన్ని తగ్గించాలి.. పోలీస్ వ్యవస్థను పటిష్టం చేయాలి.. వారికి విస్తృత అధికారాలు కల్పించాలి.. రౌడీ మూకలను ఎదుర్కొనే అవకాశాలు కల్పించాలి.. హైదరాబాద్ గడ్డ మీద ఉన్న ఫుట్ పాత్ ల పరిస్థితి సరైన రీతిలో లేదంటే నగర ట్రాఫిక్ సమస్యలకు ఇదే ప్రధాన కారణమవుతోందని చెప్పాలి.. వారు చెబుతున్నారు..

కాగా ఫుట్ పాత్ మాఫియా హైదరాబాద్‌లో ప్రత్యేకంగా వ్యవస్థీకృతంగా కార్యకలాపాలు నిర్వహిస్తుంటుంది. వీరి పని తీరులో ప్రధానంగా అక్రమంగా ఫుట్ పాత్ ఆక్రమించుకొని.. అధికారులకు లంచాలు వెదజల్లి ఆ ఫుట్ పాత్ లను తమ ఆధీనంలోకి తెచ్చుకుని.. యజమానుల్లాగా వ్యవహరిస్తూ.. ఆ స్థలాన్ని చిన్న వ్యాపారస్తులకు అద్దెకు ఇస్తారు.

ఉదాహరణకు, ఫుట్ పాత్ ప్రాంతాన్ని ఆక్రమించిన తరువాత.. ఎవరికైతే చిరు వ్యాపారస్తులకు కేటాయిస్తారో వారిలో ప్రతి ఒక్కరు నెలకు అద్దె చెల్లించాల్సి ఉంటుంది.. ఈ అక్రమ ఆపరేషన్ ను స్థానికంగా "ఆపరేషన్ మాఫియా" అంటారు. ఈ మాఫియాకు మద్దతుగా పోలీసులు, మున్సిపల్ అధికారులు హితోధికంగా సహకరిస్తున్నారు.. నెల నెలా జీతం కంటే ఎక్కువగా అక్రమార్జన చేస్తున్నారు.. ఇక ఈ మాఫియాకు రాజకీయ నాయకుల మద్దతు అధికంగా ఉంటుంది.. ఎందుకంటే ఎప్పుడైనా స్థానిక ఎన్నికలు వచ్చినప్పుడు, స్థానికంగా ఏదైనా అవసరం ఉన్నప్పుడు.. లోకల్ గూండాల అవసరం నాయకులకు ఉంటుంది.. కాబట్టి వారిని పోషిస్తూ వుంటారు.. ఇంకా ఇంకా తయారుచేస్తూ వుంటారు.. అందుకే అంటారు రౌడీ ముదిరితే రాజకీయ నాయకుడు అవుతాడని..

ముఖ్యంగా ఆక్రమణలను అధికంగా ఉండి.. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో, అంటే బస్తీలు, వాణిజ్య కేంద్రాల్లో, బస్సు స్టాపుల దగ్గర ఏర్పాటు చేయవచ్చు.. కానీ అది జరగడం లేదు.. ఆక్రమణలపై చర్యలు తీసుకున్నప్పుడల్లా, మళ్లీ కొన్ని రోజుల్లో తిరిగి అక్కడే వ్యాపార స్థలాలు ఏర్పాటు చేస్తూ ఉండటం సాధారణంగా మారిపోయింది.. ఫుట్ పాత్ మాఫియా ద్వారానే స్థానిక చిన్న వ్యాపారులకు, పేదలకు స్థలం కేటాయించబడుతోంది.. నిజానికి ఈ మాఫియా సమాంతర ప్రభుత్వం నడుపుతోంది అని చెప్పవచ్చు.. పలు చోట్ల ఈ మాఫియా సభ్యులు ఫుట్ పాత్ లను ఆక్రమించి.. ఆ ప్రాంతాలలో చిన్న చిన్న రేకుల షెడ్లు, బండ్లు నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా నెలకొల్పి వాటిని చిరు వ్యాపారులకు, ఇతరులకు కిరాయికి ఇవ్వడం జరుగుతోంది.. వీరి వెనుక రాజకీయ నాయకుల మద్దతు కూడా వుందన్నది నిర్వివాదాంశం..

ఒకవేళ ప్రభుత్వం, అధికారులు కఠిన చర్యలు తీసుకుని ఆక్రమణలు తొలగించాలని చూస్తే.. నిరుపేదలు, వెనుకబడిన వర్గాలు వారిని నాశనం చేస్తున్నారు అంటూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయిస్తుంటారు మాఫియా సభ్యులు.. ఇలాంటి కార్యక్రమాలకు కూడా కొన్ని రాజకీయ పార్టీలు తమ మద్దతును ప్రకటిస్తుంటారు.. ఇదొక పెద్ద సమస్యగా మారుతోంది.. ఫుట్ పాత్‌లు మళ్లీ ఆక్రమణకు గురి కాకుండా అధికారులు సమన్వయంతో తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది.. కొన్నిసార్లు అలాంటి జరుగుతున్నాయి కూడా.. కానీ కుహనా రాజకీయ నేతల మద్దతుతో మళ్ళీ ఆక్రమణలు జరుగుతున్నాయి..

ఇలా ఫుట్ పాత్ మాఫియాకు రాజకీయ, పోలీసు, అధికారుల సహకారం మెండుగా ఉండటంతో అమాయకులైన చిరు వ్యాపారులను ప్రోత్సహించడం జరుగుతోంది.. ఇది ఒక అంతం లేని వ్యవస్థగా మారిపోయింది..

కాగా చిరువ్యాపారస్తులకు 5 నుంచి 10వేల రుపాయలు, విస్తృత ప్రాంతాల్లో అయితే 15 నుంచి 20వేల రూపాయలు కిరాయి వసూలు చేస్తున్నారని తెలుస్తోంది.. ఈ కిరాయి నేరుగా బ్యాంక్ ద్వారా కాకుండా ఇతర మార్గాలలోనే నగదు రూపంలో వసూలు చేయడం జరుగుతుంది.. ఇది ఎవరికీ లెక్క చెప్పాల్సిన అవసరం లేదు.. వ్యాపారస్థలం నెలకు ఫిక్స్ చేసిన అద్దెను వారం, పదిరోజులకు ఒకసారి విరాళంగా వసూలు చేస్తారు. ఈ వ్యవహారం లక్షల్లో జరుగుతోంది.. ఫుట్ పాత్‌ల వద్ద వ్యాపారం ప్రారంభించాలంటే మాఫియా వర్గాలతో ముందుగా మాట్లాడి, నిబంధనలు అంగీకరించాల్సి ఉంటుంది. కొన్ని చోట్ల ఈ మాఫియాకు యూనియన్లు కూడా ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.. అధికారుల తనిఖీలు, తొలగింపు డ్రైవ్‌లు జరిగిన తరువాత.. మళ్ళీ అదే స్థలంలో వ్యాపారాలు ప్రారంభించాలంటే అధికంగా చెల్లించాల్సిందే.. లేకపోతే దౌర్జన్యాలు జరుగుతాయి.. అమాయకులను భయభ్రాంతులకు గురిచేస్తుంటారు.. దాడులు కూడా చేసిన సంఘటనలు అనేకానేకం.. హైదరాబాద్‌లో ముఖ్యంగా సికింద్రాబాద్ జనరల్ బజార్, మోండా మార్కెట్, మహంకాళి స్ట్రీట్, టోబాకో బజార్, సామ్ముల బజార్, రాణిగంజ్, పాత బస్తీ, చార్మినార్, ఉస్మాన్ గంజ్, కోటి, అబిడ్స్ వంటి ప్రదేశాల్లో ఈ మాఫియా తనదైన శైలిలో దూసుకుపోతోంది..

ఇక వ్యాపారస్థలాలు, సరుకులను రోడ్డుమీద పెట్టాలన్నా, అలాగే పార్కింగ్ వసతి ఇవ్వాలన్నా ఈ మాఫియా కనుసన్నలలోనే జరగాల్సి ఉంటుంది.. ఫుట్ పాత్ మాఫియా వారి కదలికలు.. కార్యక్రమాలు.. రవాణా వ్యవస్థ.. నగదు తీసుకోవడం.. ఇలాంటివన్నీ ఒక వ్యవస్థ రూపంలో నడుస్తోందని తెలుస్తోంది.. ఒకవేళ ఎవరైనా చిరు వ్యాపారస్తుడు కిరాయి చెల్లించలేదంటే వారికి ప్రమాదాలు కల్పించడం.. వారి వ్యాపారాన్ని ఆటంకాలు కల్పించడం లాంటి దుర్మార్గపు కార్యక్రమాలు తరచుగా జరుగుతున్నాయి..

ఇలాంటి భయంకరమైన ఫుట్ పాత్ మాఫియాను సమూలంగా నిర్మూలించేందుకు ఒక కార్యాచరణ రూపొందిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " ఈ కార్యక్రమంలో నిజాయితీ పరులైన జీ.హెచ్.ఎం.సి. అధికారులను, పోలీసు అధికారులను, స్వచ్ఛంద సంస్థలను, న్యాయవాదులను కూడా భాగస్వామ్యం చేస్తోంది..







## రాక్ టౌన్ కాలనీలో ఆర్ఎస్ఎస్వి విజయదశమి ఉత్సవం

ఎల్బీనగర్, సెప్టెంబర్ 28 (భారత శక్తి): దిల్ సుఖ్ నగర్ బాగ్ (జిల్లా ) చంద్రపురి కాలనీ రాక్ టౌన్ బస్తీలో ఆర్ఎస్ఎస్ విజయదశమి శత జయంతి ఉత్సవం ఘనంగా అధిక సంఖ్యలో స్వయసేవకులు పాలుగొనడం జరిగింది.వర్షాల కారణంగా రాక్ హిల్స్ లోని ఎస్వీఎల్ ఎరినా ఫంక్షన్ హాల్ లో ఫంక్షన్ హాల్ వారి సహకారంతో స్వయం సేవకులు ఘోష్ వాదనతో ఘనంగా నిర్వహించారు. ఇందులో చంద్రపురి నగర సంఘ చాలక్ మాననీయ మన్నవ మారుతీ శర్మ ముఖ్యఅతిథిగా కే మధుసూదన్ రెడ్డి (యోగ గురు) ముఖ్య వక్త విభాగ కుటుంబ ప్రభోధ ప్రముఖ్ చవ్వ మహేష్ ఉన్నారు.






## రాచకొండ మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన సిపి సుధీర్ బాబు

- **రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు**
- **పాల్గొన్న మహిళా పోలీస్ సిబ్బంది**

ఎల్బీనగర్, సెప్టెంబర్ 28 (భారత శక్తి): రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు హస్తినాపురం పరిధిలోని జి.ఎస్.ఆర్ కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ సంబరాల సందర్భంగా పోలీసు మహిళా సిబ్బంది అందరూ కలిసిమెలిసి ఆడుతూ బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, క్రైమ్ డిసిపి అరవింద్ బాబు, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఎస్ఓటి. డిసిపి రమణారెడ్డి, అడ్మిన్ డిసిపి ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, డీసీపీలు ట్రాఫిక్ మనోహర్, శ్రీనివాసులు, హెడ్ క్వార్టర్ డీసీపీ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.